# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం
6 ఆగస్టు 2026


# దేశంలో దొంగల రాజ్యం సాగుతోంది

**బద్లావ్ జరూరీ హై మార్పు కావాలి... కేంద్రంలోని బిజేపి ప్రజావ్యతిరేక విధానాలు తిప్పి కొడదాం: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**



**కొత్తగూడెం, ఆగష్టు06 (నినాదం):** బిజేపి రూపాన దేశంలో దొంగల రాజ్యం సాగుతోందని, ఆ దొంగల నుండి దేశాన్ని కాపాడుకుని, ప్రజాస్వామాన్ని పరిరక్షించుకునేందుకు బద్లావ్ జారూరి హై మార్పు కావాలని, మార్పు అనివార్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కేంద్రంలో నానాటికీ పెరిగిపోతున్న బీజేపీ ప్రజావ్యతిరేక పాలనను నిరశిస్తూదేశవ్యాప్త పిలుపులో భాగంగా ప్రజాచైతన్య యాత్ర గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ పరిధిలోని ఏడూళ్లబయ్యారం గ్రామంలో కూనంనేని సిపిఐ జెండాను ఊపి ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆ గ్రామంలోని ఏఐటియూసి కార్యాలయంలో ఏఐటియూసి జెండాను, బయ్యారం క్రాస్ రోడ్లోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ పతాకాన్ని ఆయన ఎగురవేశారు. తొలిరోజు బయ్యారం క్రాస్రోడ్ మీదుగా రామానుజవరం, మణుగూరు, అశ్వాపురం, మొండికుంట వరకు ప్రజాచైతన్య యాత్ర సాగింది. యాత్రకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మ రథం పట్టారు. డప్పు వాయిధ్యాలు నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ, మోడి అనుకూల కార్పోరేట్ శక్తుల రూపంలో దేశంలో దొంగల రాజ్యం సాగుతోందన్నారు. దేశ ప్రజల సంపదను కారుచౌకుగా దోచుకుంటున్నారని మండిపడ్డారు. నీట్ పేపర్ లీకేజీ దొంగలు, ప్రజాధనాన్ని కారుచౌకుగా దోచుకునే బడా చోరీలు, పరిశ్రమల్లో కార్పోరేట్ ఆస్పత్రుల్లో సిఎంఆర్ఎఫ్ నిధుల మాయలో, విద్య వైద్యం ప్రైవేటు వంటి దొంగల రాజ్యం దేశంలో నిసిగ్గుగా సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దొంగలందరినీ పెంచి పోషిస్తున్న మోడి భరతం త్వరలోనే పడతామని చెప్పారు. నిత్యవసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా వాటిని అదుపు చేయలేకపోతున్నారని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన బిజేపి నిరుద్యోగ భారతాన్ని తయారు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో దేశ యువత క్రీయాశీలక పాత్ర పోషిస్తూ చేసిన పోరాటం దేశం చరిత్రలోనే చిరస్మరణీయమని, ఆ పోరాటానికి కేంద్రం దిగిరాక తప్పలేదని, యువత దెబ్బకు విద్యాశాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందన్నారు. యువతరం తలుచుకుంటే ఏదైనా సాధ్యమే అని దేశతలరాతని మార్చే సత్తా యువతకే ఉందన్నారు.ఇప్పటికైనా మోడి ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు యువత, మేధావులు, ఉద్యోగులు, సబ్బండ వర్గాలు నడుంబిగించి బిజేపిని గద్దె దించాలని చెప్పారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను ఇప్పటికైనా నిలుపుకోవాలన్నారు. హైదరాబాద్ కేంద్రంగా ఫ్యూచర్ సిటీ నిర్మించడం సరేనని, కానీ రాష్ట్రంలో పేదల ఇళ్ల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. కమ్యూనిస్టులను తక్కువ చేసి చూస్తే కాంగ్రెస్కు కూడా బిఆర్ఎస్కు పట్టిన గతే పడుతుందని చెప్పారు. తమ సంఖ్య మీకు తక్కువే కనబడవచ్చు గానీ రాష్ట్రంలో అధికారం నుంచి దించేది, అధికార పీఠం ఎక్కించేది కమ్యూనిస్టులే అని చెప్పారు. ఇప్పటికైనా పొత్తు ధర్మాన్ని పాటించాలని హితవు పలికారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఎప్పటికీ ఎప్పటికీ పోరాటాలు సాగిస్తుందని, కమ్యూనిస్టుల పనైపోయిందని పేలేవారికి తమ పోరాటాలు వాటి విజయాలే సరైన సమాధానాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వర్లు, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డిపుల్లారెడ్డి, నరాటి ప్రసాద్, మున్నా లక్ష్మీ కుమారి, ఎస్ డి సలీం, కే సారయ్య, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, కమటం వెంకటేశ్వరరావు, మువ్వా వెంకటేశ్వరరావు రేసు ఎల్లయ్య దేవరకొండ శంకర్ యు రాహుల్ ఎస్కే ఫహీమ్, మహిళా సమాఖ్య, విద్యార్థి యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల దాన స్థలాన్ని కాపాడాలి

**కొత్త రాజోలిలోనే ఎమ్మార్వో కార్యాలయం నిర్మించాలి**

**గద్వాల ప్రతినిధి ఆగస్టు 6 (నినాదం)** రైతుల అవసరాల కోసం దాదాపు 50 సంవత్సరాల క్రితం దానం చేసిన స్థలంలో ఎమ్మార్వో కార్యాలయ భవనం నిర్మించాలనే ప్రతిపాదనను విరమించాలని, వరద ముంపు లేని కొత్త రాజోలిలోనే కార్యాలయాన్ని నిర్మించాలని రైతులు, అఖిలపక్ష కమిటీ సభ్యులు కోరారు.వారి వివరాల ప్రకారం, సర్వే నంబర్ 452/బిలోని భూమిని గతంలో రైతులు పంట గోదాం నిర్మించుకోవడానికి, ధాన్యం కొనుగోలు, నిల్వ అవసరాల కోసం దాత మఠాధిపతి శివమ్మ భర్త చిన్న మల్లయ్య దానం చేశారు. ప్రస్తుతం అదే స్థలంలో ఎమ్మార్వో భవనం నిర్మించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, 2009 వరదల సమయంలో ఈ ప్రాంతం పూర్తిగా ముంపునకు గురైందని, సమీపంలోని జడ్పీ హైస్కూల్ రికార్డులు కూడా దెబ్బతిన్నాయని గుర్తు చేశారు. అలాంటి ముంపు ప్రాంతంలో కోట్ల రూపాయలతో ప్రభుత్వ కార్యాలయం నిర్మించడం వల్ల భవిష్యత్తులో ప్రజా రికార్డులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. దీనికి బదులుగా కొత్త రాజోలిలో వరద ముంపు లేని ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, అక్కడ ఎమ్మార్వో కార్యాలయం నిర్మిస్తే ప్రభుత్వ రికార్డులు భద్రంగా ఉండటంతో పాటు ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కొత్త రాజోలి రైతులు, అఖిలపక్ష కమిటీ సభ్యులు రాజోలి మండల ఎమ్మార్వో రామ్మోహన్కు సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించి, రైతుల దాన స్థలాన్ని యథాతథంగా కొనసాగించాలని, కొత్త రాజోలిలోనే ఎమ్మార్వో కార్యాలయ భవనాన్ని నిర్మించాలని కోరారు.





## పట్టుబడిన గంజాయిని దగ్ధం చేసిన ఎక్సైజ్ పోలీసులు

**తల్లాడ, ఆగస్టు 6(నినాదం )** తల్లాడ మండలం గోపాలపేట గ్రామ సమీపంలో ఉన్న ఏ డబ్ల్యూ ఏం కన్సల్టింగ్ కేంద్రం లో గురువారం ఎక్సైజ్ పోలీసులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పలు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 32 కేసుల్లో పట్టుకున్న 696 కేజీల పట్టుబడ్డ గంజాయిని ఎక్సైజ్ పోలీసులు దహనం చేశారు.సుమారుగా దీని విలువ 1 కోటి 40 లక్షల విలువ చేస్తుంది అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో డి పి ఈ వో శ్రీనివాస రెడ్డి, సి ఐ ప్రసాద్, సి ఐ రాజు, సీతారామ రాజు ఎస్ ఐ, జయ శ్రీ సి ఐ, భద్రాద్రి కొత్తగూడెం అధికారులు పలువురు పాల్గొన్నారు

## మాజీ కౌన్సిలర్ కొల్లూరు భరత్ ఆధ్వర్యంలో తెల్లాపూర్‌లో ఘనంగా గద్దర్ వర్ధంతి వేడుకలు!





**రామచంద్రపురం, ఆగస్టు 06 (నినాదం) :** సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం పరిధిలోని తెల్లాపూర్‌లో ప్రజా యుద్ధనాయకుడు గద్దర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు స్థానిక ముఖ్య నాయకులతో కలిసి కొల్లూరి భరత్ గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొల్లూరు భరత్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ గళం కీలకపాత్ర పోషించిందని, ఆయన అడుగుజాడల్లో యువత నడవాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమం, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం గద్దర్ తన జీవితాంతం పాటల రూపంలో చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.



## వ్యవసాయ క్షేత్రంలో అడుగుపెట్టిన విద్యార్థులు

**నాగారంలో వరి నాట్ల ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించిన కేరళ ఉన్నత పాఠశాల విద్యార్థులు.. రైతు కష్టాన్ని తెలుసుకోవడం కూడా విద్యలో భాగమే: చైర్మన్, ప్రధానోపాధ్యాయులు బి. రాజేందర్**



**హుస్నాబాద్, ఆగస్టు 6 (నినాదం):** స్థానిక కేరళ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడో, ఎనిమిదో, తొమ్మిదో, పదో తరగతి విద్యార్థులు గురువారం నాగారం గ్రామంలోని రైతు ఎర్రబెల్లి వెంకటేశం వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి వరి సాగు, నారు పెంపకం, నాట్లు వేసే విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతును వ్యవసాయానికి సంబంధించిన పలు అంశాలపై ప్రశ్నించి వివరాలు తెలుసుకోవడంతో పాటు పొలంలోకి దిగి నారు పంచి నాట్లు వేయడంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పాఠశాల చైర్మన్, ప్రధానోపాధ్యాయులు బి. రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాలుగు గోడల మధ్య పాఠాలు బోధించడం మాత్రమే కాకుండా, బయటి ప్రపంచంపై అవగాహన కల్పించడం కూడా విద్యలో భాగమేనని అన్నారు. మనం నిత్యం ఆహారంగా తీసుకునే బియ్యం ఎంత శ్రమతో పండుతుందో, రైతు ఎలాంటి కష్టనష్టాలను ఎదుర్కొంటూ పంటను సాగు చేస్తాడో ప్రత్యక్షంగా చూపించేందుకు ఈ వ్యవసాయ క్షేత్ర పర్యటనను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతే దేశానికి వెన్నెముక అనే విషయాన్ని విద్యార్థులు స్వయంగా క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి, కరస్పాండెంట్ అల్లే శైలేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## తాడ్వాయిలో కల్తీ కల్లు విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

**ఆల్ప్రాజోలామ్ మత్తు పదార్థంతో కల్తీ చేసిన 60 కల్లు సీసాలు స్వాధీనం.**

**వివరాలు వెల్లడించిన సదాశివనగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్.**

కామారెడ్డి రూరల్,ఆగస్టు 06 ( నినాదం ) : విశ్వసనీయ సమాచారం మేరకు 05-08-2026న తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని కరడ్‌పల్లి గ్రామంలో ఉన్న ఓ కల్లు దుకాణంపై తాడ్వాయి ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో కల్లు విక్రేత సీతూరి అలియాస్ గౌండ్ల పోచగౌడ్ (50)ను అదుపులోకి తీసుకుని దుకాణాన్ని పరిశీలించగా,వినియోగదారులకు విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన 60 కల్లు సీసాలను స్వాధీనం చేసుకున్నారు.ప్రాథమిక విచారణలో కల్లులో ఆల్ప్రాజోలామ్ అనే సైకోట్రోపిక్ మత్తు పదార్థాన్ని కలిపి విక్రయిస్తున్నట్లు వెల్లడైంది.అదే సమయంలో దుకాణంలో కల్లు సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులకు నిర్వహించిన ప్రాథమిక డ్రగ్ టెస్టులో బెంజోడయాజెపైన్,పాజిటివ్‌గా తేలింది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన వైద్య పరీక్షల్లో కూడా వారికి బి.జెడ్.ఓ( బెంజోడయాజెపైన్) పాజిటివ్‌గా నిర్ధారణ అయింది.దర్యాప్తును మరింత విస్తరించిన పోలీసులు,కల్లు దుకాణం లైసెన్స్ హోల్డర్ కొండాపురం స్వామిగౌడ్ (36)ను 06-08-2026న అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో అక్రమ లాభాల కోసం కల్లులో ఆల్ప్రాజోలామ్ కలిపి విక్రయించినట్లు నిర్ధారణ అయింది.ఈ కేసులో 60 కల్లు సీసాలు,రెండు మొబైల్ ఫోన్లుతో పాటు ఇతర సంబంధిత ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరుస్తున్నారు.

**ప్రజలకు విజ్ఞప్తి.**

మత్తు పదార్థాలు కలిపిన ఆహార పదార్థాలు లేదా పానీయాల విక్రయం జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీసులకు తెలియజేయాలని కామారెడ్డి జిల్లా పోలీసులు ప్రజలను కోరారు.ప్రజల సహకారంతో ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై మరింత కఠిన చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.

## గోపాలపురం పాఠశాలకు ముఖ్యమంత్రి రూ.30 లక్షలు మంజూరు

**సొంత నిధులతో షెడ్ నిర్మించిన ప్రధానోపాధ్యాయురాలు**

**నిమ్మతోట ఇందిరాను అభినందించిన ముఖ్యమంత్రి.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించిన**

**పాఠశాల పునరుద్ధరణ పనులకు అధికారులకు ఆదేశం.. జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**




**తిరుమలాయపాలెం( నినాదం ఆగస్టు 6)** మండలంలోని గోపాల పురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిస్థితిపై వచ్చిన వార్తకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించాలని ఆదేశించారని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.గురువారం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గోపాలపురం ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాఠశాల భవనం, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గోపాలపురం ప్రాథమిక పాఠశాల భవనం కూలిపోయే పరిస్థితిలో ఉండటంతో గతంలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద ఎంపిక చేసి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టలేదని తెలిపారు.ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల చదువుకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరా తన సొంత నిధులు రూ.40 వేల వ్యయంతో తాత్కాలిక షెడ్ నిర్మించి తరగతులు నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. విద్యార్థుల పట్ల ఆమె చూపిన బాధ్యత, అంకితభావాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించిన సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరాను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయుల సేవా దృక్పథం ఆదర్శప్రాయమని ప్రశంసించారు.గోపాలపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రూ.30 లక్షలు మంజూరు చేశారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు అవసరమైన అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు.పాఠశాల పునరుద్ధరణ, అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి స్వయంగా ఈ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నందున నాణ్యతతో, వేగవంతంగా పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ విల్సన్ ఎంపీడీఓ సిలార్ సాహెబ్, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, ఏఎంఓ., ఎంఈఓ., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అడవి పంది దాడి బాధిత కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు

**మొత్తం రూ.10 లక్షల పరిహారం మంజూరు – తొలి విడత అందజేత**




**చింతలమానేపల్లి, ఆగస్టు 6 (నినాదం)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం బాలాజీ అనుకోడ గ్రామానికి చెందిన డుబ్బుల లక్ష్మి గతంలో రవీంద్రనగర్ ప్రాంతంలో అడవి పంది దాడిలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన నేపథ్యంలో ప్రభుత్వం వారి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసింది. ఇందులో భాగంగా తొలి విడతగా రూ.5 లక్షల విలువైన చెక్కును కాగజ్‌నగర్ ఫారెస్ట్ డివిజనల్ కార్యాలయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, ఫారెస్ట్ డివిజనల్ అధికారి అప్పయ్య సంయుక్తంగా మృతురాలి కుమారుడు డుబ్బుల నారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతలమానేపల్లి ఫారెస్ట్ రేంజ్ అధికారి సుభాష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డుబ్బుల నానయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు డుబ్బుల వెంకన్న, కార్జెల్లి సర్పంచ్ చౌదరి నారాయణ, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## లయన్ జి. చెన్న కిషన్ రెడ్డికి జీవన సాఫల్య పురస్కారం ప్రదానం

**ఆమనగల్లు, ఆగస్టు 06(నినాదం):**



లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320 ఏ మాజీ గవర్నర్ లయన్ గంగాపురం చెన్న కిషన్ రెడ్డికి ఘనంగా లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును ప్రదానం చేశారు. 2007-2008 కాలంలో జిల్లా గవర్నర్‌గా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, కడ్తాల్‌లో ఎకరా భూమి విరాళంగా ఇచ్చి కంటి ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేశారని జిల్లా గవర్నర్ డాక్టర్ జి. మహేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. పేదల కోసం అన్నదానం, వేసవిలో రాగి జావ పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆయనకు ఈ పురస్కారం అందజేయడం సముచితమని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ సెక్రటరీ తాళ్ళ అంజయ్య, ట్రెజరర్ బి ఆర్ రామ్ రెడ్డి , ప్రోగ్రాం చైర్మన్ హకీమ్ విశ్వప్రసాద్ , వైస్ చైర్మన్ యాదయ్య గౌడ్, పి ఆర్ ఓ ఎం ఎ పాషా, ఆమనగల్లు క్లబ్ సభ్యులు అశేషంగా పాల్గొన్నారు

## మోహన్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు: ఆచారి



**ఆమనగల్లు, ఆగస్టు 06(నినాదం):** కడ్తాల్ మండల భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షుడు బాచిరెడ్డి మోహన్ రెడ్డి ఆకస్మిక మరణం పార్టీ శ్రేణులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. గత 35 సంవత్సరాలుగా పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని బీజేపీ నేతలు పేర్కొన్నారు. బుధవారం నిర్వహించిన అంతిమ యాత్రలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, మాజీ జడ్పీటీసి కండె హరిప్రసాద్ తదితరులు పాల్గొని ఆయన భౌతిక కాయంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. మోహన్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని నాయకులు సంతాపం తెలిపారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం
7 ఆగస్టు
2026



# అమనగల్లు లయన్స్ క్లబ్ కు అవార్డుల పంట

యశోత్సవ్ అవార్డుల వేడుకలో సేవ
కార్యక్రమాలకు ఘన గుర్తింపు
అత్యుత్తమ క్లబ్ గా లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్
అత్యుత్తమ అధ్యక్షులుగా
లయన్ కె. గోవర్ధన్ రెడ్డి
అత్యుత్తమ కార్యదర్శిగా లయన్ గంప శ్రీను
అత్యుత్తమ కోశాధికారిగా
లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి
అత్యుత్తమ పిఆర్ఓగా లయన్ పాషా




**ఆమనగల్లు, ఆగస్టు 06(నినాదం):** యశోత్సవ్ అవార్డుల వేడుకలో లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్లు విశేష ప్రతిభ కనబరిచి 15 ప్రతిష్ఠాత్మక అవార్డులు మరియు 3 ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అవార్డులను సొంతం చేసుకుంది. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఏ, డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా. మహేంద్రకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లయన్స్ భవన్ లో నిర్వహించిన "యశోత్సవ్" జిల్లా అవార్డుల వేడుకలో అవార్డులను, అలాగే పీడీజీ లయన్ జి. చెన్నకిషన్ రెడ్డికి లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డుల పంట పండిందని పి ఆర్ ఓ పాషా తెలిపారు. లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు – పీడీజీ లయన్ చెన్నకిషన్ రెడ్డి, అచీవ్మెంట్ అవార్డు లయన్ సందడి నరేందర్ రెడ్డి, లయన్ డా. దామోదర్ రెడ్డి, 3 ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అవార్డులు లయన్ వీరబొమ్మ భిక్షపతి, లయన్ జూలూరి రమేష్, లయన్ పి. అంజిరెడ్డి, ఉత్తమ రీజియన్ చైర్మన్ – లయన్ ఎస్. జనార్ధన్ రెడ్డి, ఉత్తమ జోన్ చైర్మన్ – లయన్ జూలూరి లింగయ్య, బెస్ట్ మీల్స్ ఆన్ వీల్స్ ఉత్తమ పర్మనెంట్ ప్రాజెక్ట్-- స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఉత్త మ సైన్స్ ఎగ్జిబిషన్, ఉత్తమ హెల్త్ క్యాంప్స్, ?ఉత్తమ డయాబెటిక్ గుర్తింపు అవార్డు, ?ఉత్తమ కంటి పరీక్ష నిర్వహణ, ఉత్తమ డయా లసిస్ సపోర్టు ప్రోగ్రాం అవార్డు, ఉత్తమ రక్త దాన శిబిరం నిర్వహణ అంతే కాకుండా దశాబ్దాలుగా విశిష్ట సేవలు అందించిన పీడీజీ లయన్ జి. చెన్నకిషన్ రెడ్డి కి లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డ్ ప్రదానం చేయడం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్లు 2025-26 సంవత్సరానికి చేసిన సేవ కార్యక్రమాలను ప్రశంసిస్తూ అవార్డులు ప్రదానం చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్లు ఆధ్వర్యంలో చేసిన సేవా కార్యక్రమాలు మొత్తం 474 కార్యక్రమాలు నిర్వహించినట్లు అధ్యక్షులు లయన్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ అవార్డులు ప్రతి లయన్ సభ్యుడు, లియో, వాలంటీర్, దాత, రక్తదాత మరియు సేవా కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ దక్కిన గౌరవమని లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విజయంతో లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్లు మరింత సేవా స్ఫూర్తితో సమాజ అభ్యున్నతికి కృషి చేస్తుందని పాస్ట్ మల్టీపుల్ చైర్మన్ లయన్ ఎస్. నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఆర్ సునీల్ కుమార్, 320ఎ గవర్నర్ లయన్ సురేష్ జగ్నాని, పాస్ట్ మల్టీపుల్ చైర్మన్ లయన్ సందడి నరేందర్ రెడ్డి, పీడీజీ లయన్ చెన్నకిషన్ రెడ్డి, క్లబ్ అధ్యక్షులు లయన్ గోవర్ధన్ రెడ్డి, సెక్రటరీ లయన్ గంప శ్రీను, జిల్లా క్యాబినెట్, లయన్ జనార్ధన్ రెడ్డి, జూలూరి లింగయ్య, లయన్ జూలూరి రమేష్, లయన్ వీరబొమ్మ భిక్షపతి, లయన్ ఓంకారం, లయన్ బండెల రామచంద్ర రెడ్డి, లయన్ కె. రాంరెడ్డి, లయన్ విష్ణువాస్ రెడ్డి, లయన్ చంద్రశేఖర్, లయన్ చెగురి వెంకటేష్, లయన్ గంప వెంకటేష్, లయన్ సంపత్ కుమార్, లయన్ బిచ్య నాయక్, కోశాధికారి లయన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారని పి ఆర్ ఓ పాషా తెలిపారు..

# పెట్టుబడుల పేరుతో రూ.కోట్లలో
# బురిడీ మహిళ రూప రెడ్డి అరెస్ట్



**రాజేంద్రనగర్ ఆగస్టు 6(నినాదం):** పెట్టుబడుల పేరుతో అధిక లాభాలు ఇప్పిస్తామని నమ్మించి ప్రజల నుంచి భారీ మొత్తంలో డబ్బులు సేకరించి మోసానికి పాల్పడిన మహిళ పట్లోళ్ల రూపా రెడ్డిని నార్సింగి పోలీసులు అరెస్ట్ చేశారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నార్సింగి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక మోసం కేసు ఆధారంగా సమగ్ర విచారణ చేపట్టిన పోలీసులు నిందితురాలిని గురువారం అదుపులోకి తీసుకున్నారు. అమాయక ప్రజలకు ఆకర్షణీయ మైన పెట్టుబడి పథకాలు పేరుతో అధిక రాబడులు వస్తాయని నమ్మబలికి ఆమె లక్షలాది రూపాయలు సేకరించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

**విచారణలో వెలుగులోకి పలువురి మోసాలు**

ప్రాథమిక దర్యాప్తులో నిందితురాలు పట్లోళ్ల రూపా రెడ్డి ఇదే తరహాలో మరికొంత మంది వ్యక్తుల నుంచి కూడా భారీ మొత్తంలో సొమ్ము సేకరించి మోసాలకు పాల్పడినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో ఇంకా అనేక మంది బాధితులు ఉన్నట్లు పోలీసుల పరిశీలనలో తేలింది. కేసుతో సంబంధమున్న మిగతా బాధితుల వివరాలను సేకరించడం. నిందితురాలు ఎంత మొత్తం మోసం చేసిందో కచ్చితంగా అంచనా వేయడం. నిందితురాలి బ్యాంకు ఖాతాలు, డిజిటల్ లావాదేవీలను నిశితంగా పరిశీలించడం. ప్రజల నుంచి పొందిన సొమ్ము ఎక్కడెక్కడ మళ్లించారో గుర్తించడం. కేసు రికార్డుకి అవసరమైన డాక్యుమెంటరీ డిజిటల్ సాక్ష్యాలను సేకరించడం. అరెస్ట్ అనంతరం నిందితురాలు పట్లోళ్ల రూపా రెడ్డిని పోలీసులు తమ కస్టడీలోకి తీసుకుని సమగ్రంగా విచారించారు. విచారణ పూర్తయిన తర్వాత సేకరించిన ప్రాథమిక ఆధారాలతో ఆమెను న్యాయస్థానం ముందు హాజరుపరచడం జరిగింది. "గుర్తింపు లేని సంస్థలు, వ్యక్తులు చెప్పే అధిక లాభాల ఆశచూపే పెట్టుబడి పథకాలను నమ్మి నగదు చెల్లించవద్దు. ఎలాంటి అనుమానాస్పద లావాదేవీలు ఉన్నా వెంటనే పోలీసులను, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలి" అని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జాతీయస్థాయి డెఫ్ బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా చాటిన బూర్చు గోపి




**ఎల్బీ నగర్, ఆగస్ట్ 6,(నినాదం):** జాతీయస్థాయి డెఫ్ సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో కొత్తపేటకు చెందిన బూర్చు సురేశ్, అనూష దంపతుల కుమారుడు మాస్టర్ బూర్చు గోపి బ్యాడ్మింటన్లో జూనియర్ బాయ్స్ సింగిల్స్, డబుల్స్ అండర్–19లో బ్రౌంజ్ మెడల్స్ సాధించి సత్తాచాటాడు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ.. తెలంగాణలోని మొయినాబాద్ లో డెఫ్ ఎనేబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8 రాష్ట్రాలకు జరిగిన 2026 సంవత్సర జాతీయ డెఫ్ సీనియర్, జూనియర్, సబ్–జూనియర్ స్పోర్ట్ ఛాంపియన్షిప్లో తాను మెడల్స్ సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్య త్తులో దేశానికి ప్రాతినిధ్యం వహిస్తానని, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకువస్తానని తెలిపారు. నా విజయంలో కీలక పాత్ర పోషించిన నాగోల్ కు చెందిన బీబీబీఏ ఆర్ త్రి బ్యాడ్మింటన్ కోచ్లకు, కుటుంబసభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు




**అల్వాల్, ఆగస్టు 6 (నినాదం):** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని ప్రతి సంవత్సరం ఆగస్టు 6న ఘనంగా నిర్వహించుకుంటారు. ఆయన తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్తగా ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమకారులుగా తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచారు అల్వాల్లో జేఏసీ ఉద్యమకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలలో బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు మాణిక్య రెడ్డి, శ్రీనివాస్ వర్మపాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో సూర్య,పాల్గొన్నారు

### సర్ ప్రక్రియను పరిశీలించిన బ్రాహ్మణ సంక్షేమ
# పరిషత్ వైస్ చైర్మన్ పొన్నాడ సుబ్రహ్మణ్యం





**ఎల్బీ నగర్, ఆగస్ట్ 6(నినాదం):**
సరూర్ నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీ సీనియర్ సిటిజెన్ భవనంలో జయ శంకర్ సర్ జయంతి సందర్భంగా ఆయనకు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషథ్ వైస్ చైర్మన్ పొన్నాడ సుబ్రహ్మణ్యం, సీనియర్ సిటిజెన్ సలహాదారులు విఎస్ఎన్ శ్రీనివాస్ రావు జయ శంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పొన్నాడ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, తెలంగాణ గురించి ఆయన చేసిన సేవలు కొనియాడారు. విఎస్ఎన్ మాట్లాడుతూ తెలంగాణ అంటే జయ శంకర్ సర్, ఆయన చేసిన ఉద్యమాలు మనందరికీ స్ఫూర్తి అని, ఆయనతో పాటు ఎంతో మంది ఉద్యమకారులు ఉన్నారని అన్నారు. డాక్టర్స్ కాలనీ సీనియర్ సిటిజెన్ బిల్డింగ్ లో నిర్వహిస్తున్న సర్ కార్యక్రమ పర్యవేక్షణలో భాగముగా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ వైస్ చైర్మన్ పొన్నాడ సుబ్రహ్మణ్యం 120,121,122,123,124, బీఎల్ఓ లతో మాట్లాడుతూ, పోలింగ్ బూత్ ఏజెంట్లు అయిన బీఎల్ఏలు పార్టీ తరుపున అవేరేజ్ గా అన్ని బూతులు కలిపి 70% సుమారుగా ఉంది. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ మాట్లాడుతూ, బీఎల్ఓలతో పాటు మునిసిపల్ బిల్ కలెక్టర్స్ ఉంటే 100% అవుతుంది అని అన్నారు. ఎందుకంటె హౌస్ నంబర్స్ వారికి తెల్సు హౌస్ టాక్స్ వారికీ కడతారు కాబట్టి యిల్లు ఎక్కడ ఉంటుందో అందులో ఓనర్ సెల్ నెంబర్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్ కోశాధికారి వుటుకురీ దయాకర్, నరేష్, శ్రీనివాస్, ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ స్పోక్స్ పర్సన్ మహమ్మద్ ఇస్తియాక్ గులషన్, బడంగ్పేట్ అబ్జర్వర్ సురేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు స్వరూప్ రాజ్, అప్పారావు, సత్యం సీనియర్ సిటిజెన్ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి

**టిడిపి రాష్ట్ర నాయకుడు అండేకార్ యాదిలాల్ డిమాండ్**



**ఆమనగల్లు, ఆగస్టు 6(నినాదం):** దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్)కు దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న'ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని టిడిపి రాష్ట్ర నాయకుడు, ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్ డిమాండ్ చేశారు. ఆమనగల్లు పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని జాతీయ స్థాయిలో నిలబెట్టిన మహానేత ఎన్టీఆర్ అని యాదిలాల్ కొనియాడారు. రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా పేదల సంక్షేమానికి అనేక వినూత్న పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించి సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేశారని అన్నారు. సినీ రంగంలో తన అసాధారణ నటనతో కోట్లాది మంది అభిమానాన్ని సంపాదించుకున్న ఎన్టీఆర్, రాజకీయాల్లోనూ ప్రజానాయకుడిగా విశిష్ట ముద్ర వేశారని యాదిలాల్ పేర్కొన్నారు. తెలుగు జాతికి ఆయన చేసిన విశేష సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో గౌరవించాలని కోరారు. రానున్న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించడం ద్వారా ఆయన సేవలకు సముచిత గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని యాదిలాల్ విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో టిడిపి జిల్లా నాయకులు అర్ధం నరసింహ, కంటే సత్యనారాయణ, గాజుల పద్మనాభం, శీలం వెంకటయ్య, పాల్గొన్నారు.

# బీసీ సాధికారికత.. సామాజిక న్యాయమే లక్ష్యం

**సరూర్ నగర్ సభలో కవిత పిలుపు**



**జవహర్ నగర్, ఆగస్టు 6 ( నినాదం):** బీసీ సాధికారికత సామా జిక న్యాయమే లక్ష్యమని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. హైదరాబాద్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన "సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ" కు మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ ప్రాంతం నుండి టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) శ్రేణులు, నాయకులు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. తెలంగాణ రక్షణ సేన బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరిగే నర్సింహా కురుమ సారథ్యంలో, జంగలి శ్రీనివాస్ కురుమ, మంగళంపల్లి తిరుపతిల నాయకత్వంలో కార్యకర్తలు తరలివచ్చి సభను విజయవంతం చేశారు. సభలో టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ... సామాజిక న్యాయం, బీసీల అభ్యున్నతి, హక్కుల సాధనే లక్ష్యంగా నూతన రాజకీయ అజెండాను ప్రకటించి, ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ప్రజాసమస్యలపై పోరాటాలు చేస్తామని నాయకులు ప్రకటించారు. ఈ సభకు భారీగా తరలివచ్చిన కార్యకర్తలకు జంగలి శ్రీనివాస్, మంగళంపల్లి తిరుపతి అభినందనలు తెలిపారు. ఈ సభా కార్య క్రమంలో పాల్గొన్న నాయకులు కోడూరి శ్రావణ్, ఆకవరం బాలు, రుద్రవెల్లి బబ్లు చారి, మంగళంపల్లి శ్రీలత, తూము పద్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ డిక్లరేషన్ జయశంకర్ సార్

**అయాచితం శ్రీధర్, మురుకుంట్ల అరవింద్ శర్మ**



**ఎల్బీ నగర్, ఆగస్ట్ 6,(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రక్రియలో భాగంగా నాటి కేంద్ర హోంశాఖ మంత్రి హోదాలో చిదంబరం చదివిన ప్రకటన జయశంకర్ సార్ రాసి ఇచ్చింది అని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అయాచితం శ్రీధర్, మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ పేర్కొన్నారు. జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఉమ్మడి ఆర్ కె పురం డివిజన్ బీఆర్ ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అయాచితం శ్రీధర్, మురుకుంట్ల అరవింద్ శర్మ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా రాష్ట్రసాధన కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప తెలంగాణ వాది జయశంకర్ సార్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆర్ కె పురం డివిజన్ బీఆర్ ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, సీనియర్ నాయకులు న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, మారోజు రామాచారి, గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, కంచెర్ల శేఖర్, సాజిద్, సిద్దగోని వెంకటేష్ గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, కొంద్ర శ్రీనివాస్, జగన్, జావేద్, రమేష్ కుర్మా, జై శ్రీమ్మన్నారాయణ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలపై... పోరు బాటయే
# కమ్యూనిస్టుల ప్రధాన ధ్యేయం

**కార్పొరేట్ పాలనకు వ్యతిరేకంగా సీపీఐ పాదయాత్ర**
**సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటపల్లి శంకర్**




**జవహర్ నగర్, ఆగస్టు 6 (నినాదం):** ప్రజా సమస్యలపై పోరు బాటనే కమ్యూనిస్టుల ప్రధాన ధ్యేయమని సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటపల్లి శంకర్ తెలిపారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతూ, సామాన్య ప్రజలపై ధరల భారం, నిరుద్యోగం, ప్రైవేటీకరణ, సంక్షేమ పథకాల కోతలతో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రజల జీవితాలను సంక్షోభంలోకి నెట్టివేతకు నిరసిస్తూ సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా సీపీఐ కాప్రా మండల సమితి ఆధ్వర్యంలో గురువారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనికి కీసర సర్కిల్ జవహర్ నగర్ కోళ్ల ఫారం బస్ స్టాప్ నుండి అంబేద్కర్ కూడలి వంకు కరపత్రాలను పంచుతూ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమము కాప్రా మండల సిపిఐ కార్యదర్శి దర్శనం యాదగిరి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటపల్లి శంకర్ హాజరై మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక హక్కులను కూడా వ్యాపార వస్తువులుగా మార్చడం దుర్మార్గమైన పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు . కార్మికులు, రైతులు, యువత, విద్యార్థులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పాలకులుశ్రీ పూర్తిగా విఫలమయ్యారని, ప్రజల కష్టాలపై లాభాలు ఆర్జించే కార్పొరేట్ అనుకూల విధానాలను సీపీఐ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ఒత్తిడి తెచ్చే లక్ష్యంతో నేటి నుంచి ఆగస్టు 14 వంకు జవహర్ నగర్ 2 డివిజన్లోలో సీపీఐ పాదయాత్రలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ, ప్రభుత్వ విద్యా, వైద్య రంగాల బలోపేతం, ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మహిళల భద్రత, కార్మిక--రైతు హక్కుల పరిరక్షణ, రాజ్యాంగం--ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ పాదయాత్రలు సాగుతాయని ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటమే కమ్యూనిస్టుల జీవన విధానమని, ప్రజలంతా ఈ పాదయాత్రల్లో భాగస్వాములై ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు సిహెచ్ దశరథ్ జిల్లా సమితి సభ్యులు నిమ్మల నరసింహులు గిరిజన సమాఖ్య మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి స్వరూప నాయక్ ఏ టు సి మండల అధ్యక్షులు అంబాల ఎల్లయ్య మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు కోదాసు జయమ్మ సిపిఐ నాయకులు పి నరసింహ బాష్యం పల్లి వెంకటాద్రి సిహెచ్ మాధవి డి మల్లిక నాగేష్ పి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపితకు ఘనంగా జయంతి వేడుకలు



**మిరుదొడ్డి,ఆగస్టు,06(నినాదం) :** తెలంగాన జాతి పిత,ఉద్యమ కెరటం ఆచార్య జయశశీకర్ జయంతి సందర్భంగా గురువారం రోజున మండల కేంద్రంలోని విజ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియశీ పాఠశాల ఆవరణలో పాఠశాల డైరెక్టర్ సత్తు.మహిపాల్ రెడ్డి జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాన ఉద్యమ నేతగా,రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి నీళ్లు, నిధులు,ఉద్యోగాలు, నియామకాలలో తెలంగాన రాష్ట్రశీ నష్ట పోయింది అంటూ పలు సమావేశాలలో తన గొంతుక ని వినిపించిన తెలంగాన ఉద్యమ మాష్టారు ఆచార్య కొత్తపల్లి జయశశీకర్ తెలుగు,ఉర్దూ,ఆంగ్ల,హిందీ భాషలలో మంచి ప్రావీణ్యం సంపాదించి తెలంగాన ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రమ్మచారిగా జీవించారన్నారు. బెనారస్ యూనివర్శిటీ నుండి ఆర్థిక శాస్త్రం లో పట్ట పుచ్చుకున్న వీరు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పి. హెచ్.డి పూర్తి చేసారు. 1975 నుండి 1979 వరకు సి.కే.యం కాలేజీ ప్రిన్సిపల్ గా పనిచేశారన్నారు. 1979 నుండి 91 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా,1991 నుండి 1994 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం ఉప కులపతి గా సేవలు అందించారని అన్నారు.పాటశాల దశ లోనే నాయకుడిగా ఎదిగిన వీరు ఇడ్లీ సాంబర్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేసినట్లు తెలిపారు. 1952 లో నాన్ ముల్కీ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించారని1954 లో విశాలాంధ్ర ప్రతిపాదనని ఎండగట్టిన ధీశాలి. 1969 లో తెలంగాన తొలి దశ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించినారన్నారు.తరవాత 1995 మలి దశ ఉద్యమం లో మార్గ నిర్దేశకుడిగా,వెన్నెముక గా నిలిచారన్నారు. తెలంగాణలోని ప్రతి పల్లె ఆయన మాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ఊది ప్రతి పల్లె, పట్టణం తిరిగారని ఊరూరా తెలంగాణ నినాదాన్ని విశ్వవ్యాప్తం చేశారన్నారు. జాతీయ, అంతర్జాతీయ సమావేశాల లో తెలంగాణ ఉద్యమ స్వరూపాన్ని వివరించారన్నారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కలతో సహా ప్రజల ముందు ఉంచి తెలంగాణ రాష్ట్ర అవశ్యకతను వివరించిన గొప్ప మహానుభావుడని చెప్పారు."మా వనరులు మాకు ఉన్నాయి మా వనరులపై మాకు పూర్తి అధికారం కావాలి" అని నొక్కి వక్కాణించిన ధీరుడు అని చెప్పారు.యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలె, మా తెలంగాణ రాష్ట్రం మాకు కావాలి అంటూ విన్నవించారన్నారు. తెలంగాణ లో అభివృద్ధి నత్త నడకన కొనసాగుతూ వుంది.నీళ్ల లో మన వాటా తేలిన తర్వాత జల వనరుల విశయం లో స్వేచ్ఛ వుంటూవుంది.స్వయం పాలనలో శ్వాసిస్థాం,ఇతరుల పాలనలో యాచిస్తూ వున్నాం.నిజాం నవాబు కాలంలో ఇక్కడ గొలుసు చెరువులే వుండేవి.కావాలని వానిని నాశనం చేసారన్నారు.తెలంగాన వస్తే ఈ చెరువులను పునరుద్ధరించాలి అని పలు సమావేశాల్లో చెప్పినారనీ అన్నారు. 2001 ఏప్రిల్ 27 న టి.ఆర్.యస్ పార్టీ ఏర్పాటు అయిన తర్వాత ఈ రాష్ట్ర ఏర్పాటుకు సరి అయిన నాయకుడిగా కే.సి.ఆర్ ను గుర్తించి పార్టీలకి అతీతంగా ముందుకు వెళ్ళాలని కోరిన వ్యక్తి జయశశీకర్ మాత్రమే అని చెప్పారు. 2009 నవంబరు 29 న కే.సి.ఆర్ ఆమరణ దీక్ష,2009 డిసెంబర్ 4 న శ్రీకాంత చారి ఆత్మాహుతి, ఈ ప్రాంత ప్రజలను కలచి వేసిందన్నారు.ఉద్యమం వైపు పరుగులు పెట్టించింధి.2009 డిసెంబరు 9 న అప్పటి హోం మంత్రి చిదంబరం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కు ప్రకటన చేయడం తర్వాత ఆంద్రా వారి ఒత్తిడులకు తలొగ్గి 2009 డిసెంబరు 23 న శాసన సభ తీర్మాణం ద్వార రాష్ట్ర ప్రక్రియ ప్రారంభం చేస్తామని ప్రకటించారన్నారు.ఆ సమయం లో తెలంగాన లో ఆందోళనలు ప్రారంభం అయినాయి. ఈ విషయం లో జయశశీకర్ సర్ తీవ్ర స్థాయిలో మనస్తాపం చెంధినారన్నారు. పల్లె,పట్టణం ను ఉద్యమం వైపు మళ్లించి సామాజిక రాజీనామాలు,ఛలో అసంబ్లీ ఉద్యమ కార్యక్రమాలకు కేంద్ర బిందువు గా నిలిచారన్నారు.తెలంగాన మేధావులతో చర్చించి,కవులు,కళాకారులు,రచయితలు,ఉపాధ్యాయ ఉద్యోగులు,జర్నలిస్టు లు,వివిధ పార్టీల ప్రతినిధులు,అన్ని కుల సంఘాలను ఏకం చేసి ఉద్యమాన్ని ముందుకి తీసుకు పోయారన్నారు.పుట్టుక నీది,చావు నీది,బ్రతుకు అంతా దేశానిధి అని చెప్పిన కాళోజీ మాటను నిజం చేసి బతుకు అంతా తెలంగాణాధి అని చెప్పినారన్నారు.మా తెలంగాన మాకు కావాలే,50 యెల్లుగా ఇదె మా ఆకాంక్ష.ఇదే శ్వాస,స్వప్నం,ఇదే జీవితం అని చెప్పిన మడమ తిప్పని యోధులు వీరు.తెలంగాన రాష్ట్రం రావాలి అప్పుడే నేను మరణిస్తా అని చెప్పిన త్యాగశీలి వీరు.అమరుల త్యాగాలు,బలిధానాలు,ఉద్యమ భావాలు గుర్తించి కేంద్ర ప్రభుత్వం 2014 మార్చి 4 న ఒక విడుదల చేసింది.జూన్ 2 ,2014 నుండి రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకోవాలని చెప్పడం జరిగిందన్నారు.తర్వాత భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ తెలంగాణ రాష్ట్రానికి చూడకుండానే జయశంకర్ సార్ గొంతు క్యాన్సర్తో బాధపడుతూ 2011 జూన్ 21 న కన్నుమూశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జయశంకర్ సేవలను గుర్తించి ఆయన పేరు మీద జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.విద్యారంగంలో ప్రతి ఏటా జూన్ నెలలో జరిగే బడి పండుగకు జయశంకర్ బడిబాట నామకరణం చేశారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు జయశంకర్ పేరు పెట్టడం అభినందనీయం, ప్రశంసనీయం. వారి జన్మదినం ఆగస్టు ఆరవ న రాష్ట్ర వ్యాప్తంగా పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా వారి జయంతి నిర్వహించుకోవడం మన భాధ్యత.వారి సేవలను స్మరించుకుందాం, జోహార్లు జయశంకర్ సర్,జోహార్లు .ప్రతీ ఒక్కరు వారి జీవిత చరిత్ర చదివి స్ఫూర్తిని పొంధుధాం.వారి ఉద్యమం అందరికి స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సత్తు.సుజాత, ఉపాధ్యాయులు సుతారి.ఆంజనేయులు, సంపత్, తిరుమలరాని,మంగ, స్వప్న, రజిత, వాణి తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం, తెలంగాణ
7 ఆగస్టు 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## జయశంకర్, గద్దర్ ఆశయాలు చిరస్మరణీయం

**నల్లబెల్లిలో తెలంగాణ ఉద్యమ వీరులకు ఘన నివాళి..**
**యువత ఆశయసాధనకు కృషి చేయాలి: టీజేఎస్ నాయకులు.**



**నల్లబెల్లి,ఆగస్టు 6 (నినాదం):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి, ప్రజాకవి గద్దర్ మూడో వర్ధంతి సందర్భంగా నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం ఘనంగానివాళులర్పించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటిస్తూ తెలంగాణ ఉద్యమంలో వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా టీజేఎస్ మండల చైర్మన్ వేముల రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రసాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్నే అంకితం చేశారని అన్నారు. తెలంగాణ ప్రజల్లో చైతన్యం నింపి రాష్ట్ర సాధనకు సిద్ధాంతపరమైన బలాన్ని అందించినమహనీయుడిగా ఆయన నిలిచిపోయారని కొనియాడారు. ప్రజాకవి గద్దర్ తన పాటలు, ఉద్యమాలతో అణగారిన వర్గాల గొంతుకగా నిలిచి సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడారని పేర్కొన్నారు. సమానత్వ సమాజ నిర్మాణమే ఇద్దరు మహనీయుల ఆశయమని, ఆ ఆశయ సాధన కోసం యువత కంకణం కట్టుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ వీరుల త్యాగాలు వెలకట్టలేనివని, వారి సేవలను ప్రతి తరం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మామిండ్ల చిన్న ఐలయ్య, మామిండ్ల పెద్ద ఐలయ్య, పరికి కోరనెల్, ఊటుకూరు చక్రపాణి, సుభాష్, అనిల్ తదితరులు పాల్గొని జయశంకర్, గద్దర్ చిత్రపటాలకుపూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు.

తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు

## గర్భిణి పంచాయతీ కార్యదర్శికి సంప్రదాయబద్ధంగా శ్రీమంతం వేడుక



**అశ్వాపురం, ఆగస్టు 6 (నినాదం):** మండలంలోని తుర్రంవారిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంజ జాన్ ఆధ్వర్యంలో, ఉపసర్పంచ్ ధారావత్ హర్ష నాయక్ భాగస్వామ్యంతో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గర్భిణులు, బాలింతలు, తల్లులకు తల్లిపాల విశిష్టతపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుంజ జాన్, ఉపసర్పంచ్ ధారావత్ హర్ష నాయక్ మాట్లాడుతూ, నవజాత శిశువుకు తల్లిపాలే ఉత్తమ ఆహారమని పేర్కొన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి, భవిష్యత్తులో అనేక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని తెలిపారు. ప్రతి తల్లి శిశువుకు తొలి ఆరు నెలల పాటు తల్లిపాలను మాత్రమే అందించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో ప్రత్యేకమైన ఆత్మీయ ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రస్తుతం గర్భిణిగా ఉన్న గ్రామ పంచాయతీ కార్యదర్శికి సర్పంచ్, ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, మహిళలు సంప్రదాయబద్ధంగా శ్రీమంతం వేడుక నిర్వహించారు. ఆమెకు పూలమాలలు వేసి, గాజులు తొడిగి, పసుపు–కుంకుమలు పెట్టి, చీర–సారెతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక ప్రభుత్వ అధికారిణికి గ్రామ ప్రజాప్రతినిధులు, మహిళలు కలిసి శ్రీమంతం నిర్వహించడం గ్రామంలో నెలకొన్న ఆత్మీయ అనుబంధానికి నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, స్థానిక తల్లులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాయం వెంకటేశ్వర్లు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

– గుండాల మండల కాంగ్రెస్ నాయకులు



**గుండాల, ఆగస్టు 6 (నినాదం):** మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు వాంకుడోత్ బీకోజీ మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై వచ్చిన ఆరోపణల విషయంలో చట్టం తన పని తాను చేసుకుంటుందని అన్నారు. ఒకవేళ ఎలాంటి తప్పు చేయకపోతే ప్రజల ముందుకు వచ్చి వివరణ ఇవ్వాలని ఆయన ప్రశ్నించారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు తమ పార్టీ నాయకుడిని సమర్థించుకోవడంలో తప్పులేదని, అయితే రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని హెచ్చరించారు. గత పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ గుండాల మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థిని కూడా నిలబెట్టుకోలేకపోయిందని, అదే ఆ పార్టీ పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దార అశోక్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును విమర్శిస్తున్న వారు గత రాజకీయ పరిస్థితులను గుర్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గుర్రం పుష్పరాజ్, మండల నాయకులు వాంకుడోత్ రమేష్, భూక్య శ్రీను, పాయం గణేష్, సనప రాంబాబు, జాటోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలు చిరస్మరణీయం



**నర్సంపేట, ఆగస్టు 6(నినాదం):** తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణాన్ని స్మరిస్తూ నర్సంపేట రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేటలోని గ్రీన్ రిసార్ట్స్‌లో మండల కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశం ప్రారంభానికి ముందు పెద్ది సుదర్శన్ రెడ్డి స్మృతికి నివాళిగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ప్రజలతో మమేకమై నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేసిన నాయకుడిగా ఆయన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి ప్రజా సమస్యల పరిష్కారం వరకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆగస్టు 10న నిర్వహించనున్న దశదినకర్మ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని గ్రామాల నాయకులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ కోమల్ల గోపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహారావు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు కోడారి రవి, మోటూరి రవి, కట్ల సుదర్శన్ రెడ్డి, భూక్య వీరన్న, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కృషి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డిప్రతినిధి, ఆగస్టు 6(నినాదం):** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను ఆచరణలో పెట్టి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధికారులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం నిరంతర పోరాటం చేసిన మహనీయుడు, గొప్ప మేధావి, విద్యావేత్త, ఉద్యమకారుడిగా ఆచార్య జయశంకర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఆయన సమాజ అభివృద్ధి, విద్యా వికాసం, సామాజిక న్యాయం, ప్రాంతీయ సమానత్వం కోసం చేసిన సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనబెట్టి ప్రజల ఆకాంక్షల సాధనకే తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తిత్వం జయశంకర్‌దని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, జిల్లా రెవెన్యూ అధికారి పాండు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసయ్య, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు నారాల వెంకట్‌రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ఫిజియో అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, కార్యదర్శి సాయిరెడ్డి, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధిపతులు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మిక కర్షకుల హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్.
కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం
కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మోడీ ప్రభుత్వం



**బల్మూర్ మండలం, ఆగస్టు 6(నినాదం):** బల్మూరు మండలం రామాజీ పల్లి, కొండనాగుల, వీరం రామాజీ పల్లి గ్రామాలలో సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా తలపెట్టిన జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రచార సభలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పాల్గొని మాట్లాడారు. దశాబ్ద కాలం పాటు పోరాటం చేసి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం కార్మికులకు వ్యతిరేకమైనదని వాటిని వెంటనే రద్దు చేసుకొని 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, రైతులు వ్యవసాయం చేయాలంటే మార్కెట్లో ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయని అందుబాటులో లేనటువంటి పరిస్థితి ఉందని రైతుల విత్తన చట్టాన్ని తీసుకురావడం జరిగింది వాటిని రద్దు చేయాలని అట్లాగే ఉపాధి హామీ వివిజి రాంజీ చట్టం తీసుకురావడం జరిగింది అది వ్యవసాయ కూలీలకు వ్యతిరేకమైనదని వాటిని రద్దు చేయాలని పనికి పోయే వాళ్ళు ఉదయం సాయంత్రం హాజరు తీయాలంటే సాధ్యం కావడం లేదని అట్లాంటి ఆకులన్నీ రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నూతన విధానాలను వెనక్కి తీసుకోవాలని చెప్పి డిమాండ్ చేస్తూ ఈనెల 10వతేదీన జరిగే జైల్ భరోకార్యక్రమాన్ని కార్మికులు కర్షకులు,కూలీలు జయప్రదం కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్ గ్రామపంచాయతీ కార్మికులు ఆశా వర్కర్లు అంగన్వాడీలు ఉపాధి హామీ కూలీలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సర్పంచ్‌ను పక్కనబెట్టి కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏర్పాటు

గ్రామ ప్రజాప్రతినిధిని ఆహ్వానించకుండానే రైతు వేదికలో సమావేశం నిర్వహించడంపై విమర్శలు
ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమంటూ గ్రామ ప్రజలు





**ములకలపల్లి , ఆగస్టు 06 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం జగన్నాథపురం గ్రామ రైతు వేదికలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఏర్పాటు కార్యక్రమాన్ని స్థానిక గ్రామ సర్పంచ్‌కు సమాచారం ఇవ్వకుండా, ఆహ్వానించకుండా నిర్వహించారంటూ గ్రామంలో తీవ్ర చర్చ జరుగుతోంది. గ్రామ ప్రజలచే ఎన్నికైన స్థానిక సర్పంచ్‌ను పక్కనబెట్టి పక్క ఊరికి చెందిన మాజీ సర్పంచ్ సమక్షంలో గ్రామ కమిటీని ఏర్పాటు చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు, గ్రామస్థాయి సమావేశాలు నిర్వహించే సమయంలో స్థానిక ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇవ్వడం ప్రజాస్వామ్య సంప్రదాయమని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. అలాంటి సంప్రదాయాలను విస్మరించి కార్యక్రమాన్ని నిర్వహించడం స్థానిక ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని పలువురు పేర్కొంటు న్నారు. అంతేకాకుండా, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పదవిపై కూడా వివాదం నెలకొన్నట్లు సమాచారం. ఇప్పటికే పార్టీకి అధికారిక సోషల్ మీడియా వ్యవస్థ ఉండగా, మరో వ్యక్తిని సోషల్ మీడియా ప్రకటనను పెట్టడం గమనార్హంగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. ఈ అంశంపై పార్టీ నాయకత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ ప్రజలచే ఎన్నికైన స్థానిక సర్పంచ్‌ను పక్కనబెట్టి ఇతర గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధి సమక్షంలో కార్యక్రమం నిర్వహించడం రాజకీయ మర్యాదలకు, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్తులో గ్రామానికి సంబంధించిన కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులకు తగిన ప్రాధాన్యం కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నట్లు సమాచారం.

# ప్రజలకు– ప్రభుత్వానికి వారధి గ్రామ సభ –సర్పంచ్

ప్రజా సమస్యలకు పరిష్కారం గ్రామ సభ
మూకమామిడి గ్రామ పంచాయతీలో గ్రామ సభ
సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి అధ్యక్షత ఘనంగా నిర్వహణ
సమస్యల పరిష్కారం సంక్షేమ పథకాలపై విస్తృత చర్చ






**ములకలపల్లి, ఆగస్టు 06( నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామపంచాయతీ లో గురువారం సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక తయారీ మరియు గ్రామ అభివృద్ధి ప్రజా సమస్యలు చర్చించేందుకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ. గ్రామ సభ అనేది ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధి అని గ్రామసభ అంటే మన గ్రామంలో ఉన్న సమస్యలను చర్చించి పరిష్కరించటానికి ఒక రచ్చబండ కార్యక్రమం అని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని,గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మరుగుదొడ్లు,ఇంకుడు గుంతలు,ఉచిత కరెంట్ మీటర్లు,అర్హులైన వారికి పెన్షన్ వంటి పథకాలు రైతులకు చాపల చెరువులు,పశువుల షెడ్లు ఫారం ఫండ్ వంటి సంక్షేమ పథకాలు కోసం అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. మన గ్రామములో అవసరమైన రోడ్లు,త్రాగునీరు,డ్రైనేజీ,పరిశుభ్రత, నూతన కరెంట్ స్తంభాలు వీధి లైట్లు వంటి సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాలలో పారిశుధ్య చర్యలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని మురుగు నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో బ్లీచింగ్,దోమాల నివారణకు పాగింగ్ పంటి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పంచాయతీ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలి అని అన్నారు. గ్రామస్తులు ఈ సభలో వచ్చిన సమస్యలు గ్రామములో కోతుల బెడద,అక్కడక్కడ రోడ్లు కోతకు గురైనచోట గ్రావిల్ తో పోర్చాలని,రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు తొలగించాలని మొదలైన సమస్యలపై పరిష్కరించాలని గ్రామస్తులు తెలిపారు సమస్యలపై సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి హామీ ఇవ్వడం జరిగింది. వన మహోత్సవంలో భాగంగా ఇంటింటికి మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇంటిముందు రోడ్లపై మట్టి కుప్పలు ఇసుక,కంకర్ వంటివి పొయ్యొద్దని పశువులు రోడ్లపై కట్టేయొద్దని పంచాయితీ కార్యదర్శి దోమల అరుణ్ కుమార్ తెలిపారు. ఈ గ్రామ సభలో జగన్నాథపురం సెక్రెటరీ ఇస్లావత్ సునేష్,ఉప సర్పంచ్ కుర్సం సీత,వార్డు సభ్యురాలు భూక్య మంగమ్మ బచ్చేలా చైతన్య కుమారి,తనం పావని సభ్యులు కోర్సా శ్రీకృష్ణ, మొగరాలగుప్ప పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు స్వరూప భవాని,అంగన్వాడీ,ఆశా వర్కర్లు, వివో లీటర్లు వివో అధ్యక్షురాలు మరియు గ్రామస్తులు శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు,కోర్సా వెంకటేశ్వర్లు యువకులు పొడియం ప్రేమ్ కుమార్ రింగు బాలు సీమోను మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యవసాయాభివృద్ధిపై తుమ్మలతో కాంగ్రెస్ భేటీ



**బిక్కనూర్,ఆగస్టు 6 (నినాదం):** ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సలహా మేరకు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు గురువారం హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సాగునీటి సౌకర్యాల మెరుగుదల, ఎరువులు, విత్తనాల సకాలంలో అందుబాటు, పంటల సాగుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల అమలుపై మంత్రితో చర్చించారు. రైతులకు మరింత మేలు చేకూరేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గూడెం శ్రీనివాస్, భిక్కనూరు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ పథకాల ప్రచారంపై కీలక చర్చ



**బిక్కనూర్,ఆగస్టు 6 (నినాదం):** కౌసల్యా దేవి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పెద్దబచ్చగారి జ్ఞాన ప్రకాశ్ రెడ్డి నిజామాబాద్‌లో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో ఆత్మీయంగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేలా కృషి చేయాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పొట్టిగిని శంకర్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకుడు డప్పు రవి తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ

సెయిలింగ్ ఛాంపియన్‌షిప్‌లో

## రిషితకు మరో రెండు పతకాలు



**బిక్కనూరు, ఆగస్టు 6 (నినాదం):** ఇటలీలోని టోర్బోలే సుల్ గార్డా ప్రాంతంలో గార్డా సరస్సుపై ఉన్న సిర్కోలో వేలా టోర్బోలే వేదికగా జరుగుతున్న 2026 అంతర్జాతీయ క్యాడెట్ క్లాస్ ప్రపంచ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్లో తెలంగాణకు చెందిన యువ సెయిలర్ రిషిత సుందనకోట మరోసారి అద్భుత ప్రతిభ కనబరిచింది. జూలై 31 నుంచి ఆగస్టు 7 వరకు నిర్వహిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో ప్రపంచంలోని పలు దేశాల యువ సెయిలర్లు పాల్గొంటున్నారు. ప్రతి రోజు నిర్వహించే రేసుల్లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన క్రీడాకారులకు నిర్వాహకులు పతకాలు అందజేస్తున్నారు. ఇటీవల నిర్వహించిన రేస్–4లో రిషిత మూడో స్థానం సాధించి కాంస్య పతకం, రేస్–6లో తొలి స్థానంలో నిలిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ విజయాలతో అంతర్జాతీయ వేదికపై మరోసారి తన ప్రతిభను చాటుతూ భారతదేశానికి, తెలంగాణకు గర్వకారణంగా నిలిచింది. ప్రపంచ స్థాయి పోటీల్లో నిలకడగా రాణిస్తున్న రిషిత, మిగిలిన రేసుల్లోనూ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో మరిన్ని విజయాలు సాధించాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ప్రదర్శనపై అందరి దృష్టి నెలకొంది.

## నేటి నుంచే ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ ప్రారంభం

మండల వ్యవసాయ అధికారి ఎండీ తాజుద్దిన్



**తల్లాడ, ఆగస్టు 6(నినాదం ):** రైతు లకు సబ్సిడీ ఎరువులు పారదర్శకంగా, సులభంగా అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 07 వ తారీకు నుండి ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ యాప్‌ను అందు బాటు లోకి తీసుకొచ్చిం ది. అని తల్లాడ మండల వ్యవసా య అధికారి ఎండీ తాజుద్ధిన్ అన్నారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా రైతులు తమ ఇంటి వద్ద నుంచే సమీపం లోని ఎరువుల దుకాణాలు, పిఎసిఎస్ సొసైటీలు ఇతర విక్రయ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను తెలుసుకుని, ఓటీపీ ద్వారా ఎరువులను ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు. అని పట్టాదారు పాసుపుస్తకం లేకున్నా, ఫార్మర్ ఐడి లేదా ఆధార్ ఉన్న కౌలు రైతులు సహా పంటలు సాగు చేసే ప్రతి రైతులు ఈ యాప్ ద్వారా ఎరువులను బుక్ చేసుకుని కొనుగోలు చేసే అవకాశం కల్పించబ డింది. అని రైతు శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, ఎరువుల సరఫరాలో పారదర్శకత, సమర్థవంతమైన పంపిణీ రైతులకు సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. అందువల్ల రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారా ఎరువులను బుక్ చేసుకుని సబ్సిడీ ఎరువులనుపొందవలసిందిగా కోరడమైనది. సెల్‌ఫోన్ లేని రైతులు మీ సేవ కేంద్రాల ద్వారా కూడా ఎరువులను బుక్ చేసుకోవచ్చు. సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800-123-7157 కు కాల్ చే యవచ్చు. అదేవిధంగా, ప్రతి ఎరువుల విక్రయ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన వాలంటీర్లు మరియుడీలర్స్ రైతులకు ఉచితంగా ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ సేవలు అందిస్తారు అని మండల వ్యవసాయ అధికారి తాజుద్దీన్ తెలిపారు.

శుక్రవారం, తెలంగాణ
7 ఆగస్టు 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## హెచ్ఐవీ నివారణకు అవగాహనే ప్రధాన ఆయుధం

### లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లింక్ వర్కర్ సేవల ఆధ్వర్యంలో ప్రతినిధుల సమావేశం




**బిజినపల్లి మండలం ,ఆగస్టు 6 (నినాదం):** హెచ్ఐవీ, ఎయిడ్స్ నిర్మూలనతో పాటు సుఖవ్యాధులు, క్షయవ్యాధి నివారణలో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని వై.ఆర్.జి. కేర్ జిల్లా ప్రతినిధి రవి కుమార్ అన్నారు. గురువారం బిజినపల్లి మండలంలోని లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వై.ఆర్.జి. కేర్ ఆధ్వర్యంలో అమలవుతున్న లింక్ వర్కర్ సేవల పథకం కింద అవగాహన--ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హెచ్ఐవీతో పాటు సుఖవ్యాధుల నిర్ధారణ పరీక్షలను మరింత విస్తృతంగా నిర్వహించాలని కోరారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల హక్కులను పరిరక్షించే చట్టం గురించి వివరించి, వారిపై ఎలాంటి వివక్ష చూపరాదని స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాణ్యమైన హెచ్ఐవీ, సుఖవ్యాధుల పరీక్షలు నిర్వహించాలని సంబంధిత సిబ్బందిని కోరారు. వై.ఆర్.జి. కేర్ సేవలు అందని గ్రామాల్లో చికిత్సకు దూరమైన హెచ్ఐవీ బాధితులను గుర్తించి, తిరిగి వైద్య సేవలకు అనుసంధానం చేయాలని లింక్ వర్కర్లకు సూచించారు. అలాగే వై.ఆర్.జి. కేర్ పరిధిలోని గ్రామాల్లో హెచ్ఐవీ బాధితులపై ఎలాంటి వివక్షకు తావివ్వకుండా చూడాలని అన్నారు. లారీ డ్రైవర్లు, రవాణా సహాయకులు, ఉపాధి కోసం వలస వెళ్లే కార్మికులు తప్పనిసరిగా హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. గర్భిణుల్లో హెచ్ఐవీ నిర్ధారణ అయిన వెంటనే సమాచారం అందిస్తే, తల్లి నుంచి శిశువుకు వైరస్ సంక్రమించకుండా ప్రత్యేక వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రసన్న, కమ్యూనిటీ ఆరోగ్య అధికారి, మధ్యస్థాయి ఆరోగ్య సేవల అధికారి, పర్యవేక్షకులు, సహాయక నర్సు బొజ్జమ్మ, ఆశ కార్యకర్తలు, వై.ఆర్.జి. కేర్ మండల పర్యవేక్షకుడు రామకృష్ణ, లింక్ వర్కర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ ఆశయాలు చిరస్మరణీయం...

### - స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో 92వ జయంతి వేడుకలు.. ప్రముఖులకు సన్మానం



**మెట్‌పల్లి, ఆగస్టు 6 : ( నినాదం ):** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలను మెట్‌పల్లి పట్టణంలోని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు వంగళ మహేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి ఆయన తెలంగాణ ఉద్యమానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, డీసీసీ ప్రధాన కార్యదర్శి తోగిటి అంజయ్య, మెట్‌పల్లి సీడీపీవో పద్మ, కౌన్సిలర్ లింగేశ్వర్‌లను స్వర్ణకార సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి తోగిటి విద్యాసాగర్, ఉపాధ్యక్షుడు శ్రీపాద సతీష్, సహాయ కార్యదర్శి కలికోట లక్ష్మణ్, నాయకులు ఇల్లేందుల కృష్ణమాచారి, బిజ్జారపు మురళి, ఇల్లేందుల శ్రీనివాస్, ఏలేశ్వరం నర్సయ్య, ఇల్లేందుల రమేష్, వంగళ మహేందర్, ఇల్లేందుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన

### తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా కార్యక్రమం



**బిక్కనూరు, ఆగస్టు 6 (నినాదం):** తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బిక్కనూరు మండల కేంద్రంలోని అంగన్‌వాడీలో గురువారం తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాల్యల రేఖ సుదర్శన్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులు, బాలింతలకు అవసరమైన అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రసవాల కోసం ప్రభుత్వ ఆసుపత్రులనే వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, చిన్నారుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోని మూడు నుంచి ఆరు సంవత్సరాల చిన్నారులకు కూడా ఉచితంగా యూనిఫాంలు అందజేస్తోందని తెలిపారు. అదేవిధంగా, పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించాలని, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని, తల్లి ఆరోగ్యాన్ని కూడా కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఓ మహేష్ గౌడ్, వార్డు సభ్యులు బోడ మమత, గజ్జె వేణు, సిద్ధరెడ్డి, పంచాక్షరి, ఆకుల రవి, సురేష్ గౌడ్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## ఆర్టీఐ చట్టం అమలుకు కృషి చేయాలి

### సమాచార కమిషనర్

**బిక్కనూరు, ఆగస్టు 6 (నినాదం):** హైదరాబాద్‌లోని రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయంలో రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ గారిని బిక్కనూరు మండలానికి చెందిన ఆర్టీఐ కార్యకర్త, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంగల రవీందర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సమాచార హక్కు చట్టం--2005ను సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కమిషనర్ సూచించారు. చట్టం ప్రకారం ఆర్టీఐ దరఖాస్తులకు 30 రోజుల్లోపు సమాచారం అందించడం సంబంధిత అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. అధికారులు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలనీ సూచించారు.



# తెలంగాణ సాధనలో జయశంకర్ పాత్ర చిరస్మరణీయం

### –కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్



**చేవెళ్ల, ఆగస్టు 06( నినాదం):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి, త్యాగం, ఉద్యమ స్ఫూర్తి ఎన్నటికీ మరువలేనివని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మేధావి ఆయన అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా దశాబ్దాల పాటు ఉద్యమాన్ని సిద్ధాంతపరంగా ముందుకు నడిపించి, ప్రజల్లో చైతన్యం నింపిన మహోన్నత వ్యక్తిగా జయశంకర్ నిలిచిపోయారని పేర్కొన్నారు. తెలంగాణ కోసం తన వ్యక్తిగత జీవితాన్ని సైతం త్యాగం చేసి, చివరి శ్వాస వరకు ఉద్యమం కోసం పాటుపడిన గొప్ప వ్యక్తిత్వం జయశంకర్ సార్‌దని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. ప్రతి ఏడాది ఆయన జయంతిని ఘనంగా నిర్వహించి ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ సాధనలో ఆయన చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, నాయకులు నరేందర్ గౌడ్, విశ్వకర్మ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

# జయశంకర్ ఆశయాలతో ముందుకు సాగాలి

### మూడు చెక్కలపల్లి ఆశ్రమ పాఠశాలలో జయంతి వేడుకలు.. పీహెచ్‌డీ విద్యార్థిని ఆంగోత్ మహాలక్ష్మికి ఘన సన్మానం.




**నల్లబెల్లి, ఆగస్టు 6 (నినాదం):** తెలంగాణ సిద్ధాంతకర్త, విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాల, నల్లబెల్లి మండలం మూడు చెక్కలపల్లిలో గ్రామంలోగురువారం ఘనంగానివాళులర్పించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఏసీఎంఓ ఎం. శ్రీనివాస్, స్పోర్ట్స్ ఆఫీసర్ బి. దేవీలాల్,ప్రధానోపాధ్యాయులు బి. రామయ్యలను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన 2017--18 విద్యా సంవత్సరపు పూర్వ విద్యార్థిని ఆంగోత్ మహాలక్ష్మి, ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లోని ఎన్ఐటీ భోపాల్‌లో కెమిస్ట్రీ విభాగంలో పీహెచ్‌డీ రీసెర్చ్ స్కాలర్‌గా ఉన్నందుకు ఆమెను శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఒక గిరిజన ఆశ్రమ పాఠశాల నుంచి ఉన్నత విద్యలో అత్యున్నత స్థాయికి చేరుకోవడం పాఠశాలకు,ఉపాధ్యా యులకు గర్వకారణమని పలువురుఅభిప్రాయపడ్డారు. సన్మానానికి స్పందించిన ఆంగోత్ మహాలక్ష్మి మాట్లాడుతూ. విద్యార్థి దశలోనే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని నిరంతర శ్రమతో ముందుకు సాగితే ఏ లక్ష్యమైనా సాధించవచ్చు. పోటీ ప్రపంచంలో కష్టపడితేనే విజయంసొంతమవుతుంది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులమార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని విద్యార్థినులకుసూచించారు. తన విజయానికి బాటలు వేసిన గురువులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య అతిథి ఏసీఎంఓ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ. పూర్వ విద్యార్థిని మహాలక్ష్మి సాధించిన విజయం ప్రతి విద్యార్థినికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులు కూడా ఉన్నత విద్యను లక్ష్యంగా పెట్టుకొని దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. స్పోర్ట్స్ ఆఫీసర్ బి. దేవీలాల్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే మరిన్ని అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు బి. రామయ్య మాట్లాడుతూ.. పాఠశాల పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవడం ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమని అన్నారు. ఇలాంటి విజయాలు ప్రస్తుత విద్యార్థినులకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయుడు గోపాల్, డిప్యూటీ వార్డెన్ స్వరూప, ఉపాధ్యాయులు వీరమ్మ, కవిత, పద్మ, శాంతకుమారి, పకీర, హరిచంద్ర, సాంబయ్య, వెంకన్నతో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జయశంకర్ ఆశయాలను ఆచరిస్తూ విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని వక్తలు పేర్కొన్నారు.

# వర్గ పోరాటాల ద్వారానే సమాజ మార్పు సాధ్యమవుతుంది

### సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్





**వైరా, ఆగస్టు 6 (నినాదం):** వర్గ పోరాటాల ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పేర్కొన్నారు. వైరాలోని మిట్టపల్లి గార్డెన్స్ లో జరుగుతున్న సిపిఎం పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణా తరగతుల లో భాగంగా రెండో రోజు గురువారం ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. బానిస సమాజం నుండి నేటి పెట్టుబడిదారీ సమాజం వరకు వర్గ పోరాటాల ద్వారానే మార్పు సాధ్యమైందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో సోషలిస్టు సమాజ నిర్మాణానికి కూడా వర్గ పోరాటాలే కీలకమన్నారు. కార్మికులు, కర్షకులు, రైతులు అన్ని వర్గాల ప్రజల్ని కూడగట్టి సమస్యలపై పోరాటాలు సలుపుతూ సామాజిక మార్పుకు ప్రతి కార్యకర్త కృషిచేయాలనిపిలుపునిచ్చారు. సామ్రాజ్యవాదం-- ఫైనాన్స్-- పెట్టుబడి అనే అంశంపై రాజకీయ విద్యా విభాగం అకాడమిక్ సెల్ జిల్లా సభ్యులు బండారు రమేష్ బోధించారు. కేంద్రంలో అన్ని రంగాలలో బిజెపి ప్రభుత్వం, ప్రధాని మోదీ ప్రజా పాలన వదిలివేసి పెట్టుబడిదారులకు దోచిపెట్టే పనిలో నిమగ్నం అయిపోయారని విమర్శించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలమైందన్నారు. సామ్రాజ్యవాద దేశాలు ప్రపంచవ్యాప్తంగా తమ పెట్టుబడులతో అభివృద్ధి చెందుతున్న దేశాలను దోచుకుంటున్నాయన్నారు. దేశీయంగా కొంతమంది గుత్త పెట్టుబడుదారుల వద్ద సొమ్ము పోగు పడుతుందని అన్నారు. రాజకీయంగా చైతన్యవంతంగా సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. తాళ్లపల్లి కృష్ణ ప్రిన్సిపల్ గా వ్యవహరించారు. శిక్షణా తరగతుల్లో పార్టీ డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, నాయకులు మచ్చామణి, తాతా పద్మ,తోట నాగేశ్వరావు, తూము సుధాకర్, బోయినపల్లి శ్రీనివాసరావు,మాగంటి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాద యుద్ధాలను వ్యతిరేకిద్దాం

### యుద్ధ రహిత ప్రపంచాన్ని సృష్టించుకుందాం
### ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, సీనియర్ నాయకురాలు మచ్చా మణి
### హిరోషిమా డే సందర్భంగా ఐద్వా నిరసన







**వైరా, ఆగస్ట్ 6( నినాదం):** ప్రపంచ మనుగడ, సుస్థిర అభివృద్ధి కోసం సామ్రాజ్యవాద యుద్ధాలను వ్యతిరేకించాలని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, సీనియర్ నాయకులు మచ్చా మణి పిలుపునిచ్చారు. గురువారం హిరోషిమా డే సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు నల్ల బ్యాడ్జీలు ధరించి అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని, యుద్ధాలను వ్యతిరేకించాలని, ప్రపంచ శాంతిని కాపాడాలని నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత, మచ్చా మణి మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధ సందర్భంలో జపాన్ లోని హిరోషిమాపై1945 ఆగస్ట్ 6న, నాగసాకిపై 9వ తేదీన అణుబాంబులు వేసి లక్షలాదిమంది ప్రజలను అమెరికా బలి తీసుకుందని, యుద్ధ కాంక్షతో నాటి నుండి నేటి వరకు పలు దేశాల మధ్య యుద్ధాలను ప్రోత్సహిస్తుందని విమర్శించారు. ఆయుధాల వ్యాపారం, చమురు, సహజవనరుల కోసం దేశాల మధ్య తగవులు పెట్టి, ఉద్రిక్తతలను పెంచుతుందని అన్నారు. ఇజ్రాయెల్ లాంటి దేశాలను ప్రోత్సహించి అమెరికా యుద్ధాలను సృష్టించి ఇరాక్, ఇరాన్, సౌదీ అరేబియా, ఆఫ్ఘనిస్తాన్, లిబియాలోని చమురు ఉత్పత్తిని దోచుకుంటుందని తెలిపారు. సామ్రాజ్యవాద దేశాల స్వార్థ ప్రయోజనాల కోసం ప్రపంచ మనుగడకు ప్రమాదకరమైన విధానాలను అమలు చేస్తున్నారని, యుద్ధాలు, ఆకలి, నిరుద్యోగం లేని ప్రపంచం కోసం సామ్రాజ్యవాదాన్ని, ప్రపంచీకరణను వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు తాళ్ళపల్లి విజయ, బాణాల వెంకట్రావమ్మ, తోట కృష్ణవేణి, బత్తుల ప్రమీల, చావా కళావతి, భూక్యా విజయ, మాదపాటి సుజాత, గుమ్మా సాయిలక్ష్మి, రాచబంటి విజయ, దుద్దుకూరి వీరమ్మ, సీతారావమ్మ, దేవుళ్ళ మంగ, హేమలత, హూసేన్ బీ, సరోజినీ, గట్టమ్మ, కరిష్మా తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు చిమ్ముల గోవర్ధన్ రెడ్డికి ఆహ్వానం



**జిన్నారం , ఆగస్టు 06(నినాదం):** జిన్నారం మున్సిపల్ పరిధిలోని ఊట్ల గ్రామంలో ఆషాఢ మాస బోనాల సందర్భంగా ఈ నెల 9వ తేదీ ఆదివారం నిర్వహించనున్న శ్రీ గ్రామదేవత బోనాల పండుగ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ని ఉత్సవ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బత్తుల మహేష్, మత్స్య శాఖ అధ్యక్షులు బుషిగారి కృష్ణ, బోగురు సత్యనారాయణ, దొమ్మ సురేష్, కర్రె నాగరాజు, మహేందర్ రెడ్డి, మల్లేష్, శ్రీనివాస్ పూజారి, బోగురు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ సర్, పెద్ది సుదర్శన్ రెడ్డి జయంతి వేడుకలు



**ఖానాపూర్, ఆగస్టు 6(నినాదం):** ఖానాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ భావజాల నిర్మాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సర్ జయంతి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జయంతి సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సర్, పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, నర్సంపేట ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ ఓడీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సర్ పాత్రను, ప్రజల కోసం పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన సేవలను స్మరించారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దాబాలపై ఎక్సైజ్ పోలీసుల మెరుపు దాడులు..

### ఇద్దరు దాబా నిర్వాహకులపై కేసులు



**హుస్నాబాద్, ఆగస్టు 6(నినాదం):** హుస్నాబాద్ పట్టణంలో అనుమతి లేకుండా మద్యం విక్రయాలు నిర్వహించడం, అలాగే దాబాలు, రెస్టారెంట్లలో మద్యం సేవించేందుకు అవకాశం కల్పిస్తున్న వారిపై ఎక్సైజ్ శాఖ అధికారులు గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా రాజేష్ దాబా, మారుతీ దాబా నిర్వాహకులు అనుమతి లేకుండా మద్యం సేవించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు గుర్తించి వారిపై కేసులు నమోదు చేసినట్లు హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ పవన్ తెలిపారు. అలాగే పట్టణంలోని దాబా నిర్వాహకులకు మద్యం విక్రయించరాదని, దాబాల్లో మద్యం సేవించేందుకు అనుమతించరాదని నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో హుస్నాబాద్ ఎక్సైజ్ ఎస్సై దామోదర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుళ్లు భాస్కర్, రేణుక పాల్గొన్నారు.



## తల్లాడ మండల పరిషత్ కార్యాలయం లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

### జయశంకర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు హార్పించిన అధికారులు



**తల్లాడ, ఆగస్టు 6(నినాదం ):** తెలంగాణ ఉద్యమ పితామహుడు,సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలను తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. గురువారం జరిగిన ఈ జయంతి వేడుకలలో ముందుగా జయశంకర్ చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలనుజరిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ చూపించిన పోరాట ప్రతిమను కొనియాడారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ సుపరిడెంట్ వాణి శ్రీ, యూడీసీ మధుకర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ తోక చిచ్చు చింపాల రాజు, నాగేశ్వరావు, మీరా, కంప్యూటర్ ఆపరేటర్స్ మేడి రామారావు, నరేష్, ఏపూరి రామారావు పాల్గొన్నారు

## కేజ్ వీల్స్ ట్రాక్టర్లు రోడ్డెక్కితే సీజ్...!

### దమ్మపేట ఎస్సై రాజేష్ కుమార్...



**దమ్మపేట, ఆగస్టు 6(నినాదం):** మండల పరిధిలోని రహదా రులపై కేజ్ వీల్స్ (ఇనుప చక్రాలు) అమర్చిన ట్రాక్టర్లను నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని దమ్మపేట సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) రాజేష్ కుమార్ హెచ్చరించారు. ఈ సందరగురువారం ఆయన స్థానిక విలేకరులతో మాటాడుతూ ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై కఠి నంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. సాగు పనుల కోసం వాడే కేజ్ వీల్స్ ట్రాక్టర్లను నేరుగా తారు రోడ్లపైకి తీసుకురావడం వల్ల ప్రభుత్వ ఆస్తులైన రహదారులు ధ్వంసమవుతున్నాయని, నిబంధనలు ఉల్లంఘించే వాహనాలను సీజ్ చేస్తామని పేర్కొన్నారు.

### మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకే:

రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్సై కోరారు. యువత అతివేగంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడవద్దని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి డ్రైవింగ్ (డ్రంక్ అండ్ డ్రైవ్) చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని, పట్టుబడితే కోర్టుకు రిమాండ్ చేస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీటుబెల్ట్ పెట్టుకోవాలని స్పష్టం చేశారు. ఈ నిబంధనలు పోలీసుల కోసం కాదని, వాహనదారుల ప్రాణ రక్షణ కోసమేనని గుర్తుంచుకోవాలన్నారు. మండలంలో ట్రాఫిక్ తనిఖీలను మరింత ముమ్మరం చేస్తామని, నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్సై రాజేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

శుక్రవారం, తెలంగాణ
7 ఆగస్టు 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

## జయశంకర్-గద్దర్ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

ముల్కనూరులో ప్రజాసంఘాల ఘన నివాళులు



**భీమదేవరపల్లి, ఆగస్టు 6 (నినాదం):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 77వ జయంతి, ప్రజా యుద్ధనౌక గద్దర్ మూడవ వర్ధంతి సందర్భంగా ముల్కనూరులో ప్రజాసంఘాలు ఘనంగా నివాళులర్పించాయి. తెలంగాణ కోసం పోరాడిన ఇద్దరు మహనీయుల సేవలను స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి, అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద గద్దర్ చిత్రపటానికి ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ తన జీవితాన్నే అంకితం చేశారని కొనియాడారు. రాష్ట్రం ఏర్పడినప్పటికీ ఆయన కలలు కన్న సామాజిక న్యాయం, ఉపాధి, పేదల సంక్షేమం పూర్తిస్థాయిలో సాకారం కాలేదని అభిప్రాయపడ్డారు. గద్దర్ గురించి మాట్లాడుతూ ఆయన కేవలం కళాకారుడు మాత్రమే కాకుండా, తన పాటలనే ఆయుధాలుగా మలుచుకుని బడుగు, బలహీన వర్గాలు, దళితుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ఉద్యమ యోధుడని పేర్కొన్నారు. జయశంకర్ సిద్ధాంతాలు, గద్దర్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకాలని, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయడమే వారికి నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాలు, దళిత సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం

ముల్కనూర్ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**భీమదేవరపల్లి, ఆగస్టు 6 (నినాదం):** తల్లిపాలే శిశువుకు సంపూర్ణ పోషకాహారం, తొలి రోగనిరోధక శక్తికి మూలమని పేర్కొంటూ ముల్కనూర్ అంగన్వాడి-6 కేంద్రంలో గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం, గోరింటాకు వేడుకలు నిర్వహించి చిన్నారులకు యూనిఫాంలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పుట్టిన శిశువుకు తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఇతర ఆహార పదార్థాలు అందించవద్దని సూచించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలని తల్లులకు అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు పోచంపల్లి రాజిరెడ్డి, సీడీపీవో స్వరూపరాణి, సూపర్వైజర్ పారిజాత, వార్డు సభ్యుడు సుంచు చంద్రమౌళి, నాయకులు నరేందర్ గౌడ్, వైద్యశాఖ సూపర్వైజర్ రత్నప్రభ, ఉపాధ్యాయురాలు సుధారాణి, ఏఎన్ఎం కళ, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.


## అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రసన్న కార్యక్రమం



**తిరుమలాయపాలెం, ఆగస్టు 6 (నినాదం):** గురువారం సుబ్లేడు గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రశీలో అన్నప్రాసన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ సంగ బత్తుల స్వాతి సుమన్ రెడ్డి మాట్లాడుతూ అన్న ప్రసన్న కార్యక్రమం అనేది 6 నెలలు నిండిన శిశువులకు ఘన ఆహారాన్ని పాలు కాకుండా ఇతర ఆహారం మొదటిసారి తినిపించే ఒక ముఖ్యమైన సామాజిక కార్యక్రమం అని ఆమె అన్నారు. శిశువుల సరైన పోషకాదార ఆరోగ్య పరిరక్షణకు ఇది పునాది వేస్తుంది అని ఆమె తెలిపారు. సిడిపిఓ కవిత మాట్లాడుతూ పోషకాహారం తల్లిపాలతో పాటు ఆరు నెలలు నిండిన పిల్లలకు బలవర్ధకమైన ఘన ఆహారాన్ని అందించడం ప్రారంభించడం. పిల్లలకు ఇంటి వద్దే సులభంగా తయారుచేయదగిన పౌష్టికాహారంపై అంగన్వాడీ టీచర్లు తల్లులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. బరువు పిల్లల ఎదుగుదలను పరిశీలించడానికి బరువు, ఎత్తు చూసి రికార్డు రికార్డులో నమోదు చేస్తారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రతి నెలా నిర్దిష్ట రోజున ఈ వేడుకను నిర్వహిస్తారు. 6 నెలలు నిండిన చిన్నారులను వారి తల్లులతో పాటు కేంద్రానికి ఆహ్వానిస్తారు. శుచిగా వండిన పాయసం లేదా మెత్తగా ఉడికించిన ఆహారాన్ని బలవర్ధకమైన గంజి లేదా అన్నం పూజ లేదా వేడుకగా కొద్దిగా తినిపిస్తారు. పిల్లలకు కావాల్సిన పోషక ఆహార విధివిధానాలపై అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు, ఆయాలు పిల్లల తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

వెంకన్న మృతి పార్టీ కి తీరని లోటు:

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీలి



**ఇబ్రహీంపట్నం , ఆగస్టు 6 (నినాదం):** మంచాల మండలం లోని చీదేడు గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి వెంకన్న మృతి చెందడం పార్టీ కి తీరని లోటు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. పార్టీ కోసం, ప్రజల సమస్యల కోసం నిరంతరం శ్రమించే వాడని, ఎన్ని ఒడుదుడుకులు వచ్చిన, పార్టీ క్లిష్ట పరిస్థితి లో కూడా పార్టీ నీ గ్రామం లో నిలబెట్టడం లో ముందు వరుసలో నిలిచారని తెలిపారు. మృతదేహం పై పూలమాలలు వేసి, జెండా కప్పి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు. అంతిమయాత్ర లో ప్రజా నాట్య మండలి కళాకారులు పాటలు పాడి కన్నీటి పర్యంతం చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు డీజీ నర్సింహా రావు, పెసరగాయల జంగారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె భాస్కర్, బి సామెల్, డి రాంచందర్, మండల కార్యదర్శి రావుల జంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు కె శ్రీనివాస్ రెడ్డి, ఎన్ శ్యామ్ సుందర్, సిఎచ్ నర్సింహా, జి నర్సింహా, ఏ నర్సింహా, పి అంజయ్య, డి కిషన్, సిఎచ్ బుగ్గరాములు మరియు మండల కమిటీ సభ్యులు, ప్రజా నాట్య మండలి కళాకారులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ కరెన్సీ ముఠా గుట్టురట్టు

ఏడుగురు అరెస్ట్.. రూ.68 వేల నకిలీ నోట్లు, ముద్రణ సామగ్రి స్వాధీనం






**బిజినపల్లి మండలం, ఆగస్టు 6 (నినాదం):** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి పోలీసులు అంతర్‌రాష్ట్ర నకిలీ కరెన్సీ ముఠా గుట్టును రట్టు చేశారు. మంగానూరు గ్రామంలోని కనకదుర్గ వైన్స్‌లో నకిలీ రూ.500 నోట్లతో బీర్లు కొనుగోలు చేసేందుకు చేసిన ప్రయత్నం ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ముఠాను గుర్తించి ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు నాగర్‌కర్నూల్ డీఎస్పీ బూరి శ్రీనివాస్ తెలిపారు. మంగానూరులోని కనకదుర్గ వైన్స్‌లో కొందరు వ్యక్తులు నకిలీ నోట్లతో బీర్లు కొనుగోలు చేయడానికి ప్రయత్నించగా, వైన్ షాప్ నిర్వాహకులు అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రంగంలోకి దిగిన బిజినేపల్లి పోలీసులు సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టి ముఠాను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమై నకిలీ కరెన్సీ సరఫరాకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తేలింది. రూ.1,000 అసలు కరెన్సీకి రూ.4,000 విలువైన నకిలీ కరెన్సీ అందించే విధంగా లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఇప్పటివరకు సుమారు రూ.2 లక్షల విలువైన నకిలీ నోట్లను ముద్రించి గ్రామీణ ప్రాంతాల్లోని డాబాలు, కిరాణా దుకాణాలు, పెట్రోల్ బంకుల్లో చలామణి చేసినట్లు దర్యాప్తులో గుర్తించారు. నిందితుల వద్ద నుంచి రూ.68 వేల విలువైన నకిలీ రూ.500 నోట్లు, కలర్ జిరాక్స్ యంత్రం, కరెన్సీ లెక్కింపు యంత్రం, నకిలీ నోట్ల తయారీకి ఉపయోగించే ప్రత్యేక కాటన్ లినెన్ పేపర్లు, ఏడు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసును సమర్థవంతంగా ఛేదించిన బిజినేపల్లి సీఐ వై. అశోక్‌రెడ్డి, ఎస్ఐ ఎస్.కే. శంశొద్దీన్‌తో పాటు దర్యాప్తు బృందాన్ని డీఎస్పీ బూరి శ్రీనివాస్ అభినందించారు. వ్యాపారులు, ప్రజలు నగదు లావాదేవీల్లో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కరెన్సీ నోట్లు కనిపిస్తే వెంటనే 100 లేదా 112కు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

## జయశంకర్ ఆశయాల సాధనే ఆయనకు నిజమైన నివాళి

తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి

జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు



**కరీంనగర్, ఆగస్టు6(నినాదం):** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని ప్రజా సంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం కరీంనగర్‌లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం సమీపంలోని మదీనా కాంప్లెక్స్ వద్ద ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ విగ్రహానికి పోలాడి రామారావు, జేఏసీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమానికి దిక్సూచిగా నిలిచి, ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రజల్లో రగిలించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రసాధననే జీవిత లక్ష్యంగా చేసుకుని ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించిన గొప్ప మేధావిగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంత ప్రయోజనాల పరిరక్షణతో పాటు జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆ దిశగా ప్రజా సంఘాల జేఏసీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం నాయకులు "జయశంకర్ సార్ అమర్ రహే" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పెండ్యాల కేశవరెడ్డి, కొత్తకొండ రవీందర్ రావు, జన్ను జయరాజు, నర్సయ్య, జిల్లా అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం అంశంపై బీఆర్ఎస్ విమర్శలు సమంజసం కావు...

- పెద్దచెరువు ఘటనపై వెంటనే స్పందించాం.
- గంగపుత్రులకు సహాయం అందిస్తాం...
- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైసుద్దీన్



**మెట్ పల్లి, ఆగస్టు 6 ( నినాదం):** కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తున్న విమర్శలు సమంజసం కావని మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రైసుద్దీన్ అన్నారు. గురువారం జువ్వాడి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మెట్‌పల్లి పెద్దచెరువు కట్ట దెబ్బతిన్న ఘటన అనుకోకుండా జరిగినదేనని, ఆ విషయంపై రాజకీయ విమర్శలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే వెల్మ కార్పొరేషన్ ఛైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు మున్సిపల్, ఇరిగేషన్, మత్స్యశాఖ అధికారులతో పాటు గంగపుత్రుల ప్రతినిధులతో సమావేశమై పరిస్థితిని సమీక్షించారని తెలిపారు. మత్స్యకారులకు కలిగిన ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, చేప పిల్లల పంపిణీకి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరినట్లు చెప్పారు. అలాగే రైతుల సాగు అవసరాలు, భూగర్భ జలాల పరిరక్షణ దృష్ట్యా ఎల్లంపల్లి నుంచి ఎస్ఆర్ఎస్పీ వరకు వరద కాల్వ ద్వారా నీటి విడుదల కోసం కాంగ్రెస్ నాయకత్వం చొరవ తీసుకుని సంబంధిత మంత్రులు, ప్రజాప్రతినిధులతో చర్చించినట్లు రైసుద్దీన్ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలు ప్రజలకు తెలిసిందేనని పేర్కొంటూ, వాటిని పక్కనబెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం తగదని అభిప్రాయపడ్డారు. రైతుల ప్రయోజనాలే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ ఓంకారి నవీన్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బత్తుల నరేష్, ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు అజీమ్, నునుగొండ నరేష్, కాంగ్రెస్ నాయకులు ద్యావనపల్లి గణేష్, జెట్టి లక్ష్మణ్, బుర్ర మహేందర్, వంగ వేణు పాల్గొన్నారు.

## నెల్లిపాక సొసైటీ ఛైర్మన్‌ను పదవి నుంచి తొలగించాలి



కొల్లగొట్టిన రైతుల సొమ్మును 18 శాతం వడ్డీతో సహా రికవరీ చేయాలని డిమాండ్


స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పందించాలి

కోడి అమరేందర్ యాదవ్

రీ-ఆడిట్ నిర్వహిస్తే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయని ఆరోపణ

**అశ్వాపురం, ఆగస్టు 6 (నినాదం):** నెల్లిపాక సహకార పరపతి సంఘం ఛైర్మన్‌ను పదవి నుంచి తొలగించి, రైతుల సొమ్మును వడ్డీతో సహా రికవరీ చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ అంశంపై స్థానిక పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పందించాలని ఆయన కోరారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2021--22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్‌లో సంఘంలో సుమారు రూ.20 లక్షల మేర జమా--ఖర్చులకు సంబంధించి ఛైర్మన్, కార్యదర్శి సరైన లెక్కలు చూపలేదని ఆరోపించారు. రైతుల సొమ్ము ఎవరి చేతుల్లోకి వెళ్లిందో అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు సంవత్సరాలపాటు సాగిన విచారణ అనంతరం సంబంధిత అధికారులే సర్‌చార్జ్ నోటీసులు జారీ చేశారని, ఆ నోటీసుల మేరకు రూ.20 లక్షలతో పాటు 18 శాతం వడ్డీని కూడా బాధ్యుల నుంచి వెంటనే రికవరీ చేయాలని కోరారు. రైతుల సొమ్మును దుర్వినియోగం చేసిన ఛైర్మన్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని అధికారులను డిమాండ్ చేశారు. ఒక్క ఏడాదిలోనే రూ.20 లక్షల మేర అక్రమాలు జరిగాయని ఆరోపణలు వస్తే, మిగిలిన ఆరు సంవత్సరాల వ్యవధిలో ఎంత మేర అవకతవకలు జరిగాయో అనుమానం వ్యక్తమవుతోందన్నారు. ఈ వ్యవహారంలో విచారణ జరగకుండా అధికార పార్టీ నాయకులు, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేల ద్వారా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చారని ఆరోపించారు. అయినప్పటికీ అధికారులు విచారణ పూర్తి చేసి సర్‌చార్జ్ నోటీసులు జారీ చేయడం అభినందనీయమన్నారు. రైతుల సొమ్ముకు లెక్కలు చూపకుండా స్వప్రయోజనాలకు వినియోగించిన వ్యక్తి ఒక్క క్షణం కూడా ఛైర్మన్ పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదన్నారు. 2022 నుంచి ఇప్పటి వం-కు సంఘం లావాదేవీలపై రీ-ఆడిట్ నిర్వహిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని పేర్కొన్నారు. సర్‌చార్జ్ నోటీసులు స్వీకరించకుండా, నోటీసులు జారీ చేసిన అధికారులపైనే స్థానిక ఎమ్మెల్యే ద్వారా ఒత్తిడి తెప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తమ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని కోడి అమరేందర్ యాదవ్ ఆరోపించారు. రైతుల కష్టార్జిత సొమ్మును కాజేసి, మళ్లీ గొప్పలు చెప్పుకోవడం తగదన్నారు. నిజంగా చిత్తశుద్ధి, దమ్ము, ధైర్యం ఉంటే ఛైర్మన్ వెంటనే తన పదవికి రాజీనామా చేసి, వడ్డీతో సహా రైతుల సొమ్మును సంఘంలో జమ చేసి, తాను నిర్దోషినని విచారణ ద్వారా నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. కార్యాలయ సిబ్బందికి ఒక న్యాయం, ఛైర్మన్‌కు మరో న్యాయం ఉండదని, వెంటనే పదవికి రాజీనామా చేసి రికవరీ సొమ్ము చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కందుల కృష్ణార్జునరావు, ఈదరా సత్యనారాయణ, కంచుగట్ల వీరభద్రం, వెన్న అశోక్ కుమార్, నక్కనబోయిన పాపారావు, నేలపట్ల సత్యనారాయణ రెడ్డి, చుంచు రామ్మూర్తి, కంసాని సత్యనారాయణ, శివారపు డాక్టర్ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## సుదర్శన్‌రెడ్డి విగ్రహ ఏర్పాటు చారిత్రాత్మకం: నన్నపనేని నరేందర్



**నర్సంపేట, ఆగస్టు 6(నినాదం):** నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరణలో మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహ ప్రతిష్ఠాపనకు గురువారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావాలని, పేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించి డాక్టర్లుగా ఎదగాలనే లక్ష్యంతో పెద్ది సుదర్శన్ రెడ్డి కృషి చేశారని అన్నారు. నర్సంపేటకు ప్రభుత్వ మెడికల్ కళాశాల రావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, అలాంటి నాయకుడి విగ్రహాన్ని అదే మెడికల్ కళాశాల ముందు ఏర్పాటు చేయడం సముచిత నిర్ణయమని పేర్కొన్నారు. విగ్రహ ఏర్పాటుకు ముందుకు వచ్చిన డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డిని అభినందిస్తూ, ఈ కార్యక్రమం పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలను భావితరాలకు గుర్తు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయిడి రవీందర్ రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణ, నల్లా మనోహర్ రెడ్డి, తక్కులపల్లి రవీందర్‌రావు, నాడేం శాంతికుమార్, వి. శ్రీధర్ రెడ్డి, గోనె యువరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల శ్రీదేవి శ్రీనివాస్, రాయిడి కీర్తి దుష్యంత్, శివరాత్రి స్వామి, బానోతు నవీన్ నాయక్, దొమ్మటి రమ్య--సంతోష్, బుస రజిత, వార్డు అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ నాటిశెట్టి ప్రసాద్, వాసం కరుణతో పాటు పట్టణ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## లిస్ట్-2, లిస్ట్-3 పెండింగ్ ఇళ్ల సమస్యలు వెంటనే పరిష్కరించండి

ఎమ్మెల్యే జారెఆదినారాయణ



**దమ్మపేట, ఆగస్టు 6(నినాదం):** అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ కార్యాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, నిర్మాణాల్లో ఎదురవుతున్న వివిధ రకాల సాంకేతిక, పరిపాలనాపరమైన ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా లిస్ట్-2, లిస్ట్-3 పరిధిలో పెండింగ్‌లో ఉన్న అంశాలపై అధికారులతో వివరంగా చర్చించారు. అర్హులైన ప్రతి పేదవానికి త్వరితగతిన న్యాయం జరిగేలా తగిన పరిష్కారం చూపాలని కోరారు. లబ్ధిదారుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి, ఇళ్ల నిర్మాణాలు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందే వరకు నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పునరుద్ఘాటించారు.

## సుష్మా స్వరాజ్ వర్ధంతి, ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా బీజేపీ నేతల ఘన నివాళులు



**చేవెళ్ల, ఆగస్టు 6 ( నినాదం):** మాజీ కేంద్ర విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ వర్ధంతి, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా చేవెళ్లలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఆచార్య జయశంకర్ సార్ విగ్రహానికి, సుష్మా స్వరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సుష్మా స్వరాజ్ దేశ రాజకీయాల్లో, విదేశాంగ రంగంలో అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ సార్ చేసిన త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దేవర మనీషా అనంత్ రెడ్డి, కరికే మీనాక్షి సత్యనారాయణ, పెద్దోళ్ల దయాకర్, కుంచం శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పత్తి సత్యనారాయణ, అశోక్, పురుషోత్తం రెడ్డి, బండారి చంద్ర శేఖర్ రెడ్డి, గణేష్, శ్రీనివాస్, విశ్వకర్మ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలు

నివాళులర్పించిన పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి



**రామచంద్రపురం, ఆగస్టు 06(నినాదం) :** తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రతీక ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జ యంతి వేడుకలను పటాన్‌చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి బస్ స్టాప్ ప్రాంగణంలో గురు వా రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటా న్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ ఆలోచనలు, త్యాగం, సిద్ధాంతాలు చిరస్మర ణీయమని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన అం దించిన మార్గదర్శకత్వం తెలంగాణ సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, రామ చంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పరమేష్ యాదవ్, ఎల్ఐజి సొసైటీ అధ్యక్షుడు యాదగిరి రెడ్డి, డైరెక్టర్లు లక్ష్మణ్, రాజా లింగం, సా మ్యూల్ జాన్, బీఆర్ఎస్ నాయకులు అజీముద్దీన్, ఐలేష్ యా దవ్, అబ్బు, జకీర్, అరుణ జ్యోతి, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సరిత, రాణి యాదవ్, కళ్యాణి తదితరులు పెద్ద సం ఖ్యలో పాల్గొని జయశంకర్‌కు నివాళులర్పించారు.



శుక్రవారం , తెలంగాణ
7 ఆగస్టు 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం:
### మున్సిపల్ చైర్మన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్



**నర్సంపేట, ఆగస్టు 06(నినాదం):** ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణకు చేసిన సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీ రామానంద్ అన్నారు. పట్టణంలోని మల్లంపల్లి రోడ్డులో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద గురువారం నిర్వహించిన జయంతి కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతపరమైన దిశానిర్దేశం చేస్తూ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రజల్లో బలంగా చాటడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి తన జీవితాన్ని అంకితం చేసి, స్వరాష్ట్ర సాధనకు మార్గం సుగమం చేసిన మహనీయుడిగా జయశంకర్ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీరామోజ్ రోజారాణి, కాంపెల్లి వీణవిజేందర్ రెడ్డి, బీరం భరత్ రెడ్డి, పొన్నాల మనీష్‌ప్రకాష్, బాణాల ప్రసన్న శ్రీనివాస్, దొంగల రజిత సురేష్, మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం, అఖిల భారత విశ్వకర్మ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుదర్శన చారి, గౌరవ అధ్యక్షుడు కేసోజు రావన్న, మొగలోజు కోటి లింగాచారి, శ్రీపెల్లి రవి, భద్రయ్య, రవీందర్, వద్యాలపు నరేష్, కాసుల యుగంధర్, పబోజు సత్యనారాయణ, కాసుల లింగాచారి, దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి
### జయశంకర్ సార్ చూపిన బాటలో నడవాలి: సర్పంచ్ మర్రిసంధ్య



**అశ్వాపురం, ఆగస్టు 6 (నినాదం):** తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి మేధోబలంగా నిలిచిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ మర్రి సంధ్యమల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మర్రి సంధ్యమల్లారెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ కోసం తన కలాన్ని ఆయుధంగా, ఆలోచనను ఉద్యమంగా, జీవితాన్ని అంకితంగా మార్చుకున్న మహోన్నతుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్" అని కొనియాడారు. తెలంగాణ అనేది కేవలం ఒక భూభాగం కాదని, అది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు జయశంకర్ సార్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల హక్కులు, స్వాభిమానం, అభివృద్ధి కోసం జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్ అని అన్నారు. ఆయన చూపిన సిద్ధాంతాలు, విలువలు, ఆలోచనలు భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన మేధోబలం, దూరదృష్టి, త్యాగం, అంకితభావం చిరస్మరణీయమని కొనియాడారు. ప్రతి తెలంగాణ బిడ్డ జయశంకర్ సార్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంధ్య, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ వేడుకల్లో వెల్లివిరిసిన గిరిజన సంస్కృతి
### నందిగామలో ఘనంగా ఉత్సవాలు..
### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సర్పంచ్ భూక్యభాస్కర్ నాయక్.



**నల్లబెల్లి, ఆగస్టు 6 (నినాదం):** లంబాడీల ఆరాధ్య దైవమైన తీజ్ పండుగ వేడుకలు నల్లబెల్లి మండలంలోని నందిగామ గ్రామంలో గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో గిరిజన యువతులు, మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి పండుగనుకన్నులపండువగా జరుపుకున్నారు. వేడుకలకు గ్రామ సర్పంచ్ భూక్య భాస్కర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై తీజ్ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తీజ్ పండుగ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలందరూఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ గిరిజన మహిళలు, యువతులు ఈ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని తెలిపారు. గిరిజనుల ఆచార వ్యవహారాలు, సాంస్కృతిక వారసత్వాన్నిభావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఉత్సవాల్లో కుల పెద్ద గుగులోతు బిక్షపతి, పూజారి భూక్య రాజు, కార్యదర్శి ఇస్లావత్ శంకర్, భూక్య చెవుల నాయక్, తేజావత్ సమ్మయ్య నాయక్, పోరిక హనుము, గుగులోతు బాలరాజు, భూక్య తేలు నాయక్, భూక్య సీతారాం, గుగులోతు రఫీదు నాయక్, పోరిక సమ్మయ్య, ఇస్లావత్ రమేష్, భూక్య మధుకర్, గుగులోతు విజేందర్, ఇస్లావత్ రాజకుమార్, అంగోతు రాజు, మాజీ ఎంపీటీసీ గుగులోతు సారయ్య, గుగులోతు రఘుతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన పెద్దలు, యువతులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామమంతా తీజ్ పాటలు, సంప్రదాయ నృత్యాలతో పండుగ వాతావరణం నెలకొంది.

## ప్రజా యుద్ధ నూక గద్దర్ మూడవ వర్ధంతి వేడుకలు



**అల్వాల్, ఆగస్టు 6( నినాదం):** ఓల్డ్ ఆల్వాల్ అంబేద్కర్ నగర్లో తెలంగాణ అంబేద్కర్ యువ జన సంఘం మరియు గద్దర్ అభిమానుల సంఘం ఆధ్వర్యం లో ప్రజా యుద్ధ నౌక గద్దర్ మూడవ వర్ధంతి సందర్భంగా ముఖ్య అతిథిగా తెలంగాణ సాంస్కృతిక సంఘ చైర్మన్ గద్దర్ వెన్నెల హాజరైనారు సహజ విప్లవ కవి తెలంగాణ రాష్ట్ర సాధ నలో తన ఆటపాటలతో తెలంగాణ రావడానికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎల్ యాదగిరి, రాజయ్య, యాదలయ్య, నాగమయ్య డప్పు ఆనంద్ ఎల్లమయ్యా చందర్ పర్వతాలు సంపత్ సిద్దయ్య నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు

# నాగేంద్రుడి సాక్షిగా నరక ప్రయాణం..!

### పాలకులు-అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం..!
### పామాయిల్ ఫ్యాక్టరీ లోడు వాహనాలతో నిత్యం ముప్పు...!
### దమ్మపేట నుండి అప్పారావుపేట రోడ్డు పరిస్థితి..
### పెను ప్రమాదానికి ముందే అధికారులు స్పందించాలి..!

**దమ్మపేట, ఆగస్టు 6(నినాదం):** మండల కేంద్రంలోని దమ్మపేట నుండి అప్పారావుపేట గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ప్రయాణికులకు శాపంగా మారింది. నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే ఈ మార్గంలో ప్రయాణించాలంటేనే వాహనదారులు, పాదచారులు వణికిపోతున్నారు. ఈ రోడ్డులో ఉన్న ప్రమాదకరమైన మూలమలుపు వద్ద, నాగేంద్ర స్వామి గుడి ప్రక్కన రోడ్డు పూర్తిగా ధ్వంసమై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. కొద్దిపాటి వర్షం పడినా ఈ గుంతల్లో నీరు నిలిచి, ఆ ప్రదేశం అంతా బురదమయంగా మారిపోతోంది. నిత్యం ఈ దారి గుండా వెళ్లే వారు నరకయాతన అనుభవిస్తున్నారు.



**పామాయిల్ ఫ్యాక్టరీ వాహనాలతో తీవ్ర ముప్పు!**

అప్పారావుపేట లో పామాయిల్ ఫ్యాక్టరీ ఉండటంతో.. చుట్టుపక్కల గ్రామాల నుండి నిత్యం వందలాది ట్రాక్టర్లు, లారీలు భారీగా పామాయిల్ గెలల లోడుతో ఈ మార్గం గుండానే ప్రయాణిస్తాయి. ఇప్పటికే ఇరుకైన మూలమలుపు కావడం, దానికి తోడు రోడ్డుపై భారీ గుంతలు, మోకాటి లోతు బురద ఉండటంతో ఇక్కడ ప్రయాణం అత్యంత ప్రమాదకరంగా మారింది. భారీ లోడుతో వచ్చే ట్రాక్టర్లు ఈ బురద గుంతల్లో చిక్కుకుపోయి, ఎక్కడ పల్టీ కొడతాయోనని వెనుక వచ్చే ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు భారీ వాహనాలు, మరోవైపు బురద రోడ్డుతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ తరచూ స్తంభించిపోతోంది.

జారిపడుతున్న పాదచారులు.. మహిళలు, వృద్ధుల అవస్థలుకేవలం వాహనదారులే కాకుండా, రోడ్డు పక్కన నడిచే పాదచారులు సైతం ఈ బురద కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతల్లో నీరుండటం వల్ల లోతు తెలియక వాహనాలు వేగంగా వెళ్లినప్పుడు ఆ బురద నీరు పాదచారులపై పడుతోంది. అంతేకాకుండా, బురదలో కాళ్లు జారి ఇప్పటికే పలువురు మహిళలు, వృద్ధులు, పాఠశాల విద్యార్థులు కిందపడి గాయాలపాలైన సంఘటనలు కూడా ఉన్నాయి. రాత్రి వేళల్లో ఇక్కడ కనీస లైటింగ్ లేకపోవడంతో పరిస్థితి మరింత ఘోరంగా మారుతోంది.

**పాలకుల నిర్లక్ష్యంపై ప్రజా ఆగ్రహం..!**

ఈ రోడ్డు దుస్థితిపై స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం అధికారులు, ప్రజాప్రతినిధులు ఇటుగానే వెళ్తున్నా, కంటిముందు కనిపిస్తున్న సమస్యను పట్టించుకోకపోవడంపై మండిపడుతున్నారు. ఓట్లు వేయించుకుని గెలిచిన నాయకులు.. సమస్యల పరిష్కారంలో మాత్రం వెనకడుగు వేస్తున్నారని స్థానికులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి, అమాయకుల ప్రాణాలు పోయాక గానీ అధికారులకు కళ్లు తెరుచుకోవా? అని ప్రశ్నిస్తున్నారు.

**అధికారులు, స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు, స్పందించాలి:**

ఇకనైనా కాలయాపన చేయకుండా, సంబంధిత అధికారులు, స్థానిక ఎమ్మెల్యే గారు ప్రత్యేక చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు. పెద్ద ప్రమాదం జరగక ముందే యుద్ధప్రాతిపదికన స్పందించి, నాగేంద్ర స్వామి గుడి మలుపు వద్ద ఉన్న గుంతలను పూడ్చి, రోడ్డుకు శాశ్వత మరమ్మతులు చేపట్టి తమ ప్రాణాలను కాపాడాలని దమ్మపేట, అప్పారావుపేట గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.ఖ





## ఆర్టీసీ బస్ భవన్‌లో ప్రొఫెసర్ జయశంకర్ 93వ జయంతి వేడుకలు
### జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఈడి లు వెంకన్న, రాజశేఖర్







**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 6 (నినాదం):** ఇది ఆర్టీసీ బస్ భవన్ సంబందించిన వార్త ఫోటోలు తప్పక వాడు కోగలగలరు. తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ 93వ జయంతి వేడుకలు గురువారం టీజీఎస్ ఆర్టీసీ బస్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు (ఈడీలు) సిహెచ్. వెంకన్న, ఎం. రాజశేఖర్‌లు పాల్గొని, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈడీలు మాట్లాడుతూ ఆరు దశాబ్దాల పాటు సాగిన తెలంగాణ ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ చుక్కానిలా నిలిచారని కొనియాడారు. తెలంగాణ వాదాన్ని, ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పిన మహాజ్ఞాని ఆయన అని స్మరించుకున్నారు. తెలంగాణ అస్తిత్వం, ప్రజల స్వాభిమానం, సమాన హక్కులు, సామాజిక న్యాయ సాధన కోసం జయశంకర్ తన జీవితాంతం నిరంతరం కృషి చేశారని శ్లాఘించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన అందించిన సేవలు అమూల్యమైనవని, ఉద్యమ సమయంలో ఆయన మార్గదర్శనం ఎంతో కీలకమైనదని స్పష్టం చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున కొనసాగుతున్న సమయంలో 2011లో ఆయన తుదిశ్వాస విడవడం తీవ్ర బాధాకరమని ఈడీలు వెంకన్న, రాజశేఖర్ లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ ఆర్టీసీ ఫైనాన్షియల్ అడ్వైజర్ విజయపుష్ప, జాయింట్ డైరెక్టర్ (జేడీ) నర్మద, సీపీఎం ఉషాదేవి, సీటీఎం శ్రీదేవి, సీసీఓఎస్ ప్రభులత, సీఎంఈ జానీరెడ్డిలతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని దివంగత ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులర్పించారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు



**ఆమనగల్లు, ఆగస్టు 06(నినాదం):** ఆమనగల్లు మండల పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అవ్వారి శివలింగం, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, తెలంగాణ ఉద్యమకారులు పరమేష్, కొనాపూర్ వెంకటేష్,



కాలే మల్లయ్య, అలీం, నాజర్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

**తహసీల్దార్. కార్యాలయంలో.....**

ఆమనగల్లు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాధనలో జయశంకర్ చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వినోద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్, ఏఎస్ఓ శివ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ నర్సింగ్ యాదవ్, గ్రామ పరిపాలన అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలతో ప్రజా విశ్వాస పోలీసింగ్ అందించాలి: ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డిప్రతినిధి, ఆగస్టు 6(నినాదం):** ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సిద్ధాంతకర్తగా జయశంకర్ సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ ఆవశ్యకతను దేశ విదేశాల్లో చాటి చెబుతూ ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమై, స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. జయశంకర్ సార్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన, ప్రజా విశ్వాసాన్ని పెంపొందించే పోలీసింగ్ అందించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కే. నరసింహారెడ్డి, డీఎస్పీ గట్టు మల్లు, సీఐ సంపత్, ఆర్ఐలు సంతోష్ కుమార్, నవీన్ కుమార్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, మినిస్టీరియల్ సిబ్బంది, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## స్వరాష్ట్ర సాధనలో సార్ పాత్ర అమోఘం



**కొడంగల్, ఆగస్టు 06(నినాదం):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ పాత్ర అమోఘమని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు ఎర్రన్ పల్లి శ్రీనివాస్, ఉద్యమ కారుడు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మాసాని వెంకటయ్య, మాజీ కౌన్సిలర్ ఆర్. మధుసూదన్ యాదవ్ లు అన్నారు. జయశంకర్ సారు జయంతి సందర్భంగా కొడంగల్ లోని అంబేద్కర్ కూడలిలో జయశంకర్ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే ధ్యేయంగా కార్యాచరణ రూపొందించి, ప్రజలను మమేకం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆంధ్ర వలసవాదుల పాలనలో తెలంగాణ కు జరుగుతున్న అన్యాయాన్ని కూలంకషంగా వివరించి, ప్రాంతీయ వాదాన్ని లేవనెత్తిన ధైర్యశాలి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఒకవైపు ఉద్యమం, మరోవైపు రాజకీయ వత్తిడి తో సాధ్యమైతదనీ భావించి ఆదిశగా అందరినీ సంఘటితం చేయడంతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందన్నారు. ఏర్పడిన తెలంగాణ లో ఇప్పటికీ పూర్తి స్థాయిలో నిధులు, నీళ్లు నియామకాలు పూర్తి స్థాయిలో అందలేదని, నీళ్లు, నిధులు, నియామకాలు అందరికీ అందినప్పుడే జయశంకర్ సార్ కలలు సాకారమవుతాయనీ, దానికి విద్యావంతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు ఎప్పటికప్పుడు తమ గళం విప్పాలని సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఆర్. వాణిశ్రీ, తెలంగాణ ఉద్యమ కారుడు, కళాకారుడు చెవిటి శ్రీనివాస్, కిషన్ నాయక్, చాకలి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 10న జరిగే జైల్ భరోను జయప్రదం చేయండి
### రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్




**కొడంగల్, ఆగస్టు 06(నినాదం):** అధికార కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయడాన్ని నిరసిస్తూ, రైతు సంఘం, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 10న దేశ వ్యాప్తంగా జైల్ భరో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ తెలిపారు. గురువారం కోడంగల్ పట్టణంలో విలేకరులతో మాట్లాడుతు ప్రధానంగా నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికులకు నష్టం కలిగించే విధంగా 8 గంటల పనిని 12 గంటల వరకు పెంచుకునేందుకు యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛనివ్వడంతో ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం స్థానంలో విబిజి రాంజీ పథకం తీసుకొచ్చి ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచారన్నారు. రైతులకు నష్టం కలిగించే విధంగా నూతన విద్యుత్ చట్టం, విత్తన సవరణ చట్టం తీసుకొచ్చారని దీనివల్ల రైతులకే కాకుండా వినియోగదారులకు కూడా నష్టం కలుగుతుందని తెలిపారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున జైల్ బరో నిరసన ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## శిథిలావస్థకు చేరుకొంటున్న రైతు వేదిక
### కాంట్రాక్టర్ నాణ్యత లోపానికి పరాకాష్ట
### చూసి చూడనట్టు వెళుతున్న అధికారులు




**చేర్యాల, ఆగస్టు 6 ( నినాదం):** గత తెలంగాణ ప్రభుత్వం రైతుల ఒకే చోట చేరి వ్యవసాయంపై చర్చించుకోవడానికి రైతులు వేదిక ఏర్పాటు చేసింది ప్రభుత్వ పథకాలు పొందడానికి మరియు విత్తనాలు ఎరువుల సమాచారాన్ని రైతులు తెలుసుకోవడానికి 5000 ఎకరాలకు ఒక క్లాస్టర్ గా గుర్తించి ఒక్కొక్కరైతు వేదికలకు 22 లక్షలు వేచించి రైతు వేదిక భవనం నిర్మించారు చేర్యాల పట్టణంలో ఉన్నరైతు వేదిక నిర్మాణంలో నాణ్యత లోపం వల్ల కట్టి ఐదు సంవత్సరాలు కాకముందే రైతు వేదిక లోపల బండలు శిథిలమవుతున్నాయి రైతు వేదిక చుట్టూ ఉన్న వరండా పగుళ్లు ఏర్పడి ఎక్కడికి అక్కడ పగుళ్లు ఏర్పడినాయి రాను రాను ఈ రైతు వేదిక రైతులకు పనికిరాకుండా పోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు ఈ రైతు వేదికలో రైతుల సమావేశాలే కాకుండా ప్రభుత్వ కార్యక్రమాలు జరుపుతుంటారు అధికారులు వచ్చిన చూసి చూడనట్టుగా వెళ్తున్నారు పూర్తిగా పనికి రాకుండా పోయేదాకా బాగు చేయరా అని ప్రజలు ఆవేదన చెందుతున్నారు ఈ రైతు వేదికపై అధికారులు దృష్టి పెట్టి బాగు చేయాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత...
## ప్రొఫెసర్ జయశంకర్
### జవహర్ నగర్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్.



**జవహర్ నగర్, ఆగస్టు 6 (నినాదం):** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయ శంకర్ సారేనని జవహర్‌నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్‌లో బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ వచ్చి దశాబ్దం పైన అవుతున్నా తెలంగాణ స్ఫూర్తి ప్రదాత తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం ట్యాంక్ బండ్ పై పెట్టకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. తెలంగాణలో ఇప్పటికీ ఆంధ్ర అమరవీరుల కవుల విగ్రహాలు ఉన్నాయి కానీ జయశంకర్ సార్ విగ్రహం లేకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణలో ఉన్నటువంటి మహనీయుల విగ్రహాలను ట్యాంక్ బండ్ పై పెట్టాలని పెట్టని ఎడల బీసీల విశ్వరూపాన్ని ప్రభుత్వం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ గౌరవ సలహాదారు మండల సురేందర్, బీసీ ఉపాధ్యక్షులు మారోజు రమేష్ బాబు, రాజు యాదవ్, కార్యదర్శి దుర్గేష్, గాలయ్య ,ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు బాచుపల్లి రమేష్ చారి, మారోజు సోమాచారి, రాం బ్రహ్మాచారి, వడ్ల యాదగిరి ఆకునూరు నగేష్, శివ చారి, నరసింహ రమేష్ సత్యం చారి తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


### గ్రామాభివృద్ధికి అధికారులు
## సమన్వయంతో పనిచేయాలి
### -మౌలిక సదుపాయాపై ప్రత్యేక దృష్టి సారించాలి



**వేములపల్లి, ఆగస్టు 6 (నినాదం):**
గ్రామపంచాయతీలు సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే వివిధ శాఖల అధికారులు పరస్పర సమ న్వయం తో బాధ్యతాయుతంగా పనిచేయాల ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. వేములపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామపంచాయతీ అభివృద్ధి, సామర్థ్య వృద్ధి కార్యక్రమంపై నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సమీక్షా సమావేశంలో ఆయన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి హాజరై మాట్లాడారు. గ్రామపం చాయతీలు గ్రామీణ పురోగతికి మూలస్తం భాలుగా నిలుస్తాయని తెలిపారు. ప్రతీ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్య నిర్వహణ, సురక్షిత తాగునీటి సరఫరా, వీధి దీపాల సక్రమ నిర్వహణ, పచ్చదనం పెంపునకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు సమర్థవంతంగా చేరువ చేయడంతో పాటు పంచాయతీల పరిపాలనా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో గుర్తించి వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతీ గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని దిశా నిర్దేశం చేశారు.

## ఘనంగా జయశంకర్ 92వ జయంతి
### - కలెక్టర్ స్నేహ శబరిష్



**డోర్నకల్ /మరిపెడ (నినాదం ):**
ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను భావితరాలకు చాటాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పిలుపునిచ్చారు. గురు వారం,జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకల్లో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని, జయ శంకర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, ప్రత్యేక సిద్ధాంతకర్తగా మేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు, భావజాలం నేటి యువతరానికి, రాబోయే తరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారిని నాగలక్ష్మి, జిల్లా అధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, విజయ్ చంద్ర, శ్రీనివాసరావు, శ్రీమన్నారాయణ రెడ్డి, మరియన్నా, జ్యోతి, విజయ నిర్మల, విజయ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, కలెక్టరేట్ మరియు బిసి సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జయశంకర్ జయంతి వేడుకలు..
## ఘనంగా స్కూల్ లీడర్ ఎన్నికలు



**రేవల్లి, ఆగస్టు 6 (నినాదం ) :**
రేవల్లి మండల పరిధిలోని నాగపూర్ గ్రామ స్థానిక శ్రీ వివేకానంద విద్యా నికేతన్ పాఠశాలలో ప్రొఫెసర్ జ యశంకర్ జయంతి వేడుకలతో పాటు స్కూల్ లీడర్ ఎన్నికలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆశయాలు, జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించి, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించేందుకు నిర్వహించిన స్కూల్ లీడర్ ఎన్నికల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కౌంటింగ్ అనంతరం ఐదో తరగతి విద్యార్థిని జి. నక్షత్ర 12 ఓట్ల మెజారిటీతో స్కూల్ ఫస్ట్ లీడర్‌గా విజయం సాధించగా, అదే తరగతికి చెందిన గోవర్ధన్ సెకండ్ లీడర్‌గా ఎంపికయ్యాడు. విజేతలను పాఠశాల చైర్మన్ జి. శ్యామ్ సుందరాచారి, కరస్పాండెంట్ జి. ప్రియాంక, ప్రిన్సిపల్ వై. మల్లేష్తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజ సేవ అలవర్చుకోవాలి
### -పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




**తొర్రూరు, (నినాదం) :**
విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకో వాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశ స్విని రెడ్డి తెలిపారు. డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో 25 మంది విద్యార్థులతోలిటిల్ ఫ్లవర్ సోల్జర్స్ టీమ్ ను ఏర్పాటు చేశారు. ప్రకృతి విపత్తులు, అగ్ని ప్రమాదాలు, తుఫాన్లు, వ్యాధుల సంక్రమణతో ప్రజలుఇబ్బందు లు పడ్డ తరుణంలో సోల్జర్స్ టీం ప్రజలకు అండగా నిలిచే సదుద్దేశంతోలిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి,యాజమాన్యం విద్యార్థులతో సోల్జర్స్ టీమ్ ను ఏర్పాటు చేసింది. ముఖ్యఅతిథిగా హాజరైన పాలకుర్తి ఎమ్మెల్యే సోల్జర్ టీమ్ తో ప్రమాణస్వీకారంచేయించి విపత్కర సమయా ల్లో ఫోన్ చేయాల్సిన నంబర్ 9100100488 నుఆవిష్కరించారు. పాఠశాల కరస్పాండెం ట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు సమాజహిత కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అవసరమని తెలిపారు. ఆ దిశగా పాఠశాలల యాజమాన్యాలు,తల్లిదండ్రులు ప్రోత్సహించాల న్నారు. నేటి తరంలో మానవత్వ విలువలు తగ్గుతున్నాయని, సంతానానికి విద్య తోపాటు విలువలు, సేవా దృక్పథం అలవడేలా తల్లిదండ్రులు కృషి చేయాల న్నారు. లిటిల్ ఫ్లవర్ పాఠశాల యాజమాన్యం విద్యార్థులనుసోల్జర్స్ టీమ్ గా ఏర్పాటు చేసి వారికి శిక్షణ అందించడం గర్వకారణమనితెలిపారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో పాఠశాలల్లోసోల్జర్స్ టీమ్ ఏర్పా టు చేసి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగాఉందన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమరజిని రాజశేఖర్, ఎస్సై తోట మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడుమోత్కూరి రవీంద్ర చారి, పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్,ఎంఈఓ మహంకాళిబుచ్చ య్య, వైద్యుడు డాక్టర్ అలువాల విజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులుజాటోత్ హమ్యా నాయక్,మేకల కుమార్, గంజి విజయపాల్ రెడ్డి,మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, వికాస్,అభ్యాస్ పాఠశాలలకరస్పాం డెంట్ లు తాళ్లపల్లి రమేష్, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిల్వ సదుపాయాలతో రైతులకు అండ

### -ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**వేములపల్లి, ఆగస్టు 6 (నినాదం):**
పంటను పండించడం ఎంత ముఖ్యమో, అదే స్థాయిలో సురక్షితంగా నిల్వ చేసు కునే సౌకర్యాలు కూడా రైతుకు అవసరమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం వేములపల్లి మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన ఫుడ్ స్టోరేజ్ గోదాం నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించా రు. నిల్వ సదుపాయాలతో రైతుకు అండగా నిలిచే ఈ గోదాం నిర్మాణం పూర్తయితే మం డల రైతాంగానికి దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన అనంతరం గోదాం నిర్మాణ ప్రాధాన్యంపై మాట్లాడారు. వ్యవసాయంపై ఆధారపడిన వేములపల్లి ప్రాంత రైతులకు ఈ ఫుడ్ స్టోరేజ్ గోదాం ఎంతో ఉపయోగక రంగా మారుతుందని తెలిపారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని శాస్త్రీయ పద్ధ తుల్లో భద్రపరచుకునే అవకాశం కలగడం తో నాణ్యతను కాపాడుకోవడంతో పాటు మార్కెట్ పరిస్థితులను బట్టి సరైన సమయం లో విక్ర యించే వెసులుబాటు లభిస్తుందని చెప్పారు. నిల్వ సదుపాయాల లేమితో రైతులు తక్కువ ధరలకు ధాన్యాన్ని విక్రయిం చాల్సిన పరిస్థితు లు తగ్గుతాయని, గోదాం అందుబాటు లోకి వస్తే దళారులపై ఆధార పడే అవసరం కూడా తగ్గుతుందని అన్నా రు. రైతు ఆదాయా న్ని పెంచే ప్రతి కార్యక్రమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, వ్యవసాయ మౌలిక వసతుల కల్పనలో భాగంగానే ఈ గోదాం నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, పనులను వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులో రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత శాఖల అధికా రులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. రైతు ప్రయోజనాలకు ఉపయోగపడే ప్రతి అభివృద్ధి కార్యక్రమం సమయానికి పూర్తయ్యేలా నిరం తర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. సర్పంచ్, మండల ప్రజాప్రతి నిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుతో బంగారు భవిష్యత్తు

- కొలనుపాకలో ఆయిల్ ఫామ్ తోటను సందర్శించిన వ్యవసాయ అధికారులు
- రైతులు ప్రభుత్వ రాయితీలను వినియోగించుకోవాలి

**ఆలేరు, ఆగస్టు 6(నినాదం):**
ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించడంలో భాగంగా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నరైతు సొంటెం సోములు, బుజ్జమ్మ, నిర్మల, కల్పనల వ్యవసాయ క్షేత్రాన్ని మండల వ్యవసాయ అధికారులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి ఆయిల్ ఫామ్ తోటను పరిశీలించి, పండిన గెలలను కోయించారు. పంట సాగు విధానం, నిర్వహణ, దిగుబడులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ ఫామ్ సాగును పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని సూచించారు. ఆయిల్ ఫామ్ దీర్ఘకాలిక ఆదాయం అందించే లాభదాయకమైన పంట అని పేర్కొన్నారు. ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ ఫామ్‌కు కోతుల బెడద, అడవి పందుల వల్ల



నష్టం, వడగండ్ల వాన ప్రభావం చాలా తక్కువగా ఉంటుందని చెప్పారు. మొక్కలను మొదటి మూడు సంవత్సరాలు శ్రద్ధగా సంరక్షిస్తే మూడో సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమై సుమారు 30 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం అందుతుందని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా ఆర్థిక భరోసా కల్పించే పంటగా మారుతోందని, నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో ఈ పంటను సాగు చేయడం ద్వారా మంచి లాభాలు పొందవచ్చని రైతులకు సూచించారు. ఈ క్షేత్ర సందర్శనలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైసయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు వీరమల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రేచింతలలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**అమరచింత, ఆగస్టు 6, (నినాదం):**
ఆర్థిక అక్షరాస్యత పై ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కోఆర్డినేటర్ శేఖర్ రెడ్డి అన్నారు. సొసైటీ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలంలోని రేచింతల గ్రామంలో గురువారం ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా గ్రామ ప్రజల ఉద్దేశించి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు క్రాప్ లోను తీసుకునే వారందరూ దళారులను సంప్రదించవద్దని నేరుగా బ్యాంకర్స్ వద్దనే కలవాలని సూచించడం జరిగింది. అలాగే సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలే సైబర్ నేరగాలను మోసగించేలా అంత జ్ఞానాన్ని పెంపొందించుకో వాలని సూచించడం జరిగింది . ఇది ప్రతి ఒక్కరు అవగాహన ఉన్నప్పుడే ఈ సైబర్ నేరాలను నియంత్రించవచ్చని సూచించడం జరిగింది . ఇది ఒక వ్యవస్థతోను ఒక సాంకేతిక విప్లవంతో దీన్ని అంతకుముందించలేం కాబట్టి ప్రజలందరూ సైబర్ నెరాల పట్ల అవగాహన పెంచుకొని ఈ సైబర్ నేరాగాలని ఉక్కుపాదంతో అనచి వేయాలని సూచించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్



శేఖర్ రెడ్డి కౌన్సిలర్ మస్తానయ్య బీచ్పల్లి సర్పంచ్ శ్రావణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజు రియింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

- ప్రభుత్వ వైఖరితో నష్టపోతున్న విద్యార్థులు
- బిజెపి పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి

**మహదేవపూర్ ఆగస్టు 6, (నినాదం):**
విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెద్దపెల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలనురాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నారాయణరెడ్డి తో కలిసి సందర్శించి విద్యార్థులను స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ల గురించి అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బాధ్యతను మరిచిన రాష్ట్ర ప్రభుత్వం 40 విద్యార్థుల భవిష్యత్తును ఆగమ్య గోచరంగా చేసిందని ఆయన ఆరోపించారు. పేద కుటుంబాల పిల్లలు బకాయిలు చెల్లించలేక సర్టిఫికెట్లు తెచ్చుకోలేకపోతున్నారని వారు ఉద్యోగాలు ఉన్నత చదువులకు దూరం అవుతున్న తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్ అందే వరకు



ఫీజుల బకాయి బిజెపి లాడాయి కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్, మాజీ అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, ఓబిసి మండల అధ్యక్షుడు సాగర్ల రవీందర్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు బల్ల శ్రావణ్, లింగంపల్లి వంశీ, పూర్ణచందర్, జోగేష్, ఐలయ్య, వెంకట సాయి, రాకేష్, పోచం తో పాటు పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు

### కాటారం డిఎస్పి సూర్యనారాయణ

**మహాదేవపూర్ ఆగస్టు 6, (నినాదం);**
అరైవ్ అలైవ్ రహదారి భద్రత కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో కాటారం డిఎస్పి సూర్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో వాహన పత్రాలు సరిగ్గా లేని 9 ద్విచక్ర వాహనా లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహన పత్రాలు సరిగ్గా ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. రహదారి భద్రతను పాటిస్తూ వాహనాల నడిపి మీ కుటుంబ సభ్యులకు కోసం సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని ఆయన



సూచించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు సాంబమూర్తి, రమేష్, ఎం వి ఐ సుందర్‌శ్రీ లాల్ తో పాటు పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## తలుపునూరుకు బస్సు సౌకర్యం
### -గ్రామస్తుల హర్షం



**రేవల్లి, ఆగస్టు 6 (నినాదం):**
రేవల్లి మండలంలోని తలుపునూరు గ్రామ ప్రజల చిరకాల సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామం నుంచి వనపర్తి జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన ఎమ్మెల్యే ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వనపర్తి నుంచి తలుపునూరుకు బస్సు సౌకర్యం కల్పించారు. త్వరలోనే తలుపునూరు నుంచి రేవల్లి మండల కేంద్రానికి కూడా బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని ఉమ్మడి గోపాల్పేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కే వెంకటేష్ తెలిపారు. గురువారం గ్రామానికి బస్సు రావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ బొడ్రాయి వద్ద బస్సును అలంకరించి ప్రారంభించారు. తమ సమస్యను అర్థం చేసుకుని అడిగిన వెంటనే బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి చైర్మన్ ఎక్కే వెంకటేష్, సర్పంచ్ గౌండ్ల పావని, ఉపసర్పంచ్ మల్లేష్, వార్డు సభ్యులు రవి, జలీల్, షబ్బీర్, చాంద్ పాషా, కాంగ్రెస్ నాయకులు నరసింహ, యాదయ్య, పెద్ద కురుమతి రెడ్డి, తిరుపతయ్య, బాలయ్య, కృష్ణ, శ్రీను తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జావలిన్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని



**మహదేవపూర్ ఆగస్టు 6, (నినాదం):**
జయశంకర్ భూపాల పల్లి జిల్లా మహదేవ పూర్ జిల్లా పరిషత్ బాలి కల పాఠ శాలలో విద్యన భ్యసిస్తున్న పెద్ది అంజలి రాష్ట్రస్థాయి జావలిన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నేడు తెలంగాణ స్టేట్ 5 వ జావలిన్ డే సెలబ్రేషన్ లో భాగంగా హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటుందని ఆయన వివరించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని పిడి పూర్ణి మతో కలిసి అభినందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు పాఠశాలలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యమిస్తు న్నామని అన్నారు. ప్రతి సంవత్సరం పాఠశాల నుండి విద్యార్థులు రాష్ట్ర స్థాయి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షనీయమన్నారు. రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో ఎన్నిక కావడానికి పూర్తిస్థాయిలో క్రీడల పట్ల ఆసక్తిని చూపిస్తూ విద్యార్థులను క్రీడల్లో ముందుకు సాగిస్తున్న పీడీ పూర్ణిమను ఆయన అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎన్నిక కావాలన్నారు.

## చేనేత కార్మికులకు ఎలక్ట్రానిక్ జాకాట్లు మంజూరు



**అమరచింత, ఆగస్టు 6, (నినాదం):**
చేనేత దినోత్సవ సందర్భంగా అమరచింత కు చెందిన 11 మంది చేనేత కార్మికులకు మంది వీవర్ సర్వీస్ సెంటర్ ఎలక్ట్రానిక్ జాకాట్లు మంజూరు చేసినట్లు అమరచింత చేనేత హ్యాండ్లూ మ్ వీవర్స్ సొసైటీ సిఈవో శేఖర్ తెలిపారు. ఎలక్ట్రానిక్ జాకాట్లను వారి మగ్గాలకు అమర్చినట్లు అలాగే వీరి అందరికీ ప్రశంస పత్రాలు రివర్స్ సర్వీస్ సెంటర్ ద్వారా అందజేశామని తెలిపారు. ఈ ఎలక్ట్రానిక్ జకాట్ల నుండి ప్రతి చీరకు డిజైన్స్ మార్చుకోవచ్చు దీనివలన గతంలో కార్డ్స్ ఖర్చు ఎక్కువగా ఉండేది. ఇప్పుడు ఈ ఎలక్ట్రానిక్ జకాట్ల వల్ల రకరకాల డిజైన్లు చేసుకొనుటకు అవకాశం ఉందన్నారు. ఎలక్ట్రానిక్ జకాట్లు మంజూరు చేసిన వీవర్ సర్వీస్ సెంటర్ చేనేత కార్మికులు అందరి తరపున కృతజ్ఞతలు తెలిపామని శేఖర్ అన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, గద్దర్ వర్ధంతి స్మరణ సభ



**తొర్రూరు, నినాదం :**

తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఎకనామిక్స్ విభాగం ఆధ్వర్యంలో,ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాములు అధ్యక్షతన ప్రొఫెసర్ జయశంకర్ జయంతిమరియు ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా స్మరణ సభనిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాములు మొదటగా వారిచిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ, తెలంగాణభావజాల వ్యాప్తికి, స్వరాష్ట్ర కాంక్షకు దిశానిర్దేశం చేసిన మహనీయుడుప్రొఫెసర్ జయశంకర్ అని, తన పాటలతో తెలంగాణ ఉద్యమంలో ప్రజా చైతన్యం నింపినప్రజా గాయకుడు గద్దర్ అని కొనియాడుతూ విద్యార్థులు వీరి ఆశయాలను ఆదర్శంగాతీసుకోవాలని సూచించారు. తదనంతరం ఎకనామిక్స్ విభాగధిపతి డాక్టర్ వాల్యలూణావత్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే తెలంగాణ రాష్ట్ర సాధన కోసంజయశంకర్ సార్ చేసిన కృషిని, సిద్ధాంతకర్తగా మలిదశ ఉద్యమంలో ఆయన పోషించినకీలక పాత్రను, అలాగే సామాజిక న్యాయం కోసం గద్దర్ చేసిన సేవలను, ప్రజలకోసం ఆయన పడిన తపనను వివరిస్తూ ఈ తరానికి వారి పోరాట స్ఫూర్తి ఎంతోఅవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, అంజుమ్ ఆరా, శాంతి కుమార్, పార్వతి, సుజాత, రజిత, దుర్గాభవాని, ఇతర అధ్యాపక-అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ సంస్థలకి వాతస్తూ పలుకుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం

**-విదేశీ కంపెనీలకి తాకట్టు పెడుతున్న వ్యవసాయం**

**-10న జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి**

**-రౌండ్ టేబుల్ సమావేశంలో కార్మిక సంఘాల నాయకుల పిలుపు**



**అమరచింత, ఆగస్టు 6, (నినాదం):**
వనపర్తి జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయం భవన్ లో సిఐటియు, టి యు సి ఐ, ఏఐటీయూసీ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ప్రగతి శిలా రైతు సంఘం, ఆధ్వర్యంలో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ ఎన్ రమేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి మండ్ల రాజు, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ,తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దొడ్ల బాల్ రెడ్డి, పరమేశ్వరచారి,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నా అజయ్, మేకల ఆంజనేయులు, ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య మాట్లాడుతూ ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఈనెల 10న వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. 29 లేబర్ చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి ఏప్రిల్ ఒకటి నుంచి దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్నారు , 8 గంటల పని దినాన్ని రద్దు చేస్తూ 12 గంటలకు పని దినాన్ని తీసుకురావడం, కార్మికులకు తీరని నష్టం చేసే విధంగా ఉన్నాయని వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసి 29 కార్మిక చట్టాలని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. దేశంలో నిరుపేదలకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టాన్ని తీసివేసి వీబీ రాంజీ పేరుతో ఉపాధి హామీని నీరుగార్చే విధంగా రాష్ట్రం వాటా 40% ఇస్తే కేంద్రం వాట 60% జమ చేస్తామని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని గత ప్రభుత్వాలు 90% కేంద్రం నుంచి నిధులు ఇచ్చే వాళ్ళని వెంటనే విబి రాంజీ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు ఎంఎస్పి చట్టాన్ని అమలు చేయాలని గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. భారతదేశానికి స్వతంత్రం రాకముందు ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమని రగిలించి భారత దేశ ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వాళ్ళని ఈ దేశం నుంచి తరిమేసినరు, కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పోరేట్లకి కారు చౌకగా ప్రభుత్వ రంగ సంస్థలను భారతదేశం యొక్క భౌగోళిక స్వరూపాన్ని ధ్వంసం చేసే విధంగా కార్పొరేట్ సంస్థలకు ఇతర దేశాలకు చౌకగా అమ్మేయడం జరుగుతుందని అందులో భాగంగానే భారతదేశ కార్మిక వర్గాన్ని వ్యవసాయ కూలీలను రైతాంగాని పరోక్షంగా బడా కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం విధానాలు తీసుకురావడం సరి అయినది కాదని ఈనెల 10న వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఖండించాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో భారతదేశ ప్రజల యొక్క మౌలిక హక్కులని కాపాడడం కోసం కార్మిక వర్గాన్ని నిలబెట్టడం కోసం ఎంతటి త్యాగానికైనా కార్మిక వర్గం ముందుండి పోరాడుతుందని ఇలాంటి మోడీలను ఎంతోమందిని ఇంటికి పంపిందని అలాంటి నరేంద్ర మోడీ కార్మికులతో చెలగాటమాడుతున్నాడని రాబోయే కాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కార్మికులు కర్షకులు గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టి యుసి ఐ జిల్లా కోశాధికారి బొబ్బిలి నిక్సన్,ఉపాధ్యక్షులు సునిత, కవిత, జిల్లా ఉపాధ్యక్షులు రాజు, జిల్లా కార్యదర్శి గణేష్, వ్య. కా. సా జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్, జిల్లా నాయకులు నందిమాళ్ళ రాములు, మద్దిలేటి ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయంతో రైతుల ఆందోళన

**-సబ్‌స్టేషన్ ముట్టడి**

**పాలకవీడు, ఆగస్టు 7( నినాదం):**
నాగిరెడ్డిగూడెం ఫీడర్ పరిధిలో నాలుగు రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు గురువారం పాలకవీడు విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. ఫీడర్ లైన్ లోపం కారణంగా విద్యుత్ తరచూ ట్రిప్ అవుతోందని ఏఈ దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన ఏఈ, మరమ్మతులు చేపట్టి త్వరలోనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.

# ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలి

- మిషన్ భగీరథలో లోపాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి
- వీబీజీ-రామ్‌జీ పనులు, జలసిరి కార్యక్రమాన్ని నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలి
- ముత్తారం మండల సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల పనితీరును సమీక్షించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని ఆగస్టు 6 (నినాదం):**
ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలని క్షేత్ర స్థాయిలో పని చేస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.గురువారం ముత్తారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని వ్యవసాయం, విద్య, వైద్యం, తాగునీరు, ఐ.సి.డి. ఎస్,పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, నీటిపారుదల, విద్యుత్, ఉద్యానవనం, రవాణా, ఆర్ అండ్ బీ, వీబీజీ--రామ్‌జీ పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర ప్రజాప్రతినిధులు సమావేశంలో లేవనెత్తిన సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు.మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా పైప్‌లైన్ వ్యవస్థలో ఉన్న లోపాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి, అవసరమైన నిధుల మంజూరుకు కార్యాచరణ ప్రణాళిక అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్న వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అవసరమైతే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని చెప్పారు.వ్యవసాయ శాఖ అధికారులు ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని, యూరియా సరఫరా పకడ్బందీగా జరిగేలా చూడాలని తెలిపారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలని, వైద్యులు సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని ఆయన ఆదేశించారు.వీబీజీ--రామ్‌జీ పథకం కింద చేపడుతున్న జలసిరి కార్యక్రమంలోని ఇంకుడు గుంతలు, పంటకుంటలు, ఇతర అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి ఎం. రవీందర్, ఎంపీడీవో ఐ. ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బీఎస్పీ మంథని నియోజకవర్గ సమీక్ష సమావేశం



**మంథని, ఆగస్టు 6 (నినాదం):**
బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంథని అసెంబ్లీ నియోజకవర్గ సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. మంథని అసెంబ్లీ ఇన్చార్జి జనగామ రవికుమార్ అధ్యక్షతన మంథని ప్రెస్ క్లబ్ కార్యాలయం లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఎస్పీ జోన్ ఇన్‌చార్జి వరికిల్ల మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు నియోజకవర్గంలో సెక్టార్ కమిటీల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులకు సూచించారు. అలాగే అక్టోబర్ 9న నిర్వ హించే బీఎస్పీ వ్యవస్థాపక నేత కాన్షీరాం వర్ధంతి సభను విజయ వంతం చేసేందుకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి బాల కళ్యాణ్, పంజా పార్లమెంట్ ఇన్‌చార్జి కాదాసి రవీందర్, జిల్లా అధ్యక్షుడు ఇరికిల్ల రాజనర్సయ్య, జిల్లా కార్యదర్శి నక్క తిరుపతి, జిల్లా కోశాధికారి పులిపాక బొంద్యాలు, మంథని నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డు రాజబాబు, ఉపాధ్యక్షుడు ఏట సంపత్, ప్రధాన కార్యదర్శి పూరెల్ల రాజేష్, కార్యదర్శి కోటప్పర్తి చంద్రశేఖర్, రామగిరి మండల అధ్యక్షుడు వేణుకుంట్ల, ఇరుగురాల సదానందం, గజ్జల సురేష్, పేగ నరేష్, బూడిద గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి ప్రాజెక్టుని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

**-బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి**



**యైటింక్లయిన్ కాలనీ, ఆగస్టు 06, (నినాదం):**
రాష్ట్రంలో ప్రముఖ జలవనరుగా పేరొందిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంతో పాటు అక్కడ కనీస మౌలిక సదుపాయాలను తక్షణమే కల్పించాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ ఓ.వి.రమేష్‌బాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాలకు తాగునీరు, సాగునీటిని అందిస్తున్న ఎల్లంపల్లి ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడిగా నిలిచిందన్నారు. అలాంటి కీలక ప్రాజెక్టు వద్ద కనీస మౌలిక వసతులు లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రతి ఏడాది వేలాది మంది పర్యాటకులు ప్రాజెక్టును సందర్శించేందుకు వస్తున్నప్పటికీ, సరైన రహదారి, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో ప్రాజెక్టు వద్ద విధులు నిర్వహించిన అధికారులు, సిబ్బంది కూడా విద్యుత్ వెలుతురు లేక ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. నీటి వనరు మధ్యలో ఉన్నప్పటికీ తాగునీటి సౌకర్యం లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టుకు వెళ్లే ప్రధాన రహదారి అధ్వాన్నంగా ఉండటంతో ఎల్లంపల్లి, ముర్మూర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీల గుండా మట్టి రహదారిలో ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రాజెక్టు వరకు నాణ్యమైన రహదారి నిర్మించి, స్పిల్‌వేతో పాటు పరిసర ప్రాంతాల్లో ఆధునిక లైటింగ్ ఏర్పాటు చేస్తే గేట్లు ఎత్తిన సమయంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు మరింత సుందరంగా కనిపించడమే కాకుండా, రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకునే అవకాశముందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యమైన ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద ప్రధాన రహదారి, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ అలంకరణ వంటి మౌలిక వసతులను అత్యవసరంగా కల్పించాలని ఇంజినీరింగ్ ఇన్ చీఫ్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అంతర్గాం మండల అధ్యక్షుడు బోడుకుంటి సుభాష్, పాలకుర్తి మండల అధ్యక్షుడు మెరుగు నరేష్ గౌడ్, జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, జక్కుల పద్మ, యేసులత, సిలారపు కళ్యాణ్, తరుణ్, నాగరాజు, సంతోష్, అరవింద్, తిరుపతి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ విద్యారంగాన్ని మెరుగు పరచాలి

**-విద్యారంగ సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ విద్యారంగాన్ని మెరుగు పరచాలి**



**అమరచింత, ఆగస్టు 6, (నినాదం):**
విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి జిఎస్ స్వాటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అమరచింత మండలం ఈర్లదిన్నె హై స్కూల్ ను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్కూల్ ను సందర్శించి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జిఎస్ గోపి మండల కార్యదర్శివర్గ సభ్యులు బి .వెంకటేష్ టీ. రాఘవేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల ఎంత నిబద్ధతతో పని చేస్తుందో ప్రజలకు స్పష్టంగా కనబడుతుందని ఎద్దేవా చేశారు. ప్రాథమిక పాఠశాలకి మూత్రశాలలు అవసరం ఉన్నవని విద్యార్థులకు టీచర్స్ కు ఇబ్బంది ఉన్న కూడా చదువులు కొనసాగించడం జరుగుతుదని వెంటనే జిల్లా కలెక్టర్ గౌరవ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి స్పందించి అమరచింత మండల విద్యారంగాని మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక పాలనపై సిపిఐ పోరు

**-బందు మహేందర్ మండల కార్యదర్శి**



**తొర్రూర్, నినాదం :**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా 6 నుండి14వరకు సిపిఐ చేసే ప్రచార జాత 10,11 తొర్రూర్ మండల కేంద్రంలో జరిగే ప్రజాచైతన్య ప్రచార పాదయాత్ర ప్రారంభం కానున్నది తొర్రూర్ మండల కార్యదర్శిబందు మహేందర్ పిలుపునిచ్చారు. తొర్రూర్ మండల కేంద్రం లోని విశ్రాంతి భవనంలో పేరబోయిన కిరణ్ కుమార్అధ్యక్షతన జరిగిన తొర్రూరు మండల ముఖ్య నాయకుల సమావేశంలో బంధు మహేందర్ మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా బిజెపి పాలనలో దేశం మునుపెన్నడూ లేని విధంగా నిరుద్యోగిత పెరిగిందని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నింటి సామాన్యుడికి పెను భారమైందని, మోదీ కార్పొరేట్ అనుకూల విధానాల వలన దేశ సంపద కేవలం గుప్పెడు మంది చేతిలో కేంద్రీకృతమై, చదిక శాతం ప్రజల దగ్గర కేవలం కొద్ది సంపద మాత్రమే ఉండడంతో ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగిపోయి ఆకలి, దారిద్రం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రూపాయి విలువ పతనం కావడశీ, విదేశి మార్గ ద్రవ్య నిల్వలు పడిపోతున్న ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగబోతున్నామని గొప్పలు చెప్పుకోవడం మోడీకి ఆనవాయితీగా మారిందని విమర్శించారు. లక్షలాది మంది రైతులు సుదీర్ఘ పోరాటాలు చేసిన కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ కల్పించాలని డిమాండ్ పరిష్కారం కాలేదని, పేదలకు విద్యా, వైద్యం అందని ద్రాక్షగా మారిందని, సంఘటిత రంగ కార్మికులకు పని భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాటాలు, నిరసనలు, ఆందోళనలతోనే నియంతత్వ విధానాల అవలంబిస్తున్నా మోదీ ప్రభుత్వ మెడలు వంచడానికి ఈనెల 6 నుండి 14 వరకు జరిగే దేశవ్యాప్త ప్రచార జాతాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ తొర్రూరు మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్,పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులుబూరుగు యాదగిరి, మందపురి శ్యాంసుందర్, వల్లపు వెంకన్న, అజ్మీర వీరన్న, పసుల యాకయ్య, కోటగిరి కృష్ణ మూర్తి. తదితరులు పాల్గొన్నారు

## పెద్దగాని సోమన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు, నినాదం న్యూస్:**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దగాని సోమన్న తల్లి, ఆరో వార్డు కౌన్సిలర్ పెద్దగాని కళావతి అత్తమ్మ మరణించిన విషయం తెలుసుకున్న పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి హుటాహుటిన వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలి పార్థివదేహానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# జయశంకర్ సార్ ఆశయ సాధనే ఆయనకు నిజమైన నివాళి

**-రాష్ట్రాభివృద్ధిలో సింగరేణి ఉద్యోగుల పాత్ర కీలకం**

**-ఆర్జీ-2 జీఎం తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్**





**యైటింక్లయిన్ కాలనీ, ఆగస్టు 06,(నినాదం):**
తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను ప్రతి ఉద్యోగి ఆచరణలో పెట్టి సంస్థాభివృద్ధితో పాటు రాష్ట్ర ప్రగతికి కృషి చేయాలని సింగరేణి రామగుండం రీజియన్-2 ఏరియా జనరల్ మేనేజర్ తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్ పిలుపునిచ్చారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం ఆర్జీ-2 జీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం తొలి దశ నుంచి రాష్ట్ర సాధన వరకు ఆచార్య జయశంకర్ తన జీవితాన్ని తెలంగాణకే అంకితం చేశారని అన్నారు. మలిదశ ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మార్గదర్శకుడిగా నిలిచిన మహోన్నత వ్యక్తి జయశంకర్ అని కొనియాడారు. ఆయన చూపిన మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ సంస్థ ప్రగతికి తోడ్పడాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణి విశిష్ట స్థానాన్ని సంపాదించిందని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి కేటాయించిన లక్ష్యాలను సమర్థవంతంగా పూర్తి చేసి సంస్థ ప్రతిష్ఠను మరింత పెంచాలని, అదే ఆచార్య జయశంకర్ సార్ కు ఘనమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అర్జీ-2 బ్రాంచి కార్యదర్శి గంధం సాంబశివరావు, అధికార ప్రతినిధి, పర్సనల్ హెచ్‌వోడీ సునీల్ ప్రసాద్, సీఎంఓఏఐ బ్రాంచి కార్యదర్శి పెద్ది నర్సింహులు, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్, డీజీఎం (ఫైనాన్స్ అండ్ అకౌంట్స్) వెంకటరామచంద్ర, సివిల్ ఎస్ఈ బాలరాజు, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ సునీత, ఐటీ మేనేజర్ అశ్విని, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ఘనంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 6(నినాదం ):**

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా నల్లగొండ మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న ఆయన విగ్రహానికి జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. ఆయన చూపిన మార్గం, సిద్ధాంతాలే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి బాటలు వేసాయని పేర్కొన్నారు. ఉద్యమ కాలంలో కేసీఆర్‌కు వెన్నుదన్నుగా నిలిచి తెలంగాణ సాధనకు సంపూర్ణ సహకారం అందించిన మహనీయుడిగా జయశంకర్‌ను కొనియాడారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అవమానకరంగా వ్యవహరిస్తోందని, నల్లగొండలోని ఆయన విగ్రహానికి కనీసం అలంకరణ చేసి పూలమాలలు వేసే పరిస్థితి కూడా కల్పించలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు విరుద్ధంగా పాలన సాగిస్తోందని, తెలంగాణ ఏర్పాటుకు కారణమైన ఆశయాలను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మాజీ చైర్మన్ గుండె వెంకటేశ్వర్లు, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సింగం రామ్మోహన్, అభిమన్యు శ్రీనివాస్, కంచనపల్లి రవీందర్ రావు, లోడంగి గోవర్ధన్, కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి, సిరిగిరి వెంకట్ రెడ్డి, అయితగోని యాదయ్య, మారగొని గణేష్, దొడ్డి రమేష్, బాణావత్ దీప్లా, రత్నగిరి శ్రీనివాస్, గోపగోని స్వాతి రాజశేఖర్, సింగం లక్ష్మి, దండంపెల్లి సత్తయ్య, భాషపాక హరికృష్ణ, కౌకూరు వీరాచారి, ఎ. కన్నారావు, కందుల లక్ష్మయ్య, కంకణాల వెంకటరెడ్డి, వజ్జ శ్రీనివాస్, తంగేళ్లపల్లి రవీంద్రచారి, శాగటి రాములు పాల్గొన్నారు

## జయశంకర్ సార్

## ఆశయాల కోసం అందరం పని చేద్దాం

**- రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 6 (నినాదం):**
ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాల కోసం అందరం కలిసి పని చేద్దామని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయం(ఇందిరా భవన్)లో జయశంకర్ సార్ ఫ్లెక్సీ కి పూలమాలు ఘనంగా నివాళులర్పించరు . అనంతరం ఆయన మాట్లాడుతూ జయశంకర్ సార్ జీవితాంతం తెలంగాణ కోసం హరితప్పించిన మహోన్నత వ్యక్తి అని ఆయన అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## జయశంకర్ సార్

## ఆశయ సాధన కోసం పని చేద్దాం

**- నగర మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 6 (నినాదం ):**
ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనలో మనందరం పనిచేద్దామని నల్లగొండ మేయర్ శ్రీమతి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని మున్సిపల్ కార్పొరేషన్ వద్ద జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా అర్పించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏదుళ్ల శ్రీధర్ రెడ్డి, అల్లి సుభాష్ యాదవ్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, ఇబ్రహీం, ఖలీల్, పెరిక స్వాతి వినాయక రాజు, అల్లి మల్లికార్జున్ యాదవ్, రేగట్టే లింగస్వామి, దోనాల నాగార్జున రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో నాగారం అభివృద్ధి

**కమాన్ పూర్, ఆగస్టు 06 (నినాదం):**
రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో నాగారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని కమాన్‌పూర్ మండలం నాగారం సర్పంచ్ పొనగంటి కుమార్ అన్నారు. గురువారం నాగారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు పనులకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో ఆగిపోయిన అభివృద్ధి పనులను మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. భద్రత దృష్ట్యా గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పలువురు వార్డు సభ్యులు, గ్రామస్థులు సర్పంచ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ వద్నాల శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అల్లి రామ్మోహన్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటానికి సీపీఐ శంఖారావం

**మంచిర్యాల, ఆగస్టు 6 (నినాదం):**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "విద్య--వైద్యం--ఉపాధి కోసం ప్రజా పోరు యాత్ర" గురువారం మంచిర్యాల నియోజకవర్గంలో ఘనంగా ప్రారంభమైంది. శ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్ జెండా ఊపి యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పేద, మధ్యతరగతి కుటుంబాలపై



తీవ్ర ఆర్థిక భారం పడిందన్నారు. ప్రతి పౌరుడికి నాణ్యమైన ప్రభుత్వ విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. దేశ యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చకుండా కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులను నిరాశకు గురి చేసిందని విమర్శించారు. ఉన్నత విద్యలో పారదర్శకత లోపించడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రవేశ పరీక్షల నిర్వహణలో జరిగిన లోపాలు యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ కల్పించాలని, కార్మికుల హక్కులను పరిరక్షించాలని, మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని, దళితులు, ఆదివాసులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయాలంటే ఎన్నికలను బ్యాలెట్ పేపర్ విధానంలో నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. ఆగస్టు 6 నుంచి 14 వరకు మంచిర్యాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, కాలనీలు, పట్టణ ప్రాంతాల్లో ప్రజా పోరు యాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. అలాగే సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించే 'చలో ఢిల్లీ' మహాసభను విజయవంతం చేసి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాస్, రేగుంట చంద్రశేఖర్, లింగం రవి, రేగుంట చంద్రకళ, జిల్లా సమితి సభ్యులు మిర్యాల రాజేశ్వరరావు, కొట్టే కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# శిశు ఆరోగ్యానికి తల్లిపాలే శ్రీరామరక్ష

**ఘనంగా 'తల్లి పాల వారోత్సవాలు'**

**రామగుండం, ఆగస్టు 06 (నినాదం):**
అంతర్గాశీ మండలం సోమన పల్లి స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం రోజున "తల్లి పాల వారోత్సవాలు" కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. నవజాత శిశువుల సమగ్ర వికాసానికి, ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లి పాల విశిష్టత ఎంతగానో తోడ్పడుతుందని ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి పోషణ్ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ (డి సి) అనిల్ కుమార్, డీహెచ్ఈడబ్ల్యూ- డి ఎం సి డాక్టర్ అరుణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిడ్డ జన్మించిన మొదటి గంటలోనే ఇచ్చే ముర్రుపాలు వ్యాధి నిరోధక శక్తిని పెంచే దివ్యౌషధమని తెలిపారు. మొదటి ఆరు నెలల పాటు పసిపాపలకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించడం వల్ల భవిష్యత్తులో వచ్చే అనేక రకాల పోషకాహార లోపాలు, అనారోగ్య సమస్యల నుండి కాపాడుకోవచ్చని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ గుంట బాపు,మండల ఉప సర్పంచ్ల



ఫోరమ్ ఉపాధ్యక్షుడు ఏర్రోజు సత్యనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి కిషోర్, స్థానిక వార్డు సభ్యులు, ఏఎన్ఎమ్ పి. లలిత, ఆశా కార్యకర్త ఎన్. రత్నకుమారి, అంగన్‌వాడీ టీచర్, ఆయా పాల్గొన్నారు. అలాగే గ్రామానికి చెందిన సున్నా నుండి 5 సంవత్సరాల పిల్లల తల్లులైన టి. మౌనిక, టి. మానస, టి. నర్మద, టి. సమత, జి. రమ్య, ఎ. మౌనిక, ఎం. మౌనిక, ఎ. అమల, ఎస్. లక్ష్మితో పాటు పలువురు తల్లులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అమరచింత ఆత్మకూరు మండలాల్లో జయశంకర్ జయంతి

**అమరచింత, ఆగస్టు 6, (నినాదం):**
ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు గురువారం గుడ్ మార్నింగ్ అమరచింత ఆత్మకూరు మండలాల్లో ఘనంగా జరిగాయి. ఆత్మకూర్ అమరచింత మునిపాలి, ఎంపీడీవో కార్యాలయాల్లో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ కు మునిసిపల్ చైర్ పర్సన్ లు నాగమణి, జింక సువర్ణ, వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు, మునిసిపల్ కమిషనర్లు నరేష్‌కుమార్ రూరల్ నజీబ్, జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల లేచి నివాళులర్పించారు. అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని విజేత హై స్కూల్ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు యాజమాన్యం ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.



# మరిపెడలో పట్టుబడిన గంజాయి రవాణా ముఠా..!

**-రూ.1.12 లక్షల విలువైన గంజాయి స్వాధీనం**
**-సీఐ పవన్‌కుమార్,ఎస్సై సతీష్**

**డోర్నకల్ /మరిపెడ (నినాదం):**
ఒడిశా నుంచి నల్గొండ జిల్లాకు అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముఠాను మరిపెడ పోలీసులు పట్టుకుని ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 1.12 లక్షల విలువైన 2 కిలోల 240 గ్రాముల ఎండు గంజాయి, ఒక మారుతీ సుజుకీ బాలేనో కారు, నాలుగు సెల్‌ఫోన్లు, రూ. 1,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు మరిపెడ సీఐ ఎల్. పవన్ కుమార్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం..మరిపెడ ఎస్సై గంద్రాతి సతీష్, సిబ్బంది ఇస్లావత్ రవీందర్, రమేష్,వెంకన్న, మహిళా కానిస్టేబుల్ శాంతతో కలిసి పురుషోత్తమాయగూడెం బ్రిడ్జివద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో వేగంగా వస్తున్న మారుతీసుజుకీ బాలేనో కారును ఆపేందుకు ప్రయత్నించగా, డ్రైవర్ పోలీసులను గమనించి తప్పించుకునేందుకు వేగం పెంచాడు. అప్రమత్తమైన పోలీసులు వాహనాన్ని నిలిపితనిఖీ చేయగా డ్రైవర్ సీటు కింద గంజాయి ప్యాకెట్ లభించింది. తనిఖీల్లో కారులో మొత్తం 2 కిలోల 240 గ్రాముల ఎండు గంజాయి ఉన్నట్లు గుర్తించారు. కారులో ఉన్న గండికోట వంశీ (24), చిత్రం రాకేష్ (22), చింతల తిరుమలేష్ (24),



కంచి మహేష్ (25), మాదాసు మహేష్ (26) లను అదుపులోకి తీసుకుని విచారించగా, త్వరగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నల్గొండలో సెల్ఫ్ డ్రైవ్‌కు కారును అద్దెకు తీసుకుని ఒడిశాకు వెళ్లి గంజాయి కొనుగోలు చేసి, నల్గొండ జిల్లాలో విక్రయించేందుకు తరలిస్తున్నట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి, బాలేనో కారు, నాలుగు సెల్‌ఫోన్లు, రూ. 1,500 నగదును కోర్టు ముందు హాజరుపరిచేందుకు స్వాధీనంలోకి తీసుకున్నట్లు వెల్లడించారు.

## ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి



**ఆలేరు, ఆగస్టు 6(నినాదం):**
ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా ఆలేరు పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం బూత్ నంబర్లు 180, 181కు సంబంధించిన ప్రత్యేక సవరణ కార్యక్రమం ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంబంధిత బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), వివిధ రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) హాజరై ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమీక్షించారు. సమావేశంలో కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు, ఇతర సవరణలపై చేపట్టిన చర్యలను బీఎల్‌వోలు వివరించారు. ఓటరు జాబితా ఖచ్చితత్వం, పారదర్శకతను కాపాడేలా ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు పరిశీలించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకుడు తాళ్లపల్లి మహేష్ సమావేశానికి హాజరై బూత్‌ల పరిధిలో నిర్వహించిన ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో బీఎల్‌వోలు, వివిధ రాజకీయ పార్టీల బీఎల్ఏలు, స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## సబ్బితం గ్రామంలో గ్రామ సభ



**కమాన్‌పూర్ ఆగస్టు 06 (నినాదం):**
పెద్దపల్లి జిల్లా సబ్బితం గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం సర్పంచ్ నూనె సరోజన రమేష్ అధ్యక్షతన గ్రామసభను విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై ప్రజాప్రతినిధులు, అధికారులు విస్తృతంగా చర్చించారు. గ్రామ ప్రజల నుంచి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించి రాబోయే రోజుల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఊరి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలని ఈ సందర్భంగా సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇండ్ల మహేందర్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, మహిళలు, ఫీల్డ్ అసిస్టెంట్, ఏఎన్ఎం, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## సార్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

**మిర్యాలగూడ ఆగస్టు 6 (నినాదం ):**
ఆచార్య జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు గురువారంఆచార్య జయశంకర్ సార్ 92వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ, మిర్యాలగూడ పట్టణంలోని విశ్వకర్మ సంఘంఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమం లో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ సార్ జీవితాంతం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.

# సమాజాభివృద్ధికి యువతే చోదకశక్తి

**-బహదూర్‌పేటలో యువజన అభివృద్ధి కార్యక్రమం: ప్రభుత్వ పథకాలపై అవగాహన**

ఆలేరు, ఆగస్టు 6(నినాదం): సమాజ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని ఆలేరు మండల యువజన సంఘాల సమితి అధ్యక్షుడు తాళ్లపల్లి మహేష్ అన్నారు. గురువారం ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు పరిధిలోని బహదూర్‌పేటలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, మేరా భారత్ కేంద్ర, తెలంగాణ యాదాద్రి భువనగిరి జిల్లా నిర్వహించిన యువజన అభివృద్ధి (యూత్ డెవలప్‌మెంట్) కార్యక్రమంలో ఆయన పాల్గొని యువతకు ప్రభుత్వ సంక్షేమ, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడుస్తూ



సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను తొలగించడంలో యువత ముందుండాలని, విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక సేవ తదితర రంగాల్లో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం యువత కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జంపాల శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడంలో యువత భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. సామాజిక బాధ్యతతో పనిచేస్తూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ బహదూర్‌పేట అధ్యక్షుడు దొంతుల ఎల్లేష్, జనరల్ సెక్రటరీ కుండే సంపత్, యూత్ సభ్యులు కుల్ల సిద్ధులు, పల్లె మహేష్, రాములు, సంగి నాగరాజు, వస్పరి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం । తెలంగాణ
7 ఆగస్టు 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

# బిడ్డ పుట్టిన అరగంటలోపే తల్లిపాలు అందించాలి

**ప్రతి తల్లి గౌరవంగా పాలిచ్చే వాతావరణం కల్పించాలి... ప్రభుత్వ ఆసుపత్రుల్లో తల్లిపాల బ్యాంకుల ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం చర్యలు.. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**








**నాగర్ కర్నూల్ ఆగస్టు 6 ( నినాదం) :** తల్లిపాలు శిశువుకు ప్రకృతి దేవుడు ప్రసాదించిన అమూల్యమైన వరమని, నవజాత శిశువు పుట్టిన అరగంటలోపే తల్లిపాలు అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితానికి బలమైన పునాది వేయవచ్చని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అన్నారు. శిశువు తొలి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ద్వారా సంపూర్ణ పోషకాహారంతో పాటు రోగనిరోధక శక్తి కూడా లభిస్తుందని తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మంద పుల్లారెడ్డి (ఎంపీఆర్) ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ అవగాహన ర్యాలీలో శాసనమండలి సభ్యులు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పాల్గొన్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుంచి నాగర్‌కర్నూల్ కేసరి సముద్రం మినీ ట్యాంక్‌బండ్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డితో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో వైద్య కళాశాల విద్యార్థులు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, వైద్యులు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తల్లిపాలే బిడ్డకు తొలి రక్షణ, డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు, తల్లిపాలు బిడ్డకు జీవనాధారం వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం పెంచేల అవగాహన కల్పించారు. ర్యాలీ అనంతరం కేసరి సముద్రం ట్యాంక్ బండ్ పై నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ...., తల్లిపాలు ఇవ్వడం అనేది ప్రకృతిలో అత్యంత పవిత్రమైన ప్రక్రియ అని అన్నారు. బస్టాండ్ల, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో తల్లులు తమ చిన్నారులకు పాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడినప్పుడు సమాజం దానిని, చెడు ఆలోచనలతో కాకుండా గౌరవప్రదంగా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.

అలాంటి సందర్భాలను అపార్థం చేసుకోకుండా, తల్లి,బిడ్డల ఆరోగ్యం, వారి అనుబంధానికి సంబంధించిన పవిత్రమైన ప్రక్రియగా ప్రతి ఒక్కరూ గుర్తించాలని కలెక్టర్ సూచించారు. శిశువు పుట్టిన వెంటనే తొలి అరగంటలో తల్లిపాలు అందించడం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు. జననం తర్వాత మొదటి మూడు రోజులలో వచ్చే ముర్రు పాలు (కొలస్ట్రం) శిశువుకు ప్రకృతి ప్రసాదించిన తొలి టీకా వంటివని, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వృథా చేయకుండా బిడ్డకు తప్పనిసరిగా ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఆ పాలు శిశువులో రోగనిరోధక శక్తిని పెంపొందించి, అనేక అంటువ్యాధుల నుంచి రక్షిస్తాయని వివరించారు. తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప మరే ఇతర ఆహారం లేదా నీరు కూడా అవసరం లేదని, ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారం ప్రారంభించి, రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించడం వల్ల పిల్లల్లో భవిష్యత్తులో శిశువు రక్తహీనత, ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధుల ముప్పు తగ్గుతుందని వైద్యుల సూచనలను విధిగా పాటించాలని కలెక్టర్ తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లుల్లో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ సంబంధిత క్యాన్సర్లు, ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గడమే కాకుండా తల్లి,బిడ్డల మధ్య ప్రేమ, ఆప్యాయత, భావోద్వేగ బంధం మరింత బలపడుతుందని చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో తల్లులు ఎలాంటి ఇబ్బంది లేకుండా పిల్లలకు పాలిచ్చే వాతావరణం కల్పించడం సమాజ బాధ్యత అని కలెక్టర్ అన్నారు. గర్భిణులు, బాలింతలు, వారి కుటుంబ సభ్యులకు తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, తొలి గంటలోనే తల్లిపాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో దాదాపు 97 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరుగుతున్నప్పటికీ, పుట్టిన అరగంట లోపు కేవలం 37 శాతం మంది శిశువులకు మాత్రమే తల్లిపాలు అందుతున్నాయనే గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో తల్లిపాల కొరత కారణంగా ఒక్క శిశువు కూడా ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో నాగర్‌కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రితో పాటు అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా తల్లిపాల బ్యాంకుల ఏర్పాటు కోసం జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ బ్యాంకుల ద్వారా అత్యవసర పరిస్థితుల్లో తల్లిపాలు అందుబాటులో లేని నవజాత శిశువులకు సురక్షితమైన తల్లిపాలను అందించి వారి ప్రాణాలను కాపాడవచ్చని చెప్పారు. ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను గ్రామీణ స్థాయి వరకు విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బందిపై ఉందన్నారు. ప్రతి గర్భిణి, బాలింతకు తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి ఆరోగ్యవంతమైన తరాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి. ఉషారాణి మాట్లాడుతూ....., డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ పోషకాహారం అందించడమే కాకుండా తల్లి ఆరోగ్యాన్ని కూడా కాపాడ తాయని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, డీఎంహెచ్ఓ డాక్టర్ కృష్ణ, ఎంపీఆర్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ ఎం. పుల్లారెడ్డి, డాక్టర్ హరిప్రియ, డాక్టర్ రోహిత్, వైస్ చైర్‌పర్సన్, రెడ్‌క్రాస్ చైర్మన్ సాయిబాబా, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ రవికుమార్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ భరత్‌కుమార్ రెడ్డి, సీడీపీఓ శోభారాణి, వైద్యాధికారులు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, నర్సింగ్ విద్యార్థులు, వైద్య విద్యార్థులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ సిద్ధాంతాలు, మార్గదర్శకత్వంలోనే

## తెలంగాణ రాష్ట్ర సాధ్యం

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర్**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 6 (నినాదం) :** ఆచార్య జయశంకర్ సార్ సిద్ధాంతాలు, మార్గదర్శకత్వం లేకపోతే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమయ్యేది కాదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ పేర్కొన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ఆత్మగౌరవ పోరాట పథ నిర్దేశకుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జయంతి సందర్భంగా గురువారం నగరంలోని కంఠేశ్వర్ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జయశంకర్ సార్ ఒక బీసీ బిడ్డ కావడం ప్రతి బీసీ సమాజానికి గర్వకారణమన్నారు. ఆచార్య జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమానికి అందించిన సైద్ధాంతిక భరోసా, ఆయన నిస్వార్థ సేవలను స్మరించుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్స ఆంజనేయులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన సుమారు 1,200 మంది అమరవీరుల్లో అత్యధికులు బీసీ వర్గాలకు చెందిన వారేనని అన్నారు. తెలంగాణ నిర్మాణంలో బీసీల పాత్రను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, అపర్ణ, చంద్రకాంత్, శ్రీనివాస్, నరసయ్య, రేఖ, అనిల్, సత్యనారా యణ, సదానంద్ తదితర బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్వెన్షనల్ రేడియాలజీ

## ఆధునిక వైద్యంలో పిన్‌హోల్ విప్లవం




**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 6 (నినాదం) :** పెద్ద కోతలు పెట్టే ఓపెన్ సర్జరీల అవసరం లేకుండా... ఎక్స్-రేలు, ఆంజియోగ్రఫీ, సీటీ స్కాన్‌లు, అల్ట్రాసౌండ్ ,ఎం ఆర్ ఐ వంటి అధునాతన ఇమేజింగ్ సాంకేతికతల సహాయంతో పిన్‌హోల్ (చిన్న రంధ్రం) ద్వారా సంక్లిష్టమైన రక్తనాళాల సమస్యలకు అత్యంత ఖచ్చితత్వంతో చికిత్స చేయవచ్చని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ ఇంటర్వెన్షనల్ అండ్ న్యూరో రేడియాలజిస్ట్ డాక్టర్ మనీషా తెలిపారు. గురువారం నిజామాబాద్ యశోద ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మెకానికల్ థ్రాంబెక్టమీ, ఆంజియోప్లాస్టీ, స్టెంటింగ్ వంటి ప్రక్రియలు మెదడులోని రక్తనాళాల అడ్డంకులను తొలగించి తీవ్రమైన బ్రెయిన్ స్ట్రోక్‌లను సమర్థవంతంగా నయం చేస్తాయని, అలాగే అధునాతన కాయిలింగ్ విధానాల ద్వారా ప్రాణాంతకమైన అన్యూరిజమ్‌లను పునరుద్ధరించి మెదడులో రక్తస్రావాన్ని నివారించవచ్చని తెలిపారు. తీవ్రమైన గుండె, నరాల అత్యవసర సమస్యలతో పాటు, క్యాన్సర్ కణితులు, గర్భాశయ ఫైబ్రాయిడ్లు, ప్రోస్టేట్ గ్రంథి వాపు, థైరాయిడ్ సమస్యలకు కుట్లు లేని అధునాతన చికిత్సలను ఆధునిక ఐ ఆర్ అందిస్తోందని ఆమె పేర్కొన్నారు. జనవరి 16, 1964న ఒక వృద్ధురాలి కాలు తొలగించకుండా కాపాడేందుకు ప్రపంచంలోనే తొలిఆంజియోప్లాస్టీని నిర్వహించిన ప్రముఖ అమెరికన్ రేడియాలజిస్ట్ డాక్టర్ చార్లెస్ థియోడోర్ డాటర్‌ను ఈ రంగానికి పితామహుడిగా డాక్టర్ మనీషా జోషి గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం ఈ విభాగం ఎంతో విస్తరించిందని చెబుతూ సాంప్రదాయ శస్త్రచికిత్సలకు ప్రత్యామ్నాయంగా అందుబాటులో ఉన్న ఈ ఆధునిక, అతి తక్కువ కోతతో కూడిన చికిత్సల కోసం స్పెషలిస్ట్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్టులను సంప్రదించాలని ఆమె రోగులకు సూచించారు.


## నూతన మారుతి బ్రీజా షోరూం ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల ఆనంద్ కుమార్



**కల్వకుర్తి ఆగస్టు 6 (నినాదం)** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ జయరామ మోటార్స్ మారుతి కార్ షోరూమ్ నందు నూతన మారుతి బ్రీజా కార్ లాంచింగ్ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేయడం ద్వారా నూతన వాహనాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, అధునాతన టెక్నాలజీ, మెరుగైన మైలేజ్ అత్యుత్తమ సేఫ్టీ ఫీచర్లతో విపణిలోకి వచ్చిన 'న్యూ బ్రీజా' కారు కొనుగోలుదారులను ఎంతగానో ఆకట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కల్వకుర్తి ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తున్న శ్రీ జయరామ మోటార్స్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీ జయరామ మోటార్స్ సేల్స్ మేనేజర్ గిరిధర్ గౌడ్, టీమ్ లీడర్లు ఎం. సైదన్న, కె. హరీష్, మధు, ఇ. నవీన్ కుమార్ పాటు షోరూమ్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు ఖాతాదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పద్మా నగర్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో

## ప్రొఫెసర్ జయశంకర్ కు నివాళ్లు



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 6 (నినాదం) :** ప్రొఫెసర్ జయశంకర్ ఆచార్య 92వ జయంతి ఉత్సవాల సందర్భంగా పద్మా నగర్ విశ్వబ్రాహ్మణ సంఘం తరపున ఘన నివాళి అర్పించారు. ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమ స్ఫూర్తి నాయకుడు తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహా గొప్ప నాయకుడు జయశంకర్ సార్ అన్నారు. తెలంగాణ సచివాలయంలో అసెంబ్లీలో ప్రతి జిల్లా కార్యాలయంలో జయశంకర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని పద్మా నగర్ విశ్వబ్రాహ్మణ సంఘం తరపున కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వడ్ల భాస్కరాచారి, గౌరవాధ్యక్షులు జి. విజయకుమార్, శ్యామలపల్లి బిక్షపతి, కృష్ణమూర్తి, నరేష్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నేలకొరిగిన అరుణ కెరటం

**కామ్రేడ్ అయోధ్యకు రెడ్ సెల్యూట్ జ్ఞాపక స్థూపాన్ని ఆవిష్కరించిన సిపిఐ పార్టీరాష్ట్ర అధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు**








**మణుగూరు ఆగస్టు 6 (నినాదం):** కమ్యూనిస్టు పార్టీ అగ్రనేత ఉమ్మడి ఖమ్మం జిల్లా టైగర్ లాగా వ్యవహరించిన, బోల్లోజు అయోధ్య చారి సంస్కరణ సభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రామంజర గ్రామంలో అట్టహాసంగా గురువారం నిర్వహించారు. కమ్యూనిస్టు యోధుడు నాలుగు దశాబ్దాల పాటు కమ్యూనిస్టు పార్టీలో తనదైన శైలిలో వ్యవహరిస్తూ, పార్టీకి పెద్ద తలగా గుండెగా వ్యవహరించాడు. ఏడాది క్రితం నేలకి ఒరిగిన ఎర్ర ధ్రువ రత్నం అయోధ్య చారి కి రాష్ట్ర పార్టీ తరపున ఆ పార్టీ అధ్యక్షుడు కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనమినేని సాంబశివరావు సిపిఐ పార్టీ తరపున రెడ్ సెల్యూట్ సమర్పిస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన పిలుపునిచ్చాడు. ఈ సందర్భంగా కూనమినేని సాంబశివరావు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా పార్టీలో పెద్దతలగా వ్యవహరిస్తూ, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కార్యకర్తల కష్టాలు ఉన్నప్పుడు తన కష్టంగా భావిస్తూ కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంత పరంగా వ్యవహరిస్తూ అందరికీ అండదండలుగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఆయన లేని లోటు రాష్ట్రసీపీ పార్టీకి భారీ నష్టం జరిగిందని ఆయన అన్నారు. ఆయన మరణం యాదృచ్ఛికంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం సిపిఐ పార్టీకి ఇప్పటికీ మింగుడు పడటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో రాజకీయాల్లో సైనికుడుగా వ్యవహరిస్తూ అన్ని పార్టీలకు మార్గదర్శకుడుగా వ్యవహరిస్తూ అందరినీ కట్టడి చేసిన స్థాయిలో ఉన్న అయోధ్య చారి లేకపోవడం సీఐ పార్టీకి తీవ్ర నష్టాన్ని చేకూర్చుందని ఆయన అన్నారు. పినపాక నియోజకవర్గం లో నాలుగు దశాబ్దాల కాలం క్రితం నుంచి ఈ ప్రాంతంలో భూస్వాములు, పెత్తందారు వ్యవస్థ నిర్మూలనకు తీవ్రంగా కృషి చేసిన వ్యక్తి అయోధ్య చారి అని ఆయన పేర్కొన్నారు. సిద్ధాంతపరంగా పనిచేసిన అయోధ్య చారికి తీవ్రవాదులగ్రూపు నుంచి అనేక బెదిరింపులు, ఒక్కొక్కసారి ప్రాణగండాల నుంచి కూడా బయటపడటం జరిగిందని అని అన్నారు. భూస్వామ్య వ్యవస్థకు బూర్జువ వ్యవస్థను నిర్మూలించేందుకు సిపిఐ పార్టీ తరపున అయోధ్య ప్రాణ త్యాగానికి కూడా సిద్ధపడిన వ్యక్తిని ఆయన అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీలో విప్లవ కెరటం లాగ ఎగిసిపడిన అయోధ్య చారి మరణం నేటికీ సిపిఐ పార్టీ జీర్ణించుకోలేకపోతుందని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో అన్ని రాజకీయ పార్టీలను ఒకే తాటి మీదకు తీసుకుని వచ్చి చానిక్యుడు లాగా వ్యవహరించేవాడని ఆయన అన్నారు. ఆయన లేని లోటు ఈ ప్రాంతానికి తీవ్రం నష్టం జరుగుతుందని, రాజకీయంగా ప్రజలకు ఆర్థికంగా సామాజికంగా భారీగా నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. అయోధ్య చారి ఆశయాలను ఆయన భావాలను కచ్చితంగా ఈ ప్రాంతంలో అమలు చేసేందుకు కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.

**కేంద్రంలో బిజెపి పాలనకు వ్యతిరేకంగా ప్రజా చైతన్య యాత్రను ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర అధ్యక్షుడు కూనమినేని సాంబశివరావు**

కేంద్రంలో బిజెపి పాలనకు వ్యతిరేకంగా ప్రజా చైతన్య యాత్ర ను సిపిఐ రాష్ట్ర అధ్యక్షుడు కూనమినేని సాంబశివరావు పినపాక మండలం ఎడుల్లా బయ్యారం క్రాస్ రోడ్ లో చైతన్య యాత్రను ఆయన ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం లో సిపిఐ పార్టీ సిద్ధాంతాలనుగ్రామ గ్రామాన కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. ఆగస్టు 6 నుంచి 12 వ తారీకు వరకు ప్రజా చైతన్య యాత్రలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. అధికార పక్షమైన ప్రతిపక్షమైన ప్రజల పక్షాన ఎర్రజెండా ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని ప్రజలు తరపున కూడా సుదీర్ఘ పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉంటుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం అలం బిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండకట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షామీర్ పాషా, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు సర్ రెడ్డి పుల్లారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరు వెంకటేశ్వర రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ మున్నా లక్ష్మీకుమారి, స్థానిక నాయకులు రాంగోపాల్, దుగ్గిరాల సుధాకర్, సోంది కుటుంబరావు, మరి కొంతమంది నాయకులు పాల్గొన్నారు.

# తొలి నీటి కుంట నిర్మాణానికి భూమిపూజ

**పనులు ప్రారంభించిన డీపీఓ ఎంపీడీఓ, సర్పంచ్.. వర్షపు నీటిని ఒడిసిపట్టి, భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యం**



**తిరుమలాయపాలెం , ఆగస్టు 6 (నినాదం ):** రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జలసిరి' పథకం మండల పరిధిలో సరికొత్త జల విప్లవానికి నాంది పలికింది. మండలంలోని ఎర్రగడ్డ గ్రామంలో గురువారం మొట్టమొదటి నీటి కుంట (ఫార్మ్ పాండ్) నిర్మాణానికి అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులు అత్యంత వైభవంగా శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతు గోవింద సురేష్ వ్యవసాయ క్షేత్రంలో ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వచ్చిన జిల్లా పంచాయతీ అధికారి డీపీఓ వినోద్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ షేక్ షీలా సాహెబ్, స్థానిక సర్పంచ్ నల్లమల్ల కీర్తి సాంప్రదాయబద్ధంగా ముగ్గు పోసి, కొబ్బరికాయ కొట్టి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్షేత్రస్థాయి సమావేశంలో ముఖ్యులు మాట్లాడుతూ, మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో ప్రతి వర్షపు బొట్టునూ సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. 'జలసిరి' కేవలం ఒక ప్రభుత్వ పథకం మాత్రమే కాదని, అది రైతాంగ జీవనరేఖ అని కొనియాడారు. వర్షపు నీరు వృథాగా పోకుండా ఈ కుంటల్లో నిల్వ చేయడం వల్ల చుట్టుపక్కల బావులు, బోరుబావుల్లో భూగర్భ జలమట్టం గణనీయంగా పెరుగుతుంది. పొడి వాతావరణం లేదా వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు, ఈ నీటి కుంటల్లోని నిల్వ నీరు పంటలను ఎండిపోకుండా కాపాడే అత్యవసర సంజీవనిలా పనిచేస్తుంది. నీటి లభ్యత పెరగడం వల్ల రైతులు సంప్రదాయ పంటలతో పాటు లాభదాయకమైన వాణిజ్య, ఉద్యానవన పంటల వైపు మొగ్గు చూపే అవకాశం కలుగుతుంది. అర్హులైన రైతుల పొలాల్లో ప్రభుత్వం పూర్తి ఉచితంగా ఈ నీటి కుంటలను నిర్మిస్తోందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని అధికారులు సూచించారు. ఎర్రగడ్డ గ్రామంలోని మిగతా ప్రగతిశీల రైతులు కూడా ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ తమ చేన్లలో నీటి కుంటల నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తమ పొలంలో మండలంలోనే మొదటి నీటి కుంట నిర్మాణ పనులు ప్రారంభం కావడం పట్ల రైతు గోవింద సురేష్ తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. గతంలో నీటి ఎద్దడి వల్ల పడ్డ ఇబ్బందులను గుర్తుచేసుకుంటూ, ఈ పథకం ద్వారా తమ పంటలకు శాశ్వత నీటి భరోసా లభిస్తుందని నమ్మకం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ఎంపీ ఓ మీరా, గ్రామపంచాయతీ కార్యదర్శి భూక్య సురేష్, ఏఈఓ, ఫీల్డ్ అసిస్టెంట్ గోవింద సుధాకర్, , స్థానిక నాయకులు ముద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్ గద్దల సుధాకర్ బెల్లం శ్రీధర్, నల్లమల్ల నిరన్ కుమార్, గుండేటి వెంకటేశ్వర్లు, రైతులు గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ

## ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత



**బోధన్ ప్రతినిధి, ఆగస్టు 6: (నినాదం ):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి అన్నారు. బోధన్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఇళ్లలో, పరిసరాల్లో విరివిగా మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కనూ బాధ్యతగా పెంచి పోషించి సంరక్షించాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ శరత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంకుదామోదర్, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వివిధ వార్డ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# అధికారం లేకున్నా.. ప్రజల కోసం పోరాటం!

**53 డివిజన్ ఇన్చార్జ్ ముద్దంగుల మహేష్ ఆధ్వర్యంలో నిరసన**
**కదిలిన యంత్రాంగం.. గణేష్ టెంపుల్ రహదారి మరమ్మతులు ప్రారంభం**
**బిఆర్ఎస్ నిరసనతో స్పందించిన అధికారులు.. హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు**



**కొత్తగూడెం, ఆగస్టు06 (నినాదం):** అధికారంలో ఉంటేనే కాదు, అధికారం లేకపోయినా ప్రజల సమస్యలను తమ బాధ్యతగా భావించి వాటి పరిష్కారం కోసం పోరాడడమే నిజమైన ప్రజా సేవ అని మరోసారి నిరూపితమైంది. కొత్తగూడెం పురపాలక పరిధిలోని 53వ డివిజన్ పరిధిలోని గణేష్ టెంపుల్ నుండి ప్రగతి నగర్ గొల్లగూడెం వెళ్లే రహదారి తీవ్ర దెబ్బతిని, గుంతలమయంగా మారడంతో స్థానికులు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులపై బీఆర్ఎస్ పార్టీ సమర శంఖం పూరించింది. ఆ డివిజన్ బీఆర్ఎస్ ఇన్చార్జ్ ముద్దంగుల మహేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి దశల వారీగా నిరసనలు తెలియజేసి సమస్యకు పరిష్కారం చూపారు.

**ప్రజా సమస్యపై గళమెత్తిన బీఆర్ఎస్..**

గత కొన్ని రోజులుగా గుంతలు పడి అధ్వానంగా తయారైన ఈ రహదారిపై నిత్యం ప్రయాణించే ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించిన బీఆర్ఎస్ పార్టీ 53వ డివిజన్ ఇన్‌చార్జ్, కోఆర్డినేటర్ ముద్దంగుల మహేష్ నాయకత్వంలో అనేకసార్లు స్థానికులతో కలిసి ప్రత్యక్ష నిరసన తెలిపారు. ప్రజా సమస్యను తీవ్రంగా పరిగణించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో యంత్రాంగంలో చలనం వచ్చింది.

**చకచకా సాగుతున్న రోడ్డు మరమ్మతులు..**

బీఆర్ఎస్ నాయకుల పోరాటానికి, ప్రజా నిరసనకు దిగివచ్చిన సంబంధిత అధికారులు తక్షణమే స్పందించారు. సదరు రహదారిపై గుంతలను పూడ్చి, కంకర (మెటల్) వేసి రహదారి పునరుద్ధరణ పనులను గురువారం ఉదయం నుంచే వేగవంతంగా ప్రారంభించారు. గుంతలతో నిండిన రహదారి ప్రయాణానికి అనుకూలంగా మారుతుండటంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజా సమస్యలపై పోరాటం నిరంతరం: ముద్దంగుల మహేష్**

ఈ సందర్భంగా బీఆర్ఎస్ 53వ డివిజన్ ఇన్‌చార్జ్ ముద్దంగుల మహేష్ మాట్లాడుతూ... "అధికారంలో ఉన్నామా లేదా అనేది ముఖ్యం కాదు, ప్రజా సంక్షేమం, వారి సమస్యల పరిష్కారమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన ధ్యేయం. అధికారం లేకున్నా ప్రజల తరఫున పోరాడి పనులు చేయించే సత్తా ఒక్క బీఆర్ఎస్ పార్టీకే ఉందని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది. ప్రజల నమ్మకమే మా బలం.. ప్రజా సేవే మా ఆశయం. రాబోయే రోజుల్లో కూడా డివిజన్‌లోని ప్రతి ప్రజా సమస్యపై మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు.



శుక్రవారం । తెలంగాణ
7 ఆగస్టు 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## అదనపు పిపీ బాలకృష్ణకు ఆత్మీయ మిత్రుల సన్మానం



**హుజూర్‌నగర్ ఆగస్టు 06 (నినాదం ):** హుజూర్‌నగర్ కోర్ట్ కు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన సీనియర్ న్యాయవాది కుక్కడపు బాలకృష్ణను గురువారం ఆత్మీయ మిత్రబృందం అధ్వర్యంలో ఘనంగా శాలువ గజామాలతో సన్మానం చేశారు. కోర్ట్ ను ఆశ్రయించే సబ్బండ వర్గాల ప్రజలకు సత్వర న్యాయ సేవలు అందించాలని భవిష్యత్ లో కుక్కడపు బాలకృష్ణ మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని రిటైర్డ్ సబ్ ఇన్స్పెకర్ దొంతగాని నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో రేపాకుల మురళీ దుగ్గి బ్రహ్మం, రేపాకుల కోటయ్య, చిలకరాజు లింగయ్య అజయ్ కుమార్, వడ్లాణపు గురవయ్య, దుగ్గి ఉషశ్రీ చిక్కుళ్ళ గోవింద్ ఇందిరాల రామకృష్ణ రేపాకుల నరసింహ, రామకృష్ణ, వడ్లాణపు రామకృష్ణ చిలకరాజు సైదులు దుగ్గి వేణు, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాల సాధనకు
## యువత కృషి చేయాలి: ఎంపీడీవో సుష్మ



కోదాడ /అనంతగిరి, ఆగస్టు 6( నినాదం): జయశంకర్ సార్ ఆశయాల సాధనకు నేటి యువత కృషి చేయాలని అనంతగిరి ఎంపీడీవో సుష్మ అన్నారు. ఆచార్య ప్రొఫెసర్ కె. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. అలాగే మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### కస్తూరిబాలో అర్ధరాత్రి కలకలం?..

## బాలికల భద్రతపై ప్రశ్నలు!

### డిఈఓ అనుమతి లేకుండా పాఠశాలలో అనుమతించను ప్రిన్సిపాల్

### సంఘటన వెలుగులో రాకుండా ప్రయత్నించిన పాఠశాల సిబ్బంది?


**మోతే,ఆగస్టు 6(నినాదం):** మండలం కేంద్రం లోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపింది. రవిపహాడ్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గంజాయి సేవించి ప్రహరీ గోడ దూకి వసతి గృహంలోకి ప్రవేశించి ఓ మైనర్ విద్యార్థినిపై లైంగిక దాడి యత్నానికి పాల్పడ్డాడనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనతో పాఠశాల భద్రతపై ప్రశ్నలు తలెత్తగా, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఘటన అనంతరం వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వకుండా అంతర్గతంగా వ్యవహరించారనే ఆరోపణలు కూడా వ్యక్తమవుతున్నాయి. నిబంధనల ప్రకారం పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం, సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించడంలో ఆలస్యం జరిగిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ సంఘటన అంతా జరగడానికి గల కారణాలు స్థానికంగా మండలానికి చెందిన వంట మనుషులు స్కావెంజర్లు అటెండర్లు ఉండడంతోనే వారి సెల్ఫోన్లతోని విచ్చలవిడిగా విద్యార్థినిలు సెల్ ఫోన్లు ఇవ్వడంతోనే ఈ సంఘటనలు జరిగాయనే చర్చ జరుగుతుంది. అదేవిధంగా పాఠశాల భద్రతలో లోపాల వల్లే ఈ ఘటన జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో ఓ వ్యక్తి సులభంగా పాఠశాల ఆవరణలోకి ప్రవేశించే పరిస్థితి ఎలా ఏర్పడిందని ప్రశ్నిస్తున్నారు. వసతి గృహంలో ఉంటున్న విద్యార్థినుల రక్షణకు తగిన భద్రతా చర్యలు అమలు చేశారా లేదా అనే అంశంపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు....

### జయశంకర్ జయంతి వేడుకలు.



**కామారెడ్డి రూరల్,ఆగస్టు 06 ( నినాదం ) :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసి,తెలంగాణ ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఆచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్ సార్ అని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర పేర్కొన్నారు. ఆచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర పోలీస్ అధికారులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సిద్ధాంతకర్తగా ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కే. నరసింహారెడ్డి,డీఎస్పీ గట్టు మల్లు,సీఐ సంపత్,ఆర్ఐలు సంతోష్ కుమార్,నవీన్ కుమార్,ఎస్ఐలు,ఆర్ఎస్ఐలు,మినిస్టీరియల్ సిబ్బంది,కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జయశంకర్ సార్‌కు ఘన నివాళి



**కామారెడ్డిప్రతినిధి, ఆగస్టు 6(నినాదం)** బాన్సువాడ పట్టణం లో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాసుల బాలరాజ్ మాట్లాడుతూ.. జయశంకర్ సార్ ఆశయాలు తెలంగాణకు నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన స్ఫూర్తితోనే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమం, యువత ఉపాధి, విద్య, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

# నియోజకవర్గం లోని కాలనీల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం... ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్కాజిగిరి, ఆగష్టు 6 (నినాదం) ఉప్పల్ నియోజకవర్గం లోని అన్ని కాలనీలు, బస్తీలలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. జులై నెలలో శ్రీ లక్ష్మి నర్సింహస్వామి కాలనీ లోని పలు సమస్యలను పరిష్కారించేందుకు, కాలనీ లో విజిట్ చేయాలని గత నెలలో కాలనీ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మన విజ్ఞప్తి మేరకు కాలనీ లో విజిట్ చేసి సీసీ రోడ్లు, కరెంట్ సమస్య లను తక్షణమే పరిష్కరించేందుకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం మన కాలనీలో సీసీ రోడ్లను 26 లక్షల తో సాంక్షన్ చేయించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు సుధాకర్, సెక్రటరీ అఖిల్, జాయింట్ సెక్రటరీ మునీర్, హరీష్, కృష్ణ లు ఎమ్మెల్యే ని సైనిక్ పురి లోని తన నివాసం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే ని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అలాగే ఆగస్టు 9వ తేదీన జరిగే బోనాల పండుగకు మన కాలనీ కి రావాలని ఆహ్వానించగా, తప్పకుండా అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తానని హామీ ఇచ్చారు.



# సంఘవ్యతిరేక శక్తులపై కఠిన చర్యలు కొనసాగుతాయి: ఎస్పీ రాజేష్ చంద్ర.

**కామారెడ్డి రూరల్,ఆగస్టు 06 ( నినాదం ) :** కామారెడ్డి జిల్లాలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ బలవంతపు వసూళ్లు,క్రిమినల్ బెదిరింపులకు పాల్పడుతున్న రౌడీషీటర్ కాట్యాడ బాపురావు అలియాస్ బాపురావు,వజ్జేపల్లి గ్రామం,సదాశివనగర్ మండలానికి చెందిన వ్యక్తిపై తెలంగాణ ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టం--1986 (పిడి యాక్ట్) కింద జిల్లా కలెక్టర్,జిల్లా మేజిస్ట్రేట్ ఆశిష్ సాంగ్వాన్,డిటెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. నిందితుడు గతంలో కూడా పలు క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉండగా,ఇటీవల దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన దోపిడీ కేసు,గాంధారి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు ఎక్స్‌టార్షన్,క్రిమినల్ బెదిరింపుల కేసుల్లో అతడు కీలక నిందితుడుగా ఉన్నాడు. ప్రజలను బెదిరించి అక్రమంగా



డబ్బులు వసూలు చేయడం,జర్నలిస్టు పేరుతో భయాందోళనలు సృష్టించడం,దోపిడీలకు పాల్పడినటువంటి వంటి చర్యలతో ప్రజా శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగించినందున అతనిపై పిడి యాక్ట్ అమలు చేశారు. ప్రస్తుతం నిందితుడు న్యాయపరమైన నిర్బంధంలో ఉండగా,జిల్లా కలెక్టర్ జారీ చేసిన డిటెన్షన్ ఉత్తర్వులను సంబంధిత అధికారులు నిజామాబాద్ సెంట్రల్ జైలులో అందజేశారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ ప్రజల్లో భయం, అభద్రత సృష్టించే దోపిడీలు,బలవంతపు వసూళ్లు,క్రిమిన ల్ బెదిరింపులు వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడే వ్యక్తులపై సాధారణ చట్టాలతో పాటు అవసరమైతే పిడి యాక్ట్ ను కూడా కఠినంగా అమలు చేస్తామని తెలిపారు. ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంఘవ్యతిరేక శక్తులపై కామారెడ్డి జిల్లా పోలీసులు ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగిస్తారని స్పష్టం చేశారు.

# ప్రతి ఒక్కరూ పరమత సహనం పెంపొందించుకోవాలి: ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు, ఆగస్టు 06 (నినాదం):** అన్ని మతాల సారాంశం ఒక్కటేనని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు నియోజకవర్గం బొల్లారం డివిజన్ పరిధిలోని బిసి కాలనీలో నూతనంగా నిర్మించిన ఎలిం పవర్ చర్చిని గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని మతాల సారాంశం శాంతి, ప్రేమ, మానవత్వమేనని పేర్కొన్నారు. మతాలు వేర్వేరు అయినప్పటికీ వాటి అంతిమ లక్ష్యం సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించడమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ పరమత సహనాన్ని పాటిస్తూ సామరస్య వాతావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యత, సామాజిక సౌభ్రాతృత్వం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. పటాన్చెరు నియోజకవర్గంలో మతసామరస్యం పెంపొందించడంలో భాగంగా సొంత నిధులతో దేవాలయాలు, మసీదులు, చర్చిలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ



నాయకులు, చర్చి ప్రతినిధి చంద్రప్ప, స్థానిక ప్రముఖులు, క్రైస్తవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశాల గోడ కరపత్రిక ఆవిష్కరణ

**జగిత్యాల, ఆగస్టు 6 (నినాదం)** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి (టాస్) ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రవేశాల గోడ కరపత్రికను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా విద్యాధికారి రాములు, టాస్ జిల్లా కోఆర్డినేటర్ రామడుగు రవీందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ చదువుకు దూరమైన యువతీ యువకులు టాస్ అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. జిల్లా విద్యాధికారి రాములు మాట్లాడుతూ చదువుకు దూరమైన విద్యార్థులను గుర్తించి టాస్‌లో చేరేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. టాస్ జిల్లా కోఆర్డినేటర్ రామడుగు రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అక్షరాస్యత పెంపొందించేందుకు ప్రతి గ్రామంలో చదువుకు దూరమైన వారిని టాస్‌లో చేర్పించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నక్కరాజు, సిరిపురం రాజేందర్, గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# జయశంకర్ ఆశయాలు చిరస్మరణీయం: జేఏసీ వెంకన్న

**మల్కాజిగిరి, ఆగష్టు 6 (నినాదం):** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా గురువారం తెలంగాణ ఉద్యమ నాయకులు, జేఏసీ వెంకన్న ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులలర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవానికి చిరునామా, ఉద్యమానికి ఊపిరి, తెలంగాణ సిద్ధాంతానికి మార్గదర్శి, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు చిరస్మరణీయమని, తన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేసిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్ధం పరశురాం రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, మురుగేష్, ఉపేందర్, నర్సింగ్, సిద్ధిరాములు, కృష్ణ గౌడ్, కాటం రాజు, ఉస్మాన్, బాబు పటేల్, చంద్రమౌళి, కరీం, సైదులు, అమినుద్దీన్, చిన్న యాదవ్, రాము యాదవ్, హేమంత్ పటేల్, సిక్క ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్, శివ గౌడ్, ఫరీద్, ఎస్ నర్సింగ్ రావు, రాజు, శ్రీకాంత్ యాదవ్, కిరణ్, అనిల్, సందీప్,



బాల కృష్ణ, కిట్టు, నర్సింగ్ రావు, శ్రీధర్, శ్రీకాంత్, మారుతి, రవీందర్, నాగేష్, లక్ష్మణ్, ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విజయామే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం: ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

రాజేంద్రనగర్, ఆగస్టు 6( నినాదం): రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ,దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లిలోని దుర్గా కన్వెన్షన్‌లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యమైన సమీక్షా సమావేశం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూరాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయి ప్రచారంపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వం చేపడుతున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రత్యేక కార్యక్రమాల అమలు పురోగతిని, ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్తున్న తీరును మంత్రి సమీక్షించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు అంకితభావంతో పనిచేయాలని, ఎన్నికల రేసులో విజయం కోసం కష్టపడాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, ప్రకాష్ గౌడ్, మల్ రెడ్డి రంగారెడ్డి, వర్క్ ఎప్పుడు గాంధీ, ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల ఛైర్‌పర్సన్లు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, డీసీసీ అధ్యక్షులు, ఎస్ ఐ ఆర్ ఇన్‌చార్జ్‌లు, మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు పాల్గొని పార్టీ గెలుపుకు అవసరమైన విలువైన సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు.



# సమతామూర్తి స్ఫూర్తి నేటి సమాజానికి ఆదర్శనీయం: గవర్నర్ శివ ప్రతాప్ శుక్


**రాజేంద్రనగర్, ఆగస్టు 6 (నినాదం):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సమీపంలోని ముచ్చింతల్ శ్రీరామనగరంలో వేంచేసి ఉన్న 'సమతామూర్తి' కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల గురువారం దర్శించుకున్నారు. ఆయనతో పాటు సతీమణి కూడా ఈ ఆధ్యాత్మిక పర్యటనలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా గవర్నర్ దంపతులు ప్రాంగణం లోని 216 అడుగుల భారీ భగవద్రామానుజాచార్యుల సువర్ణ విగ్రహాన్ని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి వారిని కలసి మర్యాదపూర్వకంగా ఆశీర్వచనాలు స్వీకరించారు. ఈ సందర్భంగా చినజీయర్ స్వామి గవర్నర్ దంపతులకు



రామానుజాచార్యులు లోకానికి చాటిచెప్పిన సమతా భావంఆశ్రమ ప్రాంగణంలో నిర్మించిన 108 దివ్యదేశాల విశిష్టతఈ బృహత్తర కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశాన్ని వివరంగా వివరించారు. వెయ్యేళ్ల క్రితమే సమానత్వ సందేశం లసమతామూర్తి దర్శనం అనంతరం గవర్నర్ మాట్లాడుతూ"కుల, మత, వర్ణ భేదాలు లేకుండా మానవులంతా ఒక్కటేనన్న సమతా భావాన్ని వెయ్యేళ్ల క్రితమే విశ్వానికి చాటిచెప్పిన భగవద్రామానుజుల బోధనలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయం. భావితరాలకు ఆయన స్ఫూర్తిని అందించేలా ఇంతటి మహత్తరమైన కేంద్రాన్ని తీర్చిదిద్దడం అభినందనీయం." ఈ పర్యటనలో ఆశ్రమ ప్రతినిధులు, పోలీసు అధికారులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయాలే తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శకం

**మల్కాజిగిరి, ఆగష్టు 6 (నినాదం)** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని వివేకానంద మానవసేవే మాధవసేవ గ్రూప్ అధ్యక్షుడు కుమ్మరి రాజు అన్నారు. ఆచార్య జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం మల్కాజిగిరి నియోజకవర్గం లోని గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని వీధి నెం. 28లో ఉన్న ఆయన విగ్రహానికి గ్రూప్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమ్మరి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ జీవితాంతం చేసిన త్యాగాలు, ఉద్యమం పట్ల ఆయనకున్న అంకితభావం భావితరాలకు స్ఫూర్తిదాయకమని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. కార్యక్రమంలో ఇస్తారి, మనోహర్, తుపాకుల రమేష్, సత్యనారాయణ, లచ్చయ్య తదితరులు పాల్గొని ఆచార్య జయశంకర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.



### తల్లిపాలే శిశువుకు మొదటి టీకా
### జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజి గౌడ్.



**హుజుర్నగర్ ఆగస్టు 06 (నినాదం):** హుజుర్నగర్ మండలం రాయని గూడెం గ్రామంలో అంగన్వాడి 1, 2 లో తల్లిపాల వారోత్సకార్యక్రమం ఘనంగా జరిగింది. అట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ రామంజిగౌడ్ సూర్యాపేట జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మాట్లాడుతు తల్లిపాలే శిశువుకు తొలి టీకా ఆరోగ్యానికి తొలి రక్షణ ప్రతి తల్లి బిడ్డకు పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలి మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలన అందించాలి తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారం రోగ నిరోధక శక్తికి మూలాధారం దానివల్ల తల్లికి ప్లస్ బిడ్డకి ఇమ్యూనిటీ పవర్ పెరిగి ఆరోగ్యంగా ఉంటారు తల్లిపాలను ప్రోత్సహిద్దాం బంగారు భవిష్యత్తును నిర్మిద్దాం ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సునీత అంగన్వాడీ టీచర్లు చంద్రకళ నాగమణి అంగన్వాడీ ఆయా పేరెంట్స్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

### జయశంకర్ ఆశయాలు యువతకు ఆదర్శం



**హుజుర్నగర్ (మఠంపల్లి) ఆగస్టు 06( నినాదం):** తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్నే అంకితం చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త, మహామేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ ఓ శ్రీ రాం నవీన్, సూపర్డెంట్ కృష్ణవేణి ఆధ్వర్యంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, సామా జిక కార్యకర్తలు, ఘనంగా నివాళులర్పించారు. జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మాలోతు నాగు నాయక్ , దళిత నాయకులు దేవపంగు ప్రసాద్, మండల పరిషత్ సిబ్బంది మణి వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శులు, వివిధ కార్యాలయాల ఉద్యోగస్తులు దళిత సంఘాల నాయకులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

### జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగిస్తాం, కదిరి భోగేశ్వర్.

హన్మకొండ, (నినాదం):తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 92 వ, జయంతి సందర్భంగారిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లాఆధ్వర్యములో ఏకశిలా(జయశంకర్)పార్క్‌లో జయశంకర్ సార్ విగ్రహానికి ఉమ్మడిజిల్లా ప్రధాన కార్యదర్శి కదారి భోగేశ్వర్ జయశంకర్ సార్ విగ్రహానికిపూలమాలలు వేసి నివాళు లర్పించారు. కదారి భోగేశ్వర్ మాట్లాడుతూతెలంగాణ ఉద్యమం ఒక భావోద్వేగం మాత్రమే కాదు,చారిత్రక – సామాజిక – ఆర్థిక అవసరమని శాస్త్రీయ ఆధారాలతో,వాస్తవాలతో దేశానికి వివరించిన మహనీయుడుప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తెలంగాణ జిల్లా అసోసియేట్అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ గపార్, కార్యదర్శి ఇనుగాల ఇంద్రసేనా రెడ్డి,మెకిరి దామోదర్, బత్తిని సారయ్య,పి. విశ్వనాధం ,రాధాక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

### సైడ్ డ్రైనేజీ లో వర్షపు నీరు పోయే విధంగా కాలువలు తీపిస్తున్న సర్పంచ్ శ్రీదేవి
### సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా చర్యలు



**తల్లాడ, ఆగస్టు 6(నినాదం ):** తల్లాడ మండలం నూతనకల్ గ్రామ పంచాయతీ లో గ్రామ సర్పంచ్ తేలపుట్ట. శ్రీదేవి ఆధ్వర్యంలో 6 వ వార్డు, 7వార్డు లో సైడ్ డ్రైనేజీ లో మట్టిని జేసీబీ ల సహాయం తో తీపించి గ్రామం లో వర్షపు నీరు నిల్వ లేకుండా సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా గ్రామ పంచాయతీ లో సైడ్ కాలువలు తీపిస్తూ,ఆ తరువాత పంచాయతీ లో బ్లీచింగ్ స్ప్రే దోమల మందు ఫాగింగ్ చేయడం జరుగుతుంది అని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ తెలపుట్ట శ్రీదేవి, ఉపసర్పంచ్ తెనాలి సత్యం, వార్డు మెంబెర్స్ వీర బాబు,నాయుడు స్వప్న,పంచాయతీ సెక్రటరీ రాంబాబు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

### ఇంకెప్పుడిస్తారు ఇందిరా డెయిరీ ఫామ్ నిధులు కడ కార్యాలయంలో వినతిపత్రం అందజేత



**కొడంగల్, ఆగష్టు 06(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా డైరీ ఫాం నిధులు లబ్ధిదారులకు ఇంకెప్పుడిస్తారని ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు. గురువారంతెలంగాణ స్టేట్ మైనార్టీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వివిధ ప్రజాసం ఘాల నాయకులు కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ కార్యాల యంలో కు వినతిపత్రం సమర్పించారు. కొడంగల్ నియోజకవర్గంలో ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా డెయిరీ ఫామ్ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన లబ్ధిదారులకు మంజూరైన నిధులను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు మరియు పేద రైతులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం దీన్ని ప్రారంభించిందని, పథకం ప్రారంభించి తొమ్మిది నెలలు గడిచినా, ఇప్పటికీ లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న నిధులను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ స్టేట్ మైనార్టీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వాహబ్, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి కే. శ్రీనివాస్, తాండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాధిఖ్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కుల సమితి జిల్లా అధ్యక్షులు కే. చంద్రయ్య, డాక్టర్ నవాజ్, మాజీ సర్పంచ్ షాహిముద్దీన్, కొడంగల్ పట్టణ అధ్యక్షులు రఫీక్, అబ్దుల్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు. ఇందిరా డెయిరీ ఫామ్ పథకం అమలులో జాప్యం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, నిధుల తక్షణ విడుదలతో పాటు కొత్త దరఖాస్తుల స్వీకరణపై ప్రజాసంఘాలు గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి.